ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003

ఉదయం★★ Regd. A-394

చలవ కండ్లజోళ్లు
మా కంటి స్పెషలిస్టుచే పరీక్షించబడి అమోదాన్ని పొందిన చలవ కండ్లజోళ్లు లభించును.
అందరికీ విలువగా ఖరీదులు తక్కువ చేయబడినవి.
DASTOOR & SONS REGD.
87-బి, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్.

# ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110056

సంపుటి: 1 సంచిక: 166 :: సికందరాబాద్, 19-3-1961 ఆదివారం :: 8 పేజీలు: 10 నయాపైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| క్యాజుయల్ 99 అం॥ వరకు | | |
| కంటాక్టు | కాలం అం. 1కి | 4-00 |
| (100 అం. 12 నెలలు | ,, | 3-00 |
| కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు | ,, | 6-00 |
| కంపెనీ అధ్యక్షోపన్యాసాలు | ,, | 4-00 |

# లావోస్ సమస్యపై ఢిల్లీలో చతుర్దశ రాజ్యాల సమావేశం

## కాంబోడియా అధిపతికి రష్యా ప్రధాని నికితా కృష్చేవ్ లేఖ

### ప్రధాన రాజకీయ పక్షాలన్నీ సూచనకు సుముఖంగా ఉన్నట్లు సౌవన్నఫౌమా వెల్లడి

ఫ్నోమ్‌ఫేన్, మార్చి 18

వీలైనంత త్వరలో లావోస్ అంతర్జాతీయ పరిశీలక సంఘం న్యూఢిల్లీలో సమావేశం కావాలని సోవియట్ ప్రధాని నికితా కృష్చేవ్, కాంబోడియా అధిపతి ప్రిన్స్ నరోడమ్ సిహనౌక్‌కు సూచిస్తూ ఒక లేఖ వ్రాసినట్లు కేమర్ వార్తా సంస్థ ప్రకటించింది.

లావోస్ సమస్య కాంగో సమస్యల పై కృష్చేవ్, సిహనౌక్‌ల మధ్య జరిపిన జరపిన ఉత్తర ప్రత్యుత్తరాలను ఆ వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

లావోస్ అంతర్జాతీయ పరిశీలక సంఘం వెంటనే సమావేశమై, మరుకుగా పని ప్రారంభించాలనే సూచన పోలియట్ యూనియన్, కమ్యూనిస్టు చైనా, పోలండు, వియత్నాం, [illegible] కృష్చేవ్ తన సంయుక్త ప్రకటనలో నూచించారు.

లావోస్‌లోని ప్రధాన రాజకీయ పక్షాలన్నింటికి అంగీకృతమయ్యే రాజీయే సరైనదిగను, ఫలప్రదంగను ఉండగలదని వారా సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

బర్మా, లావోస్ సరిహద్దు ప్రాంతాలలో నుంచి క్యుమిటాంగ్ చైనా జాతీయులను త్వరితగతి ఖాళీచేయించాలని గూడా ఉభయులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

లావోస్‌పై [illegible] కృష్చేవ్ తన [illegible] సంఘంలో [illegible] ఉత్తర వియత్నాంకు పొరుగువారుకు అమెరికా నమ్ముతించడం కాబట్టి ఆ విషయమై నరోడమ్ అంత అగత్యంగాలేదని ఆయన వ్రాసిన లేఖ వల్ల తెలుస్తోంది.

లావోస్ వ్యవహారయానికి మూలమైన వైదేశికజోక్యం అంతమొందాలనీ, అగ్రరాజ్యాలకు యీ విషయంలో జ్ఞానోదయమగు గాకయని గూడా సిహనౌక్ తమ లేఖలో పేర్కొన్నారట-కాంగో విషయంలో హామర్షెల్డు మీద కారాలు, మిరియాలు నూరిన కృష్చేవ్ ధోరణిని సిహనౌక్ బలపరచలేక పోయారని కూడా తెలుస్తోంది.

### సౌవన్న ఫౌమా ప్రకటన

కలకత్తా, మార్చి 18

లావోస్‌లో అంతర్యుద్ధము అవటానికి వెంటనే చతుర్దశ రాజ్యాల సమావేశం వెంటనే జరగాలనే కంబోడియా అధిపతి సూచనను లావోస్ మాజీ ప్రధాని సౌవన్నఫౌమా నేడిక్కడ బలపరచారు

బర్మా ప్రధానితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీకి వెళ్తూ, సౌవన్నఫౌమా దండం విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, చతుర్దశ రాజ్య సమావేశం వెంటనే జరిగేటు చూడవలసిందిగా ప్రధాని నెహ్రూను తాను అభ్యర్థించనున్నట్లు తెల్పారు

లావోస్‌లో యీ నాటి విషమ పరిణామాలన్నింటికి విదేశీ జోక్యమే మూలకారణ మన్నారు. అమెరికా, తాయ్‌లాండ్ దక్షిణ వియత్నాం, క్యోమింటాంగ్ చైనాలు ఒక పక్షంగా జోక్యం కల్గించుకోగా ఎదిరి పక్షానికి మద్దతుగా రష్యా జోక్యం చేసుకున్నదనీ సౌవన్నఫౌమా వివరించాడు.

పాథెట్ లావోస్ దళాలను కమ్యూనిస్టు బలగంగా పరిగణించరాదనీ, వారిలో 99 శాతం మంది కమ్యూనిస్టులు కారనీ, ప్రజలంతా తటస్థ విధానాన్ని బలపరుస్తారనీ, పాథెట్ లావోస్ బలగాల నాయకులు కొద్ది మంది మాత్రమే కమ్యూనిస్టులనీ సౌవన్నఫౌమా పేర్కొన్నారు

ఢిల్లీలో రెండు, మూడు రోజులు ఉండి, కెయిరో మీదుగా, పారిస్ లండన్‌లకు సౌవన్న ఫౌమా ప్రయాణమై వెళ్లాడు.

### వివిధ పక్షాల మధ్య సుహృద్భావము

రంగూన్, మార్చి 18

లావోస్‌లో శాంతి భద్రతలు నుసిరంగా వేళూరాలంటే వివిధ రాజకీయ పక్షాల మధ్య సుహృద్భావము రాజీ అవసరమని బర్మా ప్రధాని ఊనూ లావోస్ మాజీ ప్రధాని సౌవన్న ఫౌమాలు నిన్నగా వించినట్లు తెలిసింది.

## అన్ని భాషలకు దేవనాగరలిపి

### లోక్ సభలో అనధికార తీర్మానం పై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 18

అన్ని ప్రాంతీయ భాషలకు దేవనాగరి లిపి అనుసరించాలనికోరుతూ ప్రతిపాదించబడిన అనధికార తీర్మానం పై లోక్ సభ నిన్న అసంపూర్ణ చర్చ జరిపినది.

దీని పై సాగిన 90 నిమిషాల అనక్తిదాయకమైన చర్చనందర్భంగా పలువురు సభ్యులు ఈ చర్య చాలా తీవ్రమైనదనీ, ఇందుకు తగిన సమయం ఇంకా రాలేదనీ అన్నారు

[illegible] తీర్మాన ప్రతిపాదకుడు [illegible] సభ్యులు [illegible] కుడని భారత దేశ [illegible] ఆయనకు ఇంకా తెలియదని అన్నారు

ఈ తీర్మానం తమిళ భాషకు వర్తించకుండా చేయాలంటూ శ్రీ ఎన్. ఆర్. ఎం. స్వామి ఒక సవరణ ప్రతిపాదించినప్పుడు సభ్యులంతా నవ్వారు.

## సౌదీ అరేబియాలో అమెరికా వైమానిక స్థావరానికి స్వస్తి

వాషింగ్టన్, మార్చి 17

దహరాన్‌లోని వైమానిక స్థావరాన్ని ఖాళీ చేయవలసినదిగా సౌదీ అరేబియా కోరినట్లు అమెరికా విదేశాంగ శాఖ నిన్న రాత్రి ప్రకటించినది.

ఈ స్థావరాన్ని ఖాళీచేయాలని అమెరికా సౌదీ అరేబియాలో [illegible] నిన్న [illegible] గడువు [illegible] అమెరికా అంగీకారం

దహరాన్‌లోని వైమానిక స్థావరాన్ని 1962 [illegible] అమెరికా అంగీకరించినట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు.

## మానవుని అంతరిక్ష ప్రయాణం

### ఈ సంవత్సరంలో సాధ్యమని అమెరికన్ ప్రవీణుని వెల్లడి

వాషింగ్టన్ మార్చి 18

ఈ సంవత్సరంలోనే మానవుని అంతరిక్షంలోకి పంపాలని తాము యోచిస్తున్నట్టు అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ అధిపతి జేమ్స్ వెబ్ నేడిక్కడ అన్నారు

అమెరికా గ్రహాంతరయాన సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ మొదట మానవుని అంతరిక్షంలోనికి పంపడం, ఆ తరువాత మానవుని నిర్దుష్ట కక్ష్యలోనికి పంపడం జరుగగలవనిఆయన అన్నారు గ్రహాంతరయానంలో తాము తలపెట్టిన కార్యక్రమాలను అయన వివరించారు.

అమెరికా రాయబారి ఎల్‌స్వర్త్ బంకర్ కలకత్తాలోని ఇండో-అమెరికన్ సొసైటికి బహూకరించిన ఈ సొసైటీ ప్రెసిడెంటు జి. బాను దానిని స్వీకరిస్తున్నారు.

## రష్యా, గ్రోమికోల సమాలోచనలు

వాషింగ్టన్, మార్చి 18

అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్, రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికోలు నేడు సమావేశమై కాంగో, లావోస్ నిరాయుధీకరణ వంటి ప్రపంచ సమస్యలపై చర్చలు జరిపారు. పారిస్ శిఖరాగ్ర సమావేశం విచ్ఛిన్నమైన తరువాత మంత్రుల స్థాయిలో రష్యా అమెరికాల మధ్య చర్చలు జరుగడం ఇదే మొదటిసారి. కెన్నెడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విధానం ఫలితంగా ఈ సమావేశం సౌహార్దమైనది ఈ చర్చల సమయంలో సమితిలోని అమెరికా రాయబారి అడ్లాయ్ స్టీవెన్‌సన్ కూడా హాజరైనారు.

లండన్, మార్చి 18

ప్రధాని నెహ్రూ నేడు ఎడింబరో నుంచి ఇక్కడకు తిరిగి వచ్చారు రేపు అయన ఇక్కడనుంచి బయలుదేరి కైరో వెడతారు.

## నొప్పులు లేకుండా ప్రసూతికి మందు

జెనోవా, మార్చి 18

8 ఇంజక్షన్లతో నొప్పులు లేకుండానే పురుడు వచ్చేటట్టు చేసేమందును ఒక ఇటలీ డాక్టర్ తయారుచేశారు. ఈ ఇంజక్షన్లు చెయ్యగానే ఒకరకం మగత వంటిది వచ్చి, 90 సెకన్లపాటు ఉండుందనీ, ఈ సమయంలోనే పురుడు వస్తుందనీ ఈ డాక్టర్ వివరించారు. ఈ ఇంజక్షన్లవల్ల ఎటువంటి బాధ కలగదని అయనవివరించారు. ఈడాక్టర్ పేరు విక్కారి. ఈయన వయస్సు 70 సంవత్సరాలు. క్యూరీదంపతులు రేడియంను కనిపెట్టినప్పుడు ఈయన వారి వద్ద పనిచేశారు. ఇటలీలో రేడియం వినియోగాన్ని ప్రవేశపెట్టిందికూడా ఈయనే.

## సమితి వ్యవస్థలో మార్పులు తప్పవు

### ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

లండన్, మార్చి 17

సమితి సభ్యత్వ ధోరణిలో వచ్చిన మార్పుల దృష్ట్యా సమితి వ్యవస్థలో మార్పులు తప్పనిసరియని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు. ప్రస్తుతం సమితి సంస్థలలో ఆఫ్రికా, ఆసియా రాజ్యాలకు సగనంత ప్రాతినిధ్యం లేదని ఆయన వివరించారు

భద్రతా మండలితో సహా సమితి సంస్థలను విస్తరింపజేయ్యడం అవసరమనీ, అయితే భద్రతా మండలిని మాత్రం అతిగా విస్తరింపజేయ్యరాదనీ ఆయన అన్నారు. భారతదేశం వైశాల్యం, జన సంఖ్యల దృష్ట్యా చూస్తే భద్రతా మండలి సభ్యత్వానికి అన్ని అర్హతలూ ఉన్నా తన పలుకుబడిని మండలిలో సానాన్ని సాధించడానికి వినియోగించడం లేదని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 18

నగరంలోని సర్దుమండి ప్రాంతంలోనేటి మధ్యాహ్నం సంభవించిన ఒక బస్సు ప్రమాదంలో ఒక స్త్రీ [illegible] ఒళ్ళు కాలి మరణించగా సుమారు 200 గురిపిల్లలు కూడా ఉంటులకు అవుతాలి అయ్యారు. ఢిల్లీ అగ్నిమాపకసిబ్బంది 2 గంటలు శ్రమించి అదుపులోనికి తెచ్చినది.

## కిషూ రాష్ట్రంలో హింసా ప్రమాదం

### సాయుధులైన వందలాది ఆఫ్రికన్ ప్రజలు విచ్చలవిడిగా తిరుగుతున్నట్టు వార్త

లియోపాల్డువిలి, మార్చి 18

యూరపియన్లపై పగబట్టిన ఒక తెగకు చెందిన వందలాది ఆఫ్రికన్లు సాయుధులై కిషూరాష్ట్రంలో విచ్చలవిడిగాతిరుగుతున్నట్టు నేడిక్కడకు చేరిన వార్తలవల తెలుస్తున్నది.

వీరు కసాంగా ప్రాంతంలో ఉన్నారనీసమితి దళాలు ఈ ప్రాంతంలో కట్టుదిట్టమైన ఏర్పాటు చేస్తున్నారు. సమితి ప్రతినిధి ఒకరు నేడిక్కడ వ్యవహరిస్తూ కిషూ రాష్ట్రంలో 80 మంది క్రైస్తవ మత ప్రచారకులున్నారనీ మరికొందరు యూరపీయన్లు కూడా ఉండి యుండవన్నదీ అన్నారు. ఇంజను లోపం వల్ల ఉత్తర కటాంగాలో దిగిన సమితి హెలికాప్టర్ వైమానికులను బలూబా తెగవారు కొట్టినట్టు కూడా ఈ ప్రతినిధి వివరించారు

కాంగోకు భారత సైనికులు వచ్చి నందుకు తన నిరసన వెల్లడిస్తూ దక్షిణ కసై రాష్ట్రం అధ్యక్షుడు అల్బర్ కలోంజీ నేడొక ప్రకటన చేశారు.

## గోవాలో పోర్చుగీసు పాలన అంతమొందాలి: అమెరికా భావం

### పత్రికా విలేకరుల గోష్ఠిలో కెన్నెడీ ప్రత్యేక రాయబారి శ్రీ హారిమన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 18

గోవాలో పోర్చుగీసు పాలన అంతమొందాలనేదే అమెరికా నూతన ప్రభుత్వం విధానమని అధ్యక్షుడు కెన్నెడీ ప్రత్యేక రాయబారి శ్రీ అవరిల్ హారిమన్ నేడిక్కడ సూచనగా తెలియచేశాడు.

పత్రికా విలేకరులు అనేకమంది గుమికూడిన సమావేశంలో హారిమన్ యీ విషయంపై మాటాడారు అంగోలా పరిస్థితి భద్రతా సంఘం శ్రీ అడ్లాయర్ స్టీవెన్సన్ చేసిన ప్రకటనను ప్రస్తావించి, అమెరికా ప్రభుత్వ ఆమోదంతోనే స్టీవెన్సన్ ప్రకటన చేశారనీ, ఈ ప్రకటనే ప్రపంచానికి వర్తిస్తుందనీ అన్నారు

పోర్చుగీసు పాలనక్రింద వున్న అన్ని ప్రాంతాలలోను క్రమేణ స్వయంపరిపాలనను అమలు చేసి, వారి ఆర్థిక రాజకీయ సాంఘిక పురోగతికై కృషిచేయాలని అమెరికా అభిప్రాయం.

స్టీవెన్సన్ అంగోలా విషయంపైనే మాట్లాడినా, యీసూత్రమే గోవాకు కూడా వర్తిస్తుందన్నారు హారిమన్ 'అమెరికా, గోవా స్వయంనిర్ణయ హక్కును బలపరుస్తుంది' అన్నారాయన.

శ్రీ హారిమన్ రేపు కరాచీ వెళ్ళి పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కలుసుకొని బుధవారం నాటికి ఢిల్లీ వచ్చి ప్రధాని నెహ్రూను కలుసుకొంటారు. భారత పాకిస్తాన్‌ల మధ్య ఉన్న సంబంధాలపై నెహ్రూ అయూబ్‌ఖాన్‌ల వైఖరిని, ప్రపంచ వ్యవహారాలపట్ల వారి అభిప్రాయాలను తెలుసుకోవలసినదిగా కెన్నెడీ హారిమన్‌ను కోరారు.

### కెన్నెడీనుంచి సందేశం

కెన్నెడీనుంచి ప్రధాని నెహ్రూకు ఒక సందేశమున్నదనీ, దానిని బుధవారంనాడు అయనను కలుసుకొన్నప్పుడు అందచేస్తానని హారిమన్ అన్నారు భారత-అమెరికా సంబంధాలను గురించి దౌత్య వర్గాలద్వారా చర్చించుకొంటారనీ తను మాత్రం భారత పాకిస్తాన్ నాయకుల అభిప్రాయాలను తెలుసుకొనేందుకు వచ్చానని అన్నారాయన

అమెరికా ప్రభుత్వం ఇతరదేశాలకు సహాయ కార్యక్రమంపై [illegible] త్వరలోనే తుది నిర్ణయం చేస్తుందన్నారు.

పాకిస్తాన్ 'సీటో' ఒడంబడికలో సభ్యత్వమున్న దేశం రక్షణకోసం అన్ని దేశాలకు సైనిక సహాయం చేస్తామన్నారు హారిమన్.

ఆరిక సహాయానికి ప్రాముఖ్యం ఇచ్చినంత మాత్రాన సైనిక సహాయాన్ని తగ్గిస్తామని భావించకూడదు, భారత దేశ ఆర్థికాభివృద్ధి పట్ల కెన్నెడీకున్న ఆసక్తిని వ్యక్తీకరించి, కూపర్‌తోకలిసి దీర్ఘకాల సహాయాన్ని చేయడానికి కెన్నెడీ ప్రతిపాదించిన తీర్మానమే ఆయన వైఖరిని స్పష్టీకరిస్తున్నదన్నాడు.

అమెరికా ఎదుర్కొన్న డాలరు సమస్యను గురించి ప్రశ్నించగా, అలాంటిదేమీలేదనీ ఇదంతా అతిశయోక్తితో కూడిన ప్రచారమని. ఇతర దేశాలతో కలిసి అమెరికా పరిష్కారాన్ని అన్వేషిస్తోందనీ హారిమన్ అన్నారు. ఈ విషయం [illegible] (మిగతా 7వ పేజీలో)

## పత్రికా రచయితల సంఘం అధ్యక్షపదవి

లండాయి, మార్చి 18

1961 62 సంవత్సరానికి భారత పత్రికా రచయితల సంఘం అధ్యక్షుడుగా శ్రీ [illegible] ఎన్నికయ్యారు. ఈ పదవికి [illegible] (మిగతా 7వ పేజీలో)

## జూన్‌లో ఒరిస్సా అసెంబ్లీ ఎన్నికలు

### ఉత్కళ కాంగ్రెస్ సుముఖత

కటక్, మార్చి 16

ఒరిస్సా శాసన సభకు వచ్చే జూన్ మొదటి వారంలో ఎన్నికలు జరగాలన్న అభిప్రాయాన్ని ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నేడిక్కడ వ్యక్తం చేసింది.

జూన్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న దృష్ట్యా అభ్యర్థుల ఎన్నిక వ్యవహారాన్ని తక్షణమే చేపట్టవలసిందిగా ప్రదేశ్ ఎన్నికల సంఘాన్ని కార్యవర్గం కోరింది కార్యవర్గం చేసిన ఈ తీర్మానాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం రేపటి సమావేశంలో చర్చిస్తుంది.

ఒరిస్సాలోని 4 ప్రతి పక్షాలు ఎన్నికల కమిషనరుకు [illegible] వ్రాస్తూ అసాధారణ ఎన్నికలు [illegible] తమ వైముఖ్యాన్ని వ్యక్తపరిచాయి. సాధారణ ఎన్నికలు త్వరలో జరగనున్నందున ఈ సాధారణ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరుగుతాయన్న విశ్వాసం తమకు లేదని ఈ పక్షాలు వెల్లడించాయి [illegible] లేఖపై గణతంత్ర పరిషత్, [illegible] పి కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీల ప్రతినిధులు సంతకాలు చేశారు.

### గవర్నర్ వైఖరి

కాంగ్రెస్ మినహా ఒరిస్సాలోని ప్రధాన రాజకీయ పక్షాల నాయకులను గవర్నర్ నిన్న సమావేశపరచి (మిగత 7వ పేజీలో)

## భారత విద్యార్థుల గురుతర బాధ్యతలు

### ఎడింబరోలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

ఎడింబరో, మార్చి 18

వివిధ రంగాలలో విదేశాలు సాధించిన అభివృద్ధి సాయిని మనం కూడా చేయకొనడమే ప్రస్తుతం మన లక్ష్యమని ప్రధాని నెహ్రూ నేడిక్కడి భారతీయ విద్యార్థుల సుదేశించి నేసిన ప్రసంగంలో ఉద్బోధించారు విదేశాలసాయికి మనం కూడా చేరుకొనడానికి అవసరమైన కృషి సలిపే భారం ప్రస్తుతం ఇంగ్లాండులోనూ విదేశాలలోనూ ఉన్న భారతవిద్యార్థులపై అధికంగా ఉంటుందని అయన వివరించారు. వివరకు సమస్యలన్నింటిని సునిశితంగా పరిశీలిస్తే ఉదాత్త లక్ష్యసాధనకు కృషి చెయ్యడం కంటె సంతృప్తిని కలిగించే విషయం మరొకటి ఉండజాలదని అయన అన్నారు

ప్రధాని నెహ్రూ వెంట ఇంగ్లాండ్‌లోని భారత హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ కూడా ఉన్నారు. విద్యార్థులు విరిని పూలదండలతో ముంచెత్తి తమ అదరగౌరవాలను వెల్లడించారు స్కాట్లండు ప్రాంతంలో విద్యాలయాలలో చదువుకుంటున్న సుమారు 500 మంది విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## 2560 తులాల బంగారం స్వాధీనం

కలకత్తా, మార్చి 17

హాంకాంగ్ నుంచి ఇక్కడకు వచ్చిన ఒక ప్రయాణికుని వద్ద నుంచి కస్టమ్సు అధికారులు 2560 తులాల బంగారపాటా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రయాణికుడు ధరించిన జాకెటులు ఉన్న 16 జేబులలో ఈ బంగారం దాచి [illegible] నిచట ఈ ప్రయాణికుడు [illegible] దేశస్థుడని వెల్లడైనది [illegible] విమానాశ్రయంలో ఇంత [illegible] స్వాధీనం కావడం [illegible] కస్టమ్సు అధికారులు వెల్లడించ[illegible]

# కొత్తపన్నుల ప్రతిపాదనలలో రు. 4.5కోట్ల మేరకు సర్దుబాటు

## లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18

బడ్జెటుపై లోకసభలో జరిగిన నాలుగు రోజుల చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు కొత్తపన్నుల ప్రతిపాదనలలో స్వల్ప తగ్గింపులో ప్రకటించారు.

తెల్ల కిరోసిన్‌మీద ఎక్సైజు సుంకాన్ని సగంతగ్గించదలచినట్లుఆయన వెల్లడించారు. మర మగ్గాలపై విధించిన సుంకాన్ని కూడా సగం తగ్గించారు చేనేత మగ్గాలపై వేసిన నూలు కంబళ్ళకు సుంకం ఉండదు.

ఎగుమతులకోసం తయారుచేసిన ఉన్ని కంబళ్ళపై పన్నులను తొలగించటానికిఆయన వాగ్దానం చేశారు. చౌకరకపు కాఫీని మేలురకపు కాఫీ నుంచి వేరుచేసి గుర్తించటం సాధ్యమయితే, యీ తక్కువ రకపు కాఫీకి సుంకాన్ని తగ్గించే విషయం పరిశీలిస్తామన్నారు.

ఆర్థికమంత్రి ప్రకటించిన వివిధ వస్తువులపై పన్ను తగ్గింపు మొత్తం రు. 4 5 కోట్లు ఉన్నది.

నాసిరకపుకిరసనాయిలును ఇంకా ఎక్కువగను దిగుమతి చేయడానికి ప్రస్తుతం ఉన్న నిల్వలమ త్వరగా విడుదల చేయటానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొంటున్నదన్నారు.

ప్రతిపక్ష సభ్యుల విమర్శనలకు సమాధానం చెప్పటంతోనే ఆయన ప్రసంగం అధికభాగం గడిచిపోయింది. ఈ సందర్భంలో అనేకసార్లు ఆచార్య కృపాలినీతో ఘర్షణకు దిగవలసి వచ్చింది:

గత దశాబ్దంలో, ప్రణాళికల మూలంగా, దేశానికిలభించిన ప్రయోజనాలను ఆయన వివరించారు చక్కెర,వస్త్రాలు అధికంగా ఉత్పత్తి అయినాయన్నీ, వీటివల్ల సామాన్య ప్రజలకు లాభం చేకూరిందన్నారు.

### సైనికులలో నిరుత్సాహం ప్రసక్తి

ఇటీవల సైన్యంలో జరిగిన ఉద్యోగ ప్రమోషన్లవల్ల, నియామకాల [illegible] చిత్రం ప్రదర్శిత మవుతుంది.

అశోక్
[illegible]

అదేశాయ అంగీకరించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇంతబారిగా ప్రజాళికను సాగించడం చరిత్రలోనే ఇది ప్రథమం అన్నారు.

కాని ఆచార్యకృపాపానికి ప్రణాళిక అంటే నమ్మకంకాదు అని ఆర్థిక మంత్రి అనగా కృపాలనికి–దేశాయ్‌కి వాగ్యుద్ధం ప్రారంభమైంది.

ప్రణాళికకు తను వ్యతిరేకికాదని, అయితే దీనిని సరిగా అంచనా వేసుకోకుండా నడిపిస్తున్నారని కృపాలనీ అన్నారు.

కృపానని చెప్పిన దానిపై శ్రీ దేశాయివ్యాఖ్యానిస్తూంతగాకృపాలనీ "నిన్ను నా న్యాయవాదిగా నియమించుకోలేదు" అని అన్నారు

ద్రవిడ మున్నేత్రక జగంనభ్యుడు శ్రీ సంతన్. దక్షిణాది ప్రాంతాలపట్ల ఆర్థికమంత్రికి ద్వేషభావమున్నదని చేసిన ఆరోపణను, శ్రీ దేసాయ్ నిరాకరించారు.

## కాంగోలో భారత వ్యతిరేక ప్రచారం

### సాక్ష్యాధారం ఉన్నదని యూ ప్రకటన

ఐక్యరాజ్య సమితి, మార్చి 18

కాంగోకు భారత సేనలను పంపటానికి పురస్కరించుకుని భారత దేశానికి, సమితికి వ్యతిరేకంగా అనేక దేశాలవారు దుష్ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని సమితి లో శాశ్వత భారత ప్రతినిధి సి. ఎస్. యూ అన్నారు.

ఈ విషయాన్ని రుజువు పరచటానికి తమవద్ద ఎవ్వరూ ఖండించలేకానటువంటి సాక్షాధారం ఉన్నదని అయన అన్నారు.

## శ్రీ శివరామశాస్త్రిగారి కవిత్వంపై ప్రసంగాలు

### శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో

హైదరాబాద్. మార్చి 18

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో మార్చి 19, 20 తేదీలలో శ్రీ శివరామశాస్త్రిగారి ప్రతిభను గురించి ఉపన్యాసాలు జరుగుతాయి 19వ తేది సభకు శ్రీ కాటూరు వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహిస్తారు. శ్రీ దివాకర్ల వెంకటావధాని శ్రీ కందకూరి లక్ష్మీరంజనం, డా పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు మున్నగువారు ప్రసంగిస్తారు.

20వ తేది కార్యక్రమాలలో శ్రీ చెరుకుపల్లి జమదగ్నిశర్మ శ్రీ నిడదవోలు వెంకటరావు మున్నగువారు ప్రసంగిస్తారు

## ఎ.సి.సి. ఉపాధ్యాయుల పునశ్చరణ తరగతులు

(స్వ. విలేఖరి)

గుంటూరు. మార్చి 18

ఎ సి సి ఉపాధ్యాయుల పునశ్చరణ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ సభ కధ్యక్షత వహిస్తూ, ఎన్. సి. సి ఎ. సి సి ఆశయాదర్శాలను ఆచరణలో పెట్టి విద్యార్థులకన్ని విధాల మార్గదర్శకంగా ఉండాలని శ్రీ సి. మదర్శనరావు (ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్) ఉపాధ్యాయులనుద్బోధించారు. శ్రీ జూపూడియజ్ఞ నారాయణ సభను ప్రారంభిస్తూ విద్యార్థి బృందంలో సంఘీభావాన్ని శిక్షణను నెల కొల్పటానికి ఎ. సి. సి అధికారం తీసుకొంటున్న ప్రత్యేక శ్రద్ధను కొనియాడినారు.

గుంటూరు, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, ఇంకను ఇతర నగరాలనుండి సుమారు 120 మంది ఎ. సి. సి అధికారులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనటానికి వచ్చారు. ఇక్కడ శిక్షణకాలం పది నెలలు

శ్రీ ఐజక్ వందన సమర్పణతో సభ సమాప్త మయింది. అతిథులకు తేనీటి విందు జరిగింది.

## తూర్పుగోదావరి జిల్లాలో ఆచార్య రంగా పర్యటన

### స్వతంత్రపార్టీ ప్రచారం

రాజమండ్రి, మార్చి 18

స్వతంత్ర పార్టీ నాయకులు ఆచార్య యన్ జి రంగా మొన్న తొర్రేడునుంచి ఇక్కడికి వచ్చేశారు. వీరితోపాటు తూర్పు గోదావరి జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ పెండ్యాల సత్యం కూడా వచ్చారు.

స్థానికశాఖ అధ్యక్షులు శ్రీ తాడూరి శ్రీ రామనరసింహారావు అధ్యక్షతను జరిగిన కార్యకర్తల సభలో శ్రీ రంగా ప్రసంగిస్తూ వచ్చే ఎన్నికలలో స్వతంత్రపార్టీ అభ్యర్థులకు విజయం చేకూర్చాలని ఉద్బోధించారు.- శ్రీ శర్మ వందన సమర్పణ చేశారు.

ఈ పర్యటనలో ఆచార్య రంగా పెద్దాపురంలోకూడా కార్యకర్తల సభలో ప్రసంగించారు. పెద్దాపురం రహదార బంగాళాలో తాళ్లూరి వీరభద్రరావు అధ్యక్షతను యీ సభ జరిగింది.

వడ్లమూడి గ్రామంలో జరిగిన సభకు శ్రీ గోలి జానకిరామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ అల్లక భద్రం స్వాగత మిచ్చారు.

కాకేడులో జరిగిన సభకు శ్రీ గంగిన రామారావు స్వాగత మిచ్చారు శ్రీ మద్దిపట్ల వెంకటేశ్వర్లు రంగా గారిని సభ్యులకు పరిచయం చేశారు.

సీతానగరంలో శ్రీ సీరికొండ వీర్రాజు అధ్యక్షతనూ రఘుదేవపురంలోను తొర్రేడులోను శ్రీమద్దిపట్ల సూర్యారావు అధ్యక్షతన జరిగిన సభల్లోఆచార్యరంగాప్రసంగించారు.

## దక్షిణాఫ్రికాలో వెంటనే ఎన్నికలు జరుగవచ్చునట

(0)

### కామన్వెల్త్‌నుంచి నిష్క్రమించటానికి నిర్ణయించినందువల్ల ఏర్పడిన పరిస్థితి

జోహాన్స్‌బర్గ్, మార్చి 18

దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ వెర్వోర్డ్ కామన్వెల్తు నుంచి వైదొలగటానికి నిశ్చయించటంతో, దక్షిణాఫ్రికా ఒక పెద్ద రాజకీయ విషమ సమస్యను ఎదుర్కోనవలసి వచ్చింది.

రెండు మాసాల్లోనే దక్షిణాఫ్రికాలో ఎన్నికలు జరగవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఎన్నికలు కాకుండా జనవాక్య సేకరణ తీసుకోవాలనే ప్రతిపక్షుల కోర్కెను ప్రభుత్వం నిరాకరించవచ్చు.

కామన్వెల్తునుంచి దక్షిణాఫ్రికా ఉపసంహరించుకోటానికిఆఫ్రికనీయా రాజ్యాలదే బాధ్యత అని ప్రభుత్వ పక్షీయులు వాదిస్తున్నారు.

ప్రభుత్వ వర్గాలలో జాతిద్వేషం పైచేర విహారం చేస్తోంది.

ఇంగ్లీషు మాట్లాడే నేటాలురాష్ట్రం డాక్టర్ వెర్వోర్డు చర్యపై తీవ్రంగా ఆగ్రహిస్తున్నది

13 సంవత్సరాల జాతీయ ప్రభుత్వమే దక్షిణాఫ్రికా కామన్వెల్తు సభ్యత్వాన్ని కోల్పోవటానికి కారణమని వారు భావిస్తున్నారు.

అయితే, రాజకీయ నాయకులంతా వెర్వోర్డు నిర్ణయవార్త విని హర్షిస్తున్నారు.

శ్వేతేతర జాతుల విముక్తి ఉద్యమానికి ఒక ఊపు వచ్చిందంటున్నారు.

మాజీ పైనిశాధికారి లుథిలీ, యీ వార్త తనకు ఆనందాన్ని కలిగిస్తున్నదన్నారు.

శ్వేతేతర జాతుల దృష్టిలో కామన్వెల్తు ప్రతిష్ఠ పెరిగిందన్నారాయన

### భవిష్యత్తుపై ఊహాగానాలు

ప్రభుత్వ ప్రతిపక్షులంతా నేషనలిస్టు ప్రభుత్వం రోజులు దగ్గర పడ్డాయనీ భావిస్తున్నా, దక్షిణాఫ్రికా భవిష్యత్తు చాల ప్రమాద భరితంగా ఉన్నదని వీరు విశ్వసిస్తున్నారు. చాలాగడ్డురోజుల నెదుర్కోవలసి ఉంటుదని వీరుఊహిస్తున్నారు.

## శ్రీ నల్లారెడ్డి నాయుడుకు బిరుదు ప్రదానం

కాకినాడ, మార్చి 18

కాకినాడ ఆంధ్రకళా పరిషత్తువారి ఆధ్వర్యమున, స్థానిక దివ్యజ్ఞాన సమాజభవనమందు "కవితా కళానిధి" శ్రీ నల్లా రెడ్డినాయుడుగారి కావ్యగాన బిరుద ప్రదాన సమ్మాన మహాసభ జరిగింది. "కవిరాజ", సాహిత్య విశారద" శ్రీ ఉప్పాడ రాజారావుగారు మహాసభ కధ్యక్షత వహించారు.

ఆంధ్ర కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి 'కళాదర్శక' రమణశ్రీ రెడ్డి నారాయణగారిని సదస్సునకు పరిచయంచేసి, పుష్పమాలాలంకృతులను గావించారు. శ్రీరెడ్డి నాయుడుగారు తాము రచించిన 'శ్రీ వెంకటేశ్వరశతకము' నుండియు 'శ్రీ రాజరాజేశ్వరీస్తవరాజము' నుండియు, 'ఆంధ్రమాతృస్తవము' నుండియు 'శ్రీకృష్ణనిర్యాణము' అనువ్యాగ్యరచన'నుండియు, 'కర్షదర్శనము' అను బృహత్కావ్యము నుండియు కొన్ని రసవత్తర ఘట్టములను పఠించారు. పరిషత్ ప్రధాన కార్యదర్శి రమణశ్రీ శ్రీరెడ్డినాయడు గారికి చందన పుష్పఫల తాంబూల గంధ మంగళ హారతులతో నూతన వస్త్రమును బహూకరించి, పరిషత్ పక్షమున "ప్రౌఢకవి మూర్ధన్య" బిరుదు ప్రదాములను సభాధ్యక్షుని పరంగా, పండిత సదస్సు అంగీకృతితో గావించి సమ్మానించారు.

పిఠాపురం రాజాప్రభుత్వ కళాశాల అధ్యాపకులు శ్రీ మాన్ శ్రీ భాష్యం తిరుమల రామానుజాచార్యులుగారు ప్రసంగిస్తూ శ్రీరెడ్డి నాయడుగారు అపార పాండిత్య నిధులనియు, వైష్ణవ సంప్రదాయ సంపన్నులనియు, పోతనకవీంద్రుని తలపించు వారికవితామణి అజరామరమై విలసిల్లగలరనియు ప్రశంసించారు.

కవిగారివాక్కునునిశితముగను,నిద్దుష్టమునుమధురముగను ఉన్నది. భక్తి పారమ్యములై, పాండిత్య శోభితములై ప్రౌఢ భావ విలసితములై, శోభిస్తున్న కవిగారికృతులు, కాకినాడ విద్వల్లోకమునకు పరిచిత మొనర్చి ఆంధ్రకళా పరిషత్తు ఔచిత్య విలసితమగు ఘనకార్యాన్ని చేసినది" అని సంస్కృత భాషాధ్యాపకులు శ్రీమాన్ శ్రీ భాష్యం అప్పలాచార్యులు గారు అభినందించారు.

శ్రీ నాయుడుగారు నిర్భయుడు, స్వతంత్రభావ ప్రపూర్ణుడు ప్రౌఢ కవితా విభ్రాజితుడు విమర్శకాత్మకమగు ఒకగారి 'కర్షదర్శన' బృహత్కావ్యము త్వరలో ప్రచురణకొంటే వారి ప్రతిభా సౌమర్థ్యములు నభోమూలల విఖ్యాతములకావలెను. "అని 'విమర్శకాగ్రేసర' శైవసాహితీ సార్వభౌమ శివ శ్రీ బండారు తమ్మయ్య పండితులు ఉద్ఘాటిస్తూ, తాము రచించిన ప్రశంసాపద్యోప హారములను సమర్పించారు.

'కవితా విశారద' శ్రీ జి. జె శ్యామ్యూయెల్, విద్వాన్ పాలెపు వెంకటరత్నము, మల్లాది కామేశ్వరరావు గారలు శ్రీ నాయుడిగారి కవితా ప్రశస్తిని ప్రశంసిస్తూ పద్యాలు పఠించారు.

సభాధ్యక్షులు శ్రీ రాజారావుగారు ప్రసంగిస్తూ శ్రీ నాయుడుగారు కోనసీమ నివాసి అగుటచే, ఆ సీమలక్షణాలు వీరలో పూర్తిగా భావిస్తున్నవన్నారు. పాండిత్యము, ఆస్తికత్వము, ఆర్షధర్మనిష్ఠ, సమృద్ధిమత్వము, నవనవోన్మేషశోభ శ్రీ నాయుడుగారిలో మూర్తిగొన్నవన్నారు. మాతృ సీమాభిమానము. సౌందర్యలోలుపత దేదక్షదృష్టి, నిండుదనము మెండుకొనిన వారికవిత ఆకర్షణీయమన్నారు. పోతన కవీంద్రునివలెనే శ్రీనాయుడు పాఠకుల కర్షణలై కృతులలో భక్తి గాంభీర్యము, నొలికించుట పురాకృత పుణ్యవిశేషము, నూటిగా నీటుగా ఘాటుగా నున్న వీరి విమర్శనము యదార్థవాది జనవిరోధి' అనునటుగా. వీరికిరావలసిన కీర్తి అరికట్టి నదేమో అన్నారు. అనతికాలంలోనే షష్టిపూర్తి జరుగనున్న సమయమున కాకినాడరంగమున వీరికి సన్మానము జరుగుట, నగరమునకే గౌరవహేతువు. ప్రౌఢత, భావశబలత, దృశ్యసాక్షాత్కృతి, గోచరిస్తూ మార్దవము గల ధీరి రచనలు ఉత్తమ కవితా స్థాయి నందుకున్నవన్నారు.

పరిషత్ ప్రధాన కార్యదర్శి రమణశ్రీ వందనవాచకం గావిస్తూ శ్రీ నాయుడుగారి షష్టిపూర్తి మహోత్సవ కార్యక్రమ వివరాలను విశదీకరించారు.

## నల్లగొండలో అల్పాదాయ వర్గాల గృహ నిర్మాణం

నల్లగొండ, మార్చి 18

అల్పాదాయ వర్గాల గృహనిర్మాణ పథకం క్రింద నాగార్జున సాగర్ గృహ నిర్మాణ సహకార సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం 62 వేల రూపాయలు మంజూరు చేసినది.

సంఘ కార్యదర్శి కె. ఇంద్రారెడ్డి ఈ విషయాన్ని తెల్పుతూ నల్లగొండలో 148 ఇళ్లు నిర్మించాలని తలపెట్టామని దానివల్ల నల్లగొండలో ఇళ్ల కొరత తీరగలదని అన్నారు.

## రాజకీయ బాధితుల నిర్వచనం

### శాసన సభలో ఉప ముఖ్య మంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 18

చీపురుపల్లి తాలూకా కొల్లారి గ్రామంలో గతనెల 21వ తేది సంభవించిన అగ్ని ప్రమాదబాధితులకు ప్రభుత్వం గావించిన సహాయాన్ని రాష్ట్ర శాసన సభలో మొన్న ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి వివరించారు.

ఈ అగ్ని ప్రమాదం విషయమై ప్రభుత్వదృష్టిని ఆకర్షిస్తూ స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ బీసెట్టి అప్పారావు. శాసనసభ నిబంధన 74 క్రింద గావించిన ప్రతిపాదనపై మాట్లాడుతూ శ్రీ రంగారెడ్డిగారు పై విషయాన్ని తెల్పారు.

అగ్ని ప్రమాదంలో ఇండ్లు లోల్పోయిన 91 కుటుంబాలవారికి శ్రీకాకుళంజిల్లా కలెక్టరు రూ. 2000 లు పంచిపెట్టినట్లు వారు తెల్పారు. ఈ అగ్నిప్రమాదంలో ఒకవ్యక్తి మరణించాడని. ఆ వ్యక్తికుటుంబానికి ఏకమొత్తంగా విరాళం యిచ్చే విషయమై జిల్లాకలెక్టరువద్దనుంచి యింకా ప్రతిపాదనయేది ప్రభుత్వానికి అందలేదని శ్రీ రంగారెడ్డి వివరించారు.

ప్రతిపాదనపైమొన్నశాసనసభలో మాట్లాడుతూ శ్రీ బసవమానయ్య కాంగ్రెసు వాదులుగా పుంటున్నవారే రాజకీయ బాధితులని ప్రభుత్వం ఎన్నడూనిర్వహించలేదనీ, కాంగ్రెస్ హైదరాబాదు స్టేటు కాంగ్రెసుల యాజమాన్యాన నడిచిన స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొన్నవారందరూ రాజకీయ బాధితులుగా పరిగణింపబడతారనీ ఉపముఖ్యమంత్రి వివరించారు.

## ఫ్రాన్స్‌లో చర్చలకు అల్జీరియా విప్లవ ప్రభుత్వ సంసిద్ధత.

ట్యునిస్, మార్చి 18

ఫ్రాన్స్‌లో అధికార సంప్రదింపులు ప్రారంభించడానికి అల్జీరియా విప్లవ ప్రభుత్వం అంగీకరించనదని సమాచారమంత్రి ఎం. మహమ్మద్ యాజర్ నిన్న ప్రకటించారు.

# దక్షిణాఫ్రికా నిష్క్రమణవల్ల కామన్వెల్త్ బలపడే అవకాశం

(0)

## లండన్ విలేఖరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూ ప్రకటన

లండన్, మార్చి 17

కామన్వెల్త్ నుంచి వైదొలగటానికి దక్షిణాఫ్రికా నిర్ణయించినందుకు ప్రధాని నెహ్రూ నేడు సంతృప్తిని ప్రకటించారు.

ఇందువల్ల కామన్వెల్త్‌దృఢపడగలదనడంలో తమ కెంతమాత్రం సందేహం లేదని ఆయన అన్నారు.

విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతున్న శ్రీ నెహ్రూ దక్షిణాఫ్రికా వైదొలగినందున ఏదో ఘన కార్యం సాధించామనుకోవటంలేదని, ఎవరు నిష్క్రమించినాందుకు కారణాలేమైనా బాధకలుగక మాత్రం తప్పదని అన్నారు.

ఇండియా హౌస్‌లో జరిగిన ఆ విలేఖరుల గోష్ఠిలో ప్రధానిని దక్షిణాఫ్రికా పట్లకక్ష సాధించాలన్న భావం ఏమైనా ఉన్నదా అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"వెర్వోర్డ్ అలా అన్నట్టు నాకు తెలియదు. కక్ష సాధించటాన్ని గురించి అన్నాడంటె నా అభిప్రాయింలో ఆయన పూర్వం మేము అవలంబించిన విధానాన్ని గురించి ప్రస్తావించి ఉండవచ్చు.

"పోతే సమావేశంలోకక్షసాధించాలని ప్రయత్నించకపోవటమే గాక మేము ఎంతో మర్యాదగా ప్రవర్తించాము."

కామన్వెల్తులో దక్షిణాఫ్రికాకు తిరిగి ప్రవేశమిశ్వటానికి షరతు లేమైనా విధించారాఅని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు:

"ఏదో జరిగితే భారతదేశం కామన్వెల్తులోనుంచి వైదొలగగలదని నేను ఎప్పుడూ అనలేదు.

"నేనన్నది, ఇతర సభ్యులు అన్నదల్లా కామన్వెల్తు విచ్ఛిన్నం అవుతుందని మాత్రమే"

కాంగోలోని బెల్జియం సైనిక, తదితర సిబ్బందిని, సలహాదారులను ఉపసంహరించుకొన్నట్టయితే అంతా చక్కబడగలదని శ్రీనెహ్రూఅన్నారు

### నిరాయుధీకరణ

సంపూర్ణ నిరాయుధీకరణ అవసరతనుగురించి ప్రధాని నెహ్రూతాము ఇదివరకు వెలిబుచ్చిన అభిప్రాయాలనే పునరుద్ఘాటించారు.

మొదట అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యా ఒక ఒప్పందానికి రావాలని, అతర్వాత ఇతర రాజ్యాలను ఈ పరిధిలోకి తీసుకొని రావచ్చునని అయన అన్నారు.

### లావోస్ సమస్య

లావోస్‌లో బయటవారి జోక్యాన్ని నివారించాలని కోరుతూ లావోస్‌రాజు వదనుంచి తమకు నిన్ననే ఒకలేఖ వచ్చినదని శ్రీ నెహ్రూ అన్నారు. విదేశాల జోక్యంవల్లనే తమ దేశం చిన్నాభిన్నమై పోతున్నదని రాజు అన్నారని, లావోస్ ఏకూటమితోను సంబంధం లేని తటస్థ రాజ్యంగ మాత్రమే మన గలదని అయన అన్నారు.

### రష్యాప్రచురించిన పటాలు

రష్యా ప్రచురించిన పటాలలో భారత, చైనా సరిహద్దు రేఖ చైనా దృక్పథానికి అనుకూలంగా ఉన్నదన్న విషయాన్ని రష్యా దృష్టికి తెచ్చినట్టు శ్రీ నెహ్రూ ధృవపరచారు. సోవియట్ ప్రభుత్వం ఈవిషయాన్ని పరిశీలించగలమని హామీ యిచ్చినట్టు ఆయన చెప్పారు.

డచ్చి విదేశాంగమంత్రి డాక్టర్ జోసెఫ్‌లన్, తమతో జరిపిన చర్చలగురించి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ అయన చెప్పింది జాగ్రత్తగా విన్నానని అన్నారు.

లన్స్ 10 నిముషాలు తమతో ఉన్నారని, కొన్ని విషయాల గురించి అయన తమ ప్రభుత్వ వైఖరిని వివరించగా విన్నామని అన్నారు.

లండన్‌లోని ఇండోనీషియా రాయబారిని కలుసుకొనినట్టు ఆయన వెల్లడించారు. అయనకూడ తమ ప్రభుత్వ వైఖరిని వివరించగా విన్నానని శ్రీ నెహ్రూ చెప్పారు.

పశ్చిమ న్యూగినీకి ధర్మకర్తృత్వం వహించవలసినదిగా ఎవరైనా మీ వద్దకు వచ్చారా అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: లేదు ఎవరూ రాలేదు. ఎవరూ రావటం కూడా నాకిష్టంలేదు.

### కాంగోకు భారతసేనలు

కాంగో సమాఖ్యకు సంబంధించిన మడగాస్కర్‌లో కాంగోలో నాయకులు గైకొన్న నిర్ణయాన్ని గురించి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ తమదేశంలో పార్లమెంటు ముందు నిలవటానికి ధైర్యంలేని ఆ పెద్దమనుషులకు అంత విలువ ఇవ్వవలసిన అవసరం లేదన్నారు.

కాంగోకు భారత సేనలను ఒక విధమైన జంకుతోనే పంపామని అయన అన్నారు. భద్రతామండలి తీర్మానం తర్వాత సమితి విధానాలను అమలు పరచటంలో వారికి తోడ్పడటం తమ విధిగా భావించామని అయన అన్నారు.

ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం కల ఏ దేశం సేనలతో పోరాటానికైనా తమ సేనలను ఉపయోగించరాదని హెమర్‌షేల్డ్‌కు స్పష్టీకరించామని అమన వివరించారు.

సమితి తీర్మానాన్ని అమలుపరచటానికి పోరాటం జరగవలసిన అవసరం ఉండదని, విదేశ సహాయం లభించదని తెలిసినట్టయితే కాంగోలోని ముఠాలు తమ బలహీనతమ గుర్తించి దారికి రాగలవని అయన అన్నారు.

# నిరాయుధీకరణపై తక్షణమే ప్రాక్పశ్చిమ దేశాల చర్చలు

(0)

## కామన్వెల్త్ ప్రధానుల సభలో వివిధ సమస్యలపై ఏకీభావం

లండన్, మార్చి, 18

మొన్న ఉదయం జరిగిన సమావేశంలో కామన్వెల్తు ప్రధానులు సిరాలియోన్ సభ్యత్వం, కాంగో సమస్య, నిరాయుధికరణ సమస్య, సమితి పునర్వ్యవస్థీకరణ మొదలైన అంశాలు చర్చించారని అధిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది.

కాంగో సమస్యపై జరిగిన చర్చలలో ఘనా, పాకిస్తాన్, అధ్యక్షులు, భారతప్రధాని, ఆస్ట్రేలియా, బ్రిటన్, దక్షిణరొడేషియా, నైజీరియా ప్రధానులు పాల్గొన్నారు.

లియోపాల్డ్‌విల్లీలో కాంగో పార్లమెంటును పునఃసమావేశం చేయటం మొదలూ జాతీయసైన్యాన్ని పునర్నిర్మాణం చేయటం, మొదలైన అంశాలపై ప్రధానులు ఏకీభవించారు. కాంగోలో సమితి చర్యలను బలపరచాలనికూడా వారంతా అంగీకరించారు. ఈ సందర్భంలో భారతదేశం వహిస్తున్న పాత్రను కొందరు కొనియాడారు.

నిరాయుధీకరణ జరిగిన చర్చలలో అంతిమ లక్ష్యం సంపూర్ణ నిరాయుధీకరణ అనీ, దానిని దశలవారీగా సాధించాలని అంగీకరించారు అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల, అయుధాల తనిఖీ, అజమాయిషీల కోసం ఏర్పాటు చేయవలసిన సాధనం మొదలైన అంశాలపైకూడా వీరు ఏకీభవించారు.

నిరాయుధీకరణ చర్చలలో చైనా కూడా పాల్గొనాలనే అంశంపై అంతా ఏకీభవించారు. అయితే చైనాతో అమెరికాకున్న కొన్ని వ్యవహారాల మూలంగా కెన్నెడీ ప్రభుత్వానికి ఎలాంటి ఆసౌకర్యం కల్పించకూడదని కొందరు వాదించారు.

సమితిలో చైనా సభ్యత్వంచర్చించి అమెరికా-రష్యాల మధ్య ఒప్పందం కుదిరేందుకు ఎలాంటి అవరోధం కలగని రీతిలో ఇది జరగాలని వారు అంగీకరించారు.

సమితి పునర్వ్యవస్థీకరణను చర్చించి, భద్రతా సంఘాన్ని, రాజకీయ, పరిపాలక శాఖలను విస్తృతం చేసి కొత్త సభ్యులకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు.

### వెర్‌వోర్డ్ ప్రకటన

ఇదిలాఉండగా కామన్వెల్తునుంచి విడిపోయిన తరువాత దక్షిణాఫ్రికా స్థానంగ్ ప్రాంతంలో ఉంటుందని వెర్వోర్డ్ ప్రకటించారు

బ్రిటన్‌తో ప్రత్యేక వర్తకరక్షణ సంబంధాలు ఏర్పరచుకొంటుందన్నారు.

ఈ ప్రకటన చేసినతరువాత బకింహాంభవనంలో ఎలిజిబెత్‌రాణిని దర్శించారు డాక్టర్ వెర్వోర్డ్.

దక్షిణాఫ్రికా రిపబ్లిక్‌గా రూపొందిన తరువాత, కామన్వెల్తు సభ్యత్వం కోసం పెట్టుకొన్న దరఖాస్తును ఆకస్మాత్తుగా ఉపసంహరించుకోటానికి చేసిన నిర్ణయాన్ని ఆయనవివరించారు.

తొమ్మిదేండ్లక్రితం అధికారంలోకి వచ్చిన రాణి 670 మిలియన్ల జనాభాగల కామన్వెల్తుకు అధినేతగా ఉంటున్నది. ఇలాంటి బాధాకరమైన విధిని నిర్వర్తించవలసివావటం ఇదేమొదటి సారి.

కొత్తగా కామన్వెల్తు సభ్యత్వంపొందిన సైప్రస్ అధినేత ఆర్చిబిషప్‌ను కరియోన్ ముందుగా రాణిని కలుసుకొన్నారు. తరువాత డాక్టర్ వెర్వోర్డ్ కలిశారు.

పశ్చిమ ఆఫ్రికా వలసదేశమైన సిర్రాలియోన్‌ను కామన్వెల్తులో 14వ సభ్యత్వదేశంగాకామన్వెల్తుప్రధానుల సభ ఆమోదించింది. ఈ నిర్ణయం కూడా జరిగిన పిమ్మటే వెర్వోర్డ్ ఎలిజిబెత్ రాణి నికలుసుకొన్నారు.

సిర్రాలియోన్ ఏప్రిల్ 27న స్వతంత్రదేశమవుతుంది.

ఒకప్పుడు యీ దేశాన్ని శ్వేత జాతుల సమాధిగా పేర్కొనేవారు. యూరోపియన్లకు ఇక్కడివాతావరణం సరిపడెదికాదు. కాని బ్రిటన్ యీ దేశాన్ని బాగుచేసి. అభివృద్ధిలోకి తెచ్చి. ఆఫ్రికాజానిసలకు నివాసంగా చేసి వారికి స్వాతంత్ర్యాన్ని సమకూర్చింది.

గత అర్ధశతాబ్దంనుంచీ దక్షిణాఫ్రికాతో ఉన్న కామన్వెల్తు సంబంధాలను తెగతెంపులు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడినందుకు బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ కామన్స్‌సభలో తనవిచారాన్ని వెల్లడించారు. తిరిగి మరోసారి కామన్వెల్తులో దక్షిణాఫ్రికా తనపాత్రనునిర్వహించగలదని ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

### కామన్స్ సభ చర్చ

కామన్వెల్తు నుంచిదక్షిణాఫ్రికా ఉపసంహరణపై బ్రిటిష్‌కామన్స్‌సభ వచ్చే బుధవారంనాడు చర్చజరుపుతుంది.

ప్రధానిహెరాల్డ్ మాక్మిలన్, కామన్వెల్త్ వ్యవహారాల కార్యదర్శి డంకన్ శాండిస్ ప్రభుత్వవైఖరిని వివరిస్తారు.

## సోంపేట తాలూకా అనుపురం గ్రామంలో అగ్నిప్రమాదం

### 30 ఇండ్లు దగ్ధం

### ఆహారధాన్యాలు మంటలపాలు

సోంపేట, మార్చి 18

సోంపేట తాలూకా అనుపురం గ్రామంలో ఈ నెల 16వ తేది రాత్రి 9.30 గంటలకు జరిగిన అగ్నిప్రమాదం వల్ల సుమారు 300 యిండ్లు దగ్ధమైపోయాయి.

ఆహారధాన్యాలు, వ్యవసాయ పనిముట్లు మంటలలోభస్మమైపోయాయి.

ఈ ప్రమాదంవల్ల సంభవించిన నికరమైన నష్టాన్ని ఇంతవరకు అంచనా వేయకపోయినా ఎక్కువ మొత్తం నష్టమైనట్టే తెలుస్తున్నది

నిరాశ్రయులైన వారికి సాయం చేయవలసిందిగా మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ సామా వీరభద్రరావు విజ్ఞప్తిచేశారు.

### ఐదుగురు లేబర్ పార్టీ సభ్యుల తొలగింపు

లండన్. మార్చి 18

బడ్జెట్ పద్దులపై అధికార పార్టీకి అనుకూలంగా ఓటు చేసినందుకు బ్రిటిష్ పార్లమెంటులోని లేబరుపార్టీ సభ్యులు మైకేల్ ఫుట్, సిడ్నీ సిల్వర్‌మన్, ఎమ్మాన్‌హ్యూ, ఎస్.వి. డేవిస్ విలియం బాట్సెర్‌లను పార్టీనుండి తొలగించారు.

బడ్జెట్‌లో సైనికశాఖకు కేటాయించిన పద్దులకు అనుకూలంగా వీరు ఓటుచేశారు.

పార్టీసూత్రాలకు విరుదమైన వీరి చర్య, పార్టీ పలుకుబడిపై దెబ్బతీస్తున్నదని వీరిని పార్టీనుండి తొలగించారు.

## మంచిర్యాల సిమెంటు కార్మిక సంఘం

### [illegible]

హైదరాబాదు, మార్చి 18

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లో అనుబంధ సంస్థయిన మంచిర్యాల సిమెంటు కార్మిక సంఘం యజమానులు కిచ్చిన సమ్మె నోటీసును ఉపసంహరించు కున్నదని. యజమానులకు - కార్మికులకు మధ్య కుదిరిన ఒప్పందాన్నమనరించి యీ ఉపసంహర

# ఆంధ్రభూమి

19-3-1961 ఆదివారం

# కవిసార్వభౌముని కవితాసేవ

(ఉగాది సంచిక తరువాయి)

"ఉపాధ్యాయుఁడై చేసినతరంబులైన రామాయణాది కావ్యములు పెక్కు" అన్నారు తిరుపతి వేంకటేశ్వరులను గురించి :-

తిరుపతి వేంకటేశ్వరులు తియ్యని
కైత రచింపనెర్చి వా
రిరువురుకూడి కొన్నియగు
నెన్నగపచ్చిన నాటకాదులన్
బరువడిఁ బ్రాసి దేశమున బ్రస్తుతి
కెక్కఁ శతావధానముల్
వరఁగనొనర్చి పేరుగలవారియి
రంచు వచింప నయ్యెడిన్,
భువిలో దంటకవీంద్రులన్నుడి
మైఁ బొంగారి రంగరఁగు
దివిపల్లోకము మర్త్యలోకమును
గీర్తిన్ముంచి రంచద్గతిన్

అంటూ వ్రాశారు.

శ్రీపాద పర్వేశ్వర దీక్షితులవారిని ప్రస్తుతిస్తూ :-

'సత్యోక్తిజ్ఞునుత శ్రుతి ప్రచయ
శాస్త్రశ్రాత సంగీత సా
హిత్య జ్యోతిషు వైద్య దర్శన
కలాహృద్యుల్లసత్సర్వభా
షాత్మర్థార చతుర్విధాధిక కవి
త్వాంచ త్ప్రబంధాఘని
ర్మిత్యత్యంతవిశారదుల్వెలుతురా
శ్రీపాదవారున్నతిన్
నేకల పన్నుత నిస్తులోన్నత
తపోంచత్తేజుఁడై వేదమా
తృకకూర్మిన్ ఋషియయ్యె సృష్టికి
బునస్సృష్టిన్వి నిర్మించె
గౌశికుఁడచ్యాని వరేణ్య గోత్రభ
వులా శ్రీపాదవారుర్వి నెం
తకునుంజూలిన ధీనిలంచుమతిఁ
యున్వర్ణింపగా నేఁటికిన్"

అని వ్రాశారు అందు ఆత్మవంశీయుల పరామర్శయాశకలదు. కిట్టుదిట్టు వచనస్థుల పొదివినారు. శ్రీపాదవారి సన్నమాటలు :-

"పూర్వాచార పరాయణుల్ తనన్
సంపూర్ణార్థి భావంబునకు
నర్వారంభములందు నడ్డుపడు
చున్ శతుత్వముంబూనినన్
నర్వస్వంబు హరింపఁబూనినను గా
సంతైన సంకోచమున్
నిర్వీర్యంబును బొందకాతఁడుక
డున్ ధీరత్వముం జూపుచున్
కవితాకన్యక పుటినిలగుచు లోక
ఖ్యాతికిందానకం
బవునీ రాజమహేంద్ర పత్తనమునం
దానైషధ గ్రంథ క
ర్త విరాజిల్లిన చెన్క నాదికవియై
ప్రఖ్యాతినింగాంచె నూ
రివలేఖ్యుండల కందుకూరి
కులవర్ధిష్ణుండురోచిష్ణుఁడై.

ఈ విధంగా మిరెందరినో పరించి, వారి మనోగత భావాల్ని సుస్పష్టం చేశారు అంతేకాదు పూర్వ కవీంద్ర సంస్కరణచేస్తూ నన్నయ తిక్కన, శ్రీనాదాది కవుల ప్రశస్తి, వారి భావగతాభిప్రాయాల్ని వ్యక్తీకరిస్తూ, చెశారు

నన్నయను కీర్తిస్తూ :-

సంహితా భ్యాసుఁడై నంతత
ఉపహోమ
తత్పరుండయ్యె నే దర్శమూర్తి
బ్రహ్మాండ ముఖ్యపురాణముల్
దెలిసి లో
కజ్ఞుఁడై తనరె నేమునచరితుఁడు
సకలార్థ శబ్దాను శాసనమండై జన
న్మితమూర్తి యెయ్యెనే పితతకీర్తి
యుశభయ భాషా కావ్య విభవ
నిర్మాతయై
ప్రతిభకు నెక్కె నే పండితుండు
జగతి మత్కమరాధిపాచార్యుఁ
డనఁగఁ
బొగడితకు నెక్కె నే మహాపూరు
షుండు
నన్నపార్యుఁడు లోకైక సన్ను
తుండు
ధనుఁడాంధ్ర కవిత్వ విద్యాగు
రుండు.

తిక్కనస్తవమును చూడుడు :-

ఏమనీషివదాన్యతా మహత్వముఁ
దెల్పు
విప్రార్చితాగ్రహార ప్రసక్తి
యేనూరి వేదమార్గానక్తిఁ బ్రక
టించు
నప్తతంతు క్రియాచరణ రక్తి

## శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి

యే ప్రాజ్ఞునుభయ భాషా పక్తి
ణతఁజూటు
జార్యంధ్ర భారత శబశఁ
మే ధీరున ద్రైత బోధఁ దెలుము
సేయు
హరిహరార్చిత కృతికరణ బిక్తి
ఆ సుకృతి యాదృఢ వ్రతుఁడా
సుధీరు
డామహాత్ముఁడు తిక్కన సోమ
యాజి
కవితకుం బ్రహ్మకల్పుడు జ్ఞాన
మూర్తి
నన్నుతింపఁగ నొప్పదే సత్కవు
లకు.

ఇక తన శ్రీనాథుని గురించి శ్రీపాదవారిట్లా పలకించారు.

చదువఁగ సంస్కృతాంధ్రములు
సారతరంబగు విద్యవంక్తిలోఁ
బోదలుచు శ్రోత్ర వర్తమయి
ముందులు ముట్టగ నిచ్చగొల్పుచున్
గదనము చేయునట్టు సుఖగానము
నృత్యము సేయునట్టు లా
సదమల సాహితీ సహితు సత్కవి
తా నతి నన్నుతుల్ గొనున్
తన పాండిత్యము కవిత్వములో
తనము మేధాశక్తియున్ యుక్తియున్
ఘనులిద్దన్ వినుచుండఁగాపమల
వాక్చాతుర్య మేపాఱ నా
జనసాధ్యాగణి గద్య పద్యములతో
సంస్తోతమాం చేయుచున్
దెనుఁగుగ్రన్ సంస్కృతమున్ రమాన
గతులన్ సంధిల్లఁజేసెన్ సభన్
నమకాలీయములిల్ గమనించేటి,
ఆదిశ్రప్రాయులిల్ నుతించే తీయులు
రు. కవి తన అభిమానాల్ని దాచ
ండా నిగదించే వాజ కలవాడు.

కవి ఒక విచిత్రమైన వ్యక్తి. వ్యక్తిగా తన కున్న విశిష్టతలను, సామాజికంగా అవసరమైన అభిరుచు కు మేళవించి, ఒక ప్రయోజనాన్ని ప్రదేశించి, శ్రేయస్సును అకాంక్షించి, మానోన్నతిని చేస్తాడు. కవి జగత్తు వేరు జగత్తు వేరు గా నూ ఉంటవి; ఒకటిగానూ వుంటవి. కవి కవిత్వమంటే, మంచి శబ్దాల్ని మంచి మనసులో నుంచి, మంచిఅర్థిన్నూర్తి నన్నూర్తి కలిగేటట్టు చేయటం అనం దాన్ని అందియ్యగలగటం. ఒక రకమైన వుద్వేగాన్ని ప్రశాంత స్థాయిలో భావించి, భాసింపచేయటం కవిత్వం వ్రాసింది ప్రతిదీ కవిత్వం కాదు; అక్షర రమ్యతఉన్నా, సత్య క్షర రమ్యత చూపనలవిగాదు. కేవల అహంకారముతస్సు.

కవిత్వం ఆప్రయత్నంకాదు, కానీ ప్రయత్నాన్నే, అప్రయత్నఫలితంలా వుండేటట్టు చెయ్యాలి. అప్పుడు సరళత యేర్పడుతుంది. కవిత్వమంటే, మానవునికి, ప్రకృతికి ప్రతిబింబం లాగా వుంటూ, ప్రకృతికి బాష్యంగానూ, మానవునికి దేనికుడుగానూ పనిచెయ్యగలగాలి. "జీవితాన్ని ప్రతిబింబిస్తూ, సత్యాన్వేషణ మార్గాన్ని సూచించటం కవిత్వం సత్యాన్వేషణాన్ని భిన్నంగా చూడటం సహజం అందుకే, కవిత్వంలో యెంతో భిన్నత్వం కనబడుతుంది. కవిత్వంలో, కవిత్వాన్ని పరిశీలించనేస్తూ, ఒక నూతనత్వాన్ని ప్రదర్శిస్తుంది. పాతవస్తు సందర్శనమే, కవితారంగంలో, కొత్తదిగా వుంటుంది. నిత్యనూతనత్వాన్ని భాసింపచేయటం కవిత్వానికి జీవనోపాధి. గొప్ప కవిత్వంలో జ్ఞానదీప్తికలగాలి ఆనందం తప్పనిసరిగా వుంటుంది. కవిత్వం, తన వంగడంలోని ప్రతివస్తువునకు ఒక నూతనత్వాన్నే కాక, ఒక ఉన్నేపత నేగాక, ఒక ఆనందాన్నేగాక, ఒక జ్ఞానప్రదీప్తినేగాక, ఒక అకలంక సాయిని చేకూర్చి, కొత్త దనాల అగారాన్ని నిర్మిస్తుంది కవిత్వంతో కన్ను తెరిపించనూవచ్చు: మూసించనూ వచ్చు. కవిత్వం శబ్దవేది లాంటిది. అందుకనే షెల్లీకవియిన్నట్టు, కవులు శాసన కర్తలు: శాసన సభల్లోలేని శాసనకర్తలు వారి శాసనాలు, కాల దేశావృతాలు కావు.

అయితే, మనుష్యులతెలివితేటలో, అభిరుచిలో అంతరాలు వున్నటే, కావ్యాల్లో, కవిత్వాల్లోగూడా అంతరాలు వుంటవి కవిత్వం ఒక రూళ్ళ బద్దకాదు అదొక జీవన వాహిని. జీవితంలో మార్పుగానే, యీ వాహినిలో గూడా మంచి వుంటుంది, చెడూ వుంటుంది. చురుకి వుంటుంది, మాలిన్యం వుంటుంది నిర్మలత వుంటుంది నీటుతనం వుంటుంది. అందంవుంటుంది. అన్ని హంగులూ, రంగులూ వుంటాయి లేకపోతే, భిన్నత్వం వుండదు కాని భిన్నత్వంలోనూ కొన్ని ప్రాథమిక సూత్రాలు వుంటై ఆ సూత్రాలే ఏకత్వాన్ని పెంపొందించేస్తవి.

అందువల్ల, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి రచనలను సమగ్రదృష్టితో పరిశీలించినప్పుడు. యిట్టి భావాలను మనస్సులో నుంచుకొని, సమన్వయ దృష్టితో విచారిస్తాము. శాస్త్రి గారు ప్రాయికంగా పురాణ కవి వారిని ఆత్మాశ్రయకవిత్వరీతులదృష్ట్యాగానీ అభ్యుదయ రీతులద్వారా గానీ పరిశీలిస్తే నిమ్నోన్నతరాదు శాస్త్రిగారి దృష్టితో, ప్రమాణాలతో, రచన చేశారో అదృష్టితో, ప్రమాణాలతో వారిని పరామర్శించటం ఉచితం కాదు మనదృష్టితో, ప్రమాణాలతోనూ చూడవచ్చు. లేక తదన్యదృష్టులతోనూ, ప్రమాణాలతోనూ చూడవచ్చు. ప్రమాణ ప్రతిపాదనలు చేసి చూడటం న్యాయం అట్టి శాస్త్రీయ దృష్టితో విమర్శలు రావలసిన అవసరం యెంతైనా వుంది.

తెలుగుదేశంలో, శాస్త్రిగారి కాలంలో, పురాణ సాహిత్యం చాలాగా వుత్పన్నమైంది. శాస్త్రిగారు భారత, భాగవతం రామాయణాల్ని వ్రాశారు. వావిలికొలను సుబ్బారావుగారు వాల్మీకి రామాయణాన్ని అనువదించారు జనమంచి శేషాద్రి శర్మగారు బ్రహ్మ, బ్రహ్మాండ పురాణాదులకాక [illegible] వదించారు. అకుండి వ్యాసముగా శాస్త్రి ఆంధ్ర పూర్ణభారత నంనీ అన్నపేర 13 పర్వాలు వ్రాశారు. మతుకుమల్లి నృసింహకవి, కవిపితామహుడుగా 'అభినవ భారతం' అదిపంచకం వ్రాశారు. తాడూరి లక్ష్మీనరసింహ కవి 'విరాటోద్యోగాలు' వ్రాశారు. విశ్వనాథ సత్యనారాయణగారు రామాయణ కల్పవృక్షాన్ని నిర్మించారు. మానికొండ రామాయణ మొకటివచ్చినది రామాచార్యులవారి రామాయణము మొకటి పూతలపట్టు శ్రీరాములు రెడ్డిగారి' కంబరామాయణం, వెలసినది. దేవీ భాగవతములు, త్రిపురాన నమ్మయ్య, హిములుగు పాపయారాధ్యులు, దాసు శ్రీరాములు. తిరుపతి వేంకటేశ్వర కవులు, నోరి నరసింహశాస్త్రిగారులు వ్రాసిరి భాగవతము గందం శ్రీ రామ మూర్తి. ఇట్లుంకి నరసింహమూర్తిగారులు పూర్తి చేసిరి, అమ్మిశెట్టి లక్ష్మయ్యగారొక భాగవతాన్ని తయారు చేయుచుండిరి ఇటివి యెన్నో రాగా, విపవ పురాణములైన 'సూత పురాణము' త్రిపురనేని కవిరాజు, 'కవి పురాణము' కొత్త సత్యనారాయణగారలు రచించిరి. వాటి మార్గము, తీరు తెన్నులు వేరు సామాన్య పురాణ కవులలో శాస్త్రిగారు వుదండులైన పండితులు ధారాశుద్ధిగల కవులు కవిత్వమున కన్న పాండిత్యము మిన్నగా గల కవులు వావిలికొలను, జనమంచి శ్రీపాదవార లొక కోవకు చెందిన పురాణ కవులు

శ్రీపాదవారి కృతులో భారతం బృహద్గ్రంథము కవిత్రయం వారి కృతి వీరొక్కరే చేసిరి కవిత్రయ భారతం కేవలానువాదం కాదు శ్రీకృష్ణ భారతం కేవల అనువాదం అందువల్ల మూలం నూలంగా వుంటుంది శ్రీపాదవారు తప్ప పద్యంగా తిరిగి భారతాన్నీ యాన్ని పూర్తిచేసిన వారు కవిత్రయం తర్వాత లేరు శ్రీపాదవారి సాహితీరంగంలోని సానం ప్రాయికంగా దినిమీదనే ఆధారపడి వుంది.

అట్టి పెద కావ్యాము లెట్టు వ్రాయబడెనో శాస్త్రిగారు చెప్పికొనిరి "నేనీ భారత కవిత్వమంతయు జిన్ని చిన్ని కాగితములమీద వ్రాసితిని అందుగొంత కొంత భాగము పెన్సిలుతో గూడ జిత్తు చిత్తుగా, దుమ్ములతో హంసపాదులతో, గుర్తులతో మఱియు నేకే సంజ్ఞలతో వ్రాసినదియు గలదు చిరకాలము క్రిందట వ్రాసిన దగుటచే అవి నాకే తెలియుట దుర్లభమైనది అది చూచి ముద్రణార్థము నా మనుమఁడు లోనగు కొందఱు పిల్లవాండ్రు సాపు వ్రాసిరి అ వ్రాతలలో నేకే దొషములు పడినవి కొన్ని కొన్ని స్థలములలో గణములు యతులు, ప్రాసములు, లోనగునవి తప్పినవియుం గలవు కన్నుచక్కగా గానరాని వాఁడనగుటచే నేను ప్రూఫులు చూచియు సరిచేయ లేక పోయితిని. కుచ పద్యము వ్రాయుటకును నాకు వ్యవకాశము దొరికినది కాదు" యీ బాధలు యీతి బాధలకు మించిన కృతుల బాధలు. అక్షయ సంవత్సరము (1926) నాటికి శ్రీకృష్ణ భారత రచన పూర్తియైనది వారికి యిరువది సంవత్సరములు పట్టినది. తమ సలువదయేట మొదలిడి అరువది అరవయేట పూర్తిచేసిరి.

పిరి భాషాంతరీకరణ మూలాను సారి అందుకే విమ అంధ్రవ్యాసులు అందులకే, కవిత్రయమువారి భారతమున కన్నను చాల పెద్దది, రెట్టింపు గ్రంథము శ్రీకృష్ణ భారతము. శాంతి పర్వాన్ని తిక్కన మూడువేల తొంబదినాలుగు పద్యగద్యలతో పూర్తి చేయగా, శ్రీపాదవారు మున్నూటయరువదిమూడధ్యాయ మూలాను సారంగా చేసి తిక్కనకు రెండు మూడింతలు చేసిరి. మూలములోని రచనాశైలి విధ్యాలు చెడకుండ, సరియైన తెలుగు పదములకై యత్నించి, అనన్య సామాన్యమై వైశద్యాన్ని ప్రదర్శించిరి.

ఒకటి రెండు వుదాహరణములు.

(మిగత 5 వ పేజీలో)

ఇటీవల అమెరికావారి "మెర్క్యురీ" క్షిపణిలో అంతరిక్షయాత్ర ప్రసరచ్చిన "హెయ్"అనే చింపాంజీని రోదసీ ప్రయాణ సమయంలో వేసుకొనే దుస్తులలో పై చిత్రంలో చూడవచ్చు. ఈ చింపాంజీ కల అరఆకాశంలో 155 మైళ్ళ ఎత్తువరకు వెళ్లి తిరిగివచ్చి అట్లాంటికి క్షిపణి ప్రయోగ కేంద్రంనుంచి 420 మైళ్లి దూరంలో పడింది. ప్రయోగం జరిగిన 3 గంటల తర్వాత ఆ అరను భద్రంగా తిరిగి స్వాధీన పరచుకోబడినది. 37 పౌనుల బరువుగల చింపాంజీ 18 నిమిషాల పాటు అంతరిక్ష యాత్ర చేసిన తర్వాతకూడా ఎటువంటి అనారోగ్యానికి గురికాలేదు.



"హోమ్" అనే చింపాంజీని అమెరికా వైమానిక శాఖ ఇటీవల అంతరిక్షంలోకి ప్రయోగించినప్పుడు పైచిత్రంలో ఆ చింపాంజీ కల అరను "రెడ్‌స్టోన్" అనే వాహక రాకెట్ శిఖరాన అమర్చుతున్న దృశ్యం.



భూగ్రహంనుంచి రైళ్ళలోనుంచి ప్రయోగించటానికి వీలుగా నిర్మించబడిన "మినట్ మాన్" మూడంచెల ఖండాంతరవేధిని పారిడాలోని కేప్ కానవెరాల్ ప్రయోగకేంద్రంలో గతమాసం ప్రయోగించినప్పుడు దృశ్యం ఈ రాకెట్ ఇప్పుడు ప్రయోగదశలో ఉన్నది 1962 మధ్యలో ఉపయోగానికి రాగలదని అమెరికా వైమానిక శాఖ అశిస్తున్నది.

# గ్రామీణ వృత్తులను నిర్మూలించే యంత్రాలపై అదుపు అవసరం

"చేనేత" అనగానే అదొక చిన్న పరిశ్రమ అనే అభిప్రాయం అందరిలో వుంది అది సరికాదు అదొక జాతీయ పరిశ్రమ దేశం మొత్తంలో 2 కోట్ల మంది ప్రజలు చేమగ్గాలపై జీవిస్తున్నారు. ఒక్క మన రాష్ట్రములో పని చేస్తున్న 5 లక్షల చేమగాలపైన 25 లక్షల మంది ప్రజలు బ్రతుకుతున్నారు చేనేతకు సంబంధించిన ఉప వృత్తులపై మరో లక్ష ప్రజలు బ్రతుకుతున్నారు మన జాతీయార్థిక జీవితములో చేనేత కంతటి ప్రాధాన్యత వున్నప్పటికి నిర్లక్ష్యం చేయబడుచున్నది.

చేనేతను మొదటి నుండి ఎదుర్కొంటున్న చిక్కు సమస్య కావలసిన నూలు కొరకు పెట్టుబడిదారులు సాగిస్తున్న మిల్లుపై ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడటం ఈ పరిస్థితిని అధిగమించుటకు ప్రభుత్వము తీసికొనదగు చర్యలు ఒకటి, రెండు వున్నాయి. ఒకటి: బట్టల మిలులు, మిల్లులకు వెలుపలనున్న పన్నారు మగ్గాలు ఉపయోగించుచున్న నూలపై సుంకమును విధించుట రెండు దేశంలో గల నూలు ఉత్పత్తి సాధనములను జాతీయం చేసి మిల్లులకు, చేమగ్గాలకు కావలసిన నూలును ఒకే దరకు అందచేయుట ఆ తర్వాత యీ రెండు పరిశ్రమలకు వలయు రంగులు, రసాయనములను ప్రభుత్వమే దిగుమతిచేసి, రెండు పరిశ్రమలకు ఒకే ధరకు అందించాలి

ఇక బట్టల విడుదల సందర్భములో మిలులు మొదటి నుంచి ప్రజలను మోసం చేస్తూనే వున్నాయి చేనేత బట్టలపై అబట్టలకుపయోగించిన నూలు నెంబరు సమోదు చేయబడుతుంది అన్నా నెం 20 రు. నెం 40 రు, నెం 60 రు. నెం [illegible] 100రు. నెం అని కానిమిల్లుబట్టలపై యిప్పటికి ఉపయోగించిన నూలు నెంబరు సమోదుచేయబడుటలేదు అ బట్టలను కోర్చు, మీడియం ఫైనూపర్ ఫైన్ రకాలుగా విభజించడం జరుగుచున్నది మిలు బట్టకు ఉపయోగించిన నూలు నెంబరును చెప్పక, ముతక, మధ్యమం, సన్నం, అతి సన్నం అని సమోదుచేయడంలో ఏన్న ప్రయోజనం మిల్లులకు బాగా తెలుసును అతి ముతకను ముతకగను, ముతకను మధ్యమంగను, మధ్యమంను సన్నంగను, సన్నమును అతి సన్నముగను ప్రజలకు అంటగటడమే మిల్లులు అవలంబిస్తున్న విధానంలోని అంతరార్థము. ఇప్పటికైనా ప్రభుత్వము ముందుకు వచ్చి మిల్లు బట్టలపై ఆ బట్టల ఉత్పత్తికి ఉపయోగించిన నూలు నెంబర్లను సమోదు చేయించవలెను. అంతటితో మిల్లులు పాగిస్తున్న మోసం బయటపడి పోతుంది.

మన ప్రభుత్వం అవలంబిస్తున్న కొన్ని పద్ధతుల ప్రకారం పని కలిగి వున్న ప్రజలకు పనిలేకుండగా పోతున్నది ప్రభుత్వం అవలంబించే పద్ధతి వలన కొంది మందికి క్రొత్తగా పనిలభిస్తున్నప్పటికి కాదనలేము.

## శ్రీ ప్రగడ కోటయ్య

కాని ప్రభుత్వ సహాయం కొరకు ఎదురు చూడక తమంతట తాముగా తమ పని వాటలను నిర్వహించుకొంటున్న లక్షలాది ప్రజలు నిరుద్యోగులగుచున్నారు. ఈ సత్యమును గుర్తించక ప్రభుత్వం ముందుకింత

(మిగతా 5 వ పేజీలో)

ఫోటోలను నిమిషానికి మూడు ఫోటోల చొప్పున అచ్చువేసే ఎలెక్ట్రానిక్ టెలిఫోటో ప్రింటర్.

# తపాలా పెట్టెలో వేసిన మరుక్షణంలోనే ఉత్తరాలబట్వాడా

క్షణాలో ఉత్తరాలను దేశమంతటా బట్వాడా చేసే "స్పీడ్‌మెయిలు" ఎలెక్ట్రానిక్ పద్ధతిని ప్రయోగ పూర్వకంగా అమెరికా తపాలా శాఖ ఇటీవలనే నెలకొల్పింది ఇటువంటి యంత్రాలు వాషింగ్టన్‌లో షికాగో, బాటిల్ క్రీక్ (మిషిగన్‌ల) మధ్య పని చేస్తాయి ఈ యంత్రాలు జాబులు పంపటంలో ఉపయోగించే మైక్రో-తరంగాలను వినియోగించుకొంటాయి. ఫాక్సిమిలీ రిప్రొడక్షన్ యంత్ర సహాయంతో ఈ మైక్రో తరంగ కంపనాలు మామూలు జాబులుగా మారతాయి "అమెరికన్ పోస్టలు విధానంలో ఇది మరొక మైలురాయి" అని అమెరికా మాజీ పోస్టుమాస్టరు జనరల్ అర్థర్ ఇ సమర్ ఫీల్డు దీన్ని శాసించారు.

ప్రథమ శ్రేణి జాబులను ఒకే రోజులో బట్వాడా చేయటానికి ఇరిగే క్రమంలో ఇదొక ముఖ్య ఘట్టం అని చెప్పారాయన.

"స్పీడ్ మెయిల్" విధానంలో ఎలెక్ట్రానిక్ రిప్రొడక్షన్ ట్రాన్స్‌మిషన్ వంటి క్రతువులు ఉన్నప్పటికి జాబులలోని సంగతులుమాత్రం ఇతరులకు తెలియవు ఈ ఉత్తరాలను చదివేది యంత్రాలే కాబట్టి మనుషులకు వాటిలోని సంగతులు తెలియటానికి అవకాశంలేదు జాబులలోని విషయాలను ఎలెక్ట్రానిక్ యంత్రంలో ఫాక్సిమిలీ తీసినవెంటనే, అసలు ఉత్తరాలను ఆ యంత్రమే కాల్చివేస్తుంది ఉత్తరం బట్వాడా చేయవలసిన చోట యీ ఫాక్సిమిలీ దానంతట అదే పీలుపడుతుంది అని శ్రీ సమర్ ఫీల్డ్ చెప్పాడు

"స్పీడుమెయిలు"ఉత్తరాలు ప్రాయలానికి పోస్టాఫీసులో ర్జిత ఫారాలను ఇస్తారు. యీ ఫారాల మీద ఉత్తరం బైపు చేయటమో, వ్రాయటమో ప్రింటు చేయటమో ముగించిన తర్వాత కవరులో పెడతారు. యీ కవర్లు రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఉపయోగించిన వి-మెయిల్ కవర్లలాగ ఉంటాయి

కవరు మడిచి అతికించిన తర్వాత పోస్టు చేస్తారు. సానిక పోస్టాఫీసులో వీటిని "స్పీడు మెయిలు" విభాగానికి పంపుతారు అక్కడ ఒక యంత్రం ఆ జాబుమీద కోడ్-గుర్తు వేస్తుంది తర్వాత ఆ జాబు ఎలెక్ట్రానిక్ యంత్రంలోనికి పంపిస్తారు తర్వాత ఆ యంత్రం చిరునామా ప్రింటు తీసే యంత్రానికి పంపుతుంది

ఇట్లా ఒక యంత్రం నుంచి మరో యంత్రానికి పోతూ ఉంటే వీలు చేసిన కవర్లు కత్తిరించ బడతాయి తర్వాత ఒక యంత్రం జాబు "చదివి" మైక్రో తరంగ విధానం ద్వారా ఆ జాబు చేరవలసిన పోస్టాఫీసుకు ప్రసారం చేస్తుంది అక్కడ ఆజాబు మళ్ళీ మామూలుగా ప్రింటు అవుతుంది దానంతట అదే మడత పడుతుంది దానంతట అదే అతికించ బడుతుంది తర్వాత చిరునామా దారుకు బట్వాడా చేయబడుతుంది

ఈవిధానంలో వాషింగ్టన్‌జాబులు పంపే యంత్రాలు నాలుగు, అందుకునే యంత్రాలు నాలుగు ఉన్నాయి షికాగోలో మూడు యంత్రాలు ఉన్నాయి బ్యాటిల్ క్రీక్ ఒకటున్నది

ఒక్కొక్క యంత్రం నాలుగు సెకండ్లలో ఒక్క జాబు పని పూర్తి చేస్తుంది వాషింగ్టన్‌లోనియంత్రాలు మాత్రం సెకండుకు ఒక జాబు లెక్కను పని చేస్తాయి "స్పీడ్ మెయిల్" విధానాన్ని దేశ వ్యాప్తం చేయవలసిందిగా అమెరికా పోస్టల్ వీలవుతుంది.

ఇంజనీర్లు సూచించారు జనాభా ఎక్కువగా ఉన్న ముఖ్యప్రాంతాలు కలిసి వచ్చే విధంగా 70 పెద పోస్టాఫీసుల్లో యీ కేంద్రాలను నెలకొల్పాలని వారు సూచించారు.

అనేక సంవత్సరాలుగా పరిశ్రమల్లో వ్యాపార సంస్థలతో ఉపయోగిస్తున్న ఫాక్సిమిలీ విధానం అధారంగా ఈ కొత్త పోస్టల్ ఫాక్సిమిలీ పద్ధతి రూపొందించటం జరిగింది. అయితే యీ రెంటికి రెండు విషయాలలో వ్యత్యాసమున్నది. ఫోటోలను ప్రసారం చేసే తంతి వార్తల విధానం కంటే ఈ కొత్త విధానం నూరునుంచి నాలుగు వందల రెట్లు వేగంగా పని చేయగలదు. ప్రసారం చేసే విషయాలు బయట పడకుండా వాటి రహస్యాన్ని కాపాడటానికి ఈ విధానంలో అదనపు ఏర్పాట్లు ఉన్నవి.

అంతే కాకుండా అతి సంక్లిష్టమైన డ్రాయింగులు బోర్డులు, బ్లూప్రింటుల వంటి వాటిని సైతం విపరంగా ప్రసారం చేసి ఏర్పాటు కూడా ఈ కొత్త యంత్రంలో ఉన్నవి. ఈ యంత్రం జాబును యదాతథంగా నకలు తీయగలదు కాబట్టి ట్రాన్స్‌మిషన్‌లో తప్పులు పడే అవకాశమే ఉండదు.

ప్రస్తుతం కొనసాగుతున్న పత్రికలకు ఎలాంటి ఆటంకాలు రాక పోతే రెండు, మూడు సంవత్సరాలలోనే ఈ విధానాన్ని దేశమంతటా అమలు జరుపుకోవచ్చును

ఒక్కొక్క జాబు పంపటానికి ఎంత ఖర్చయ్యేది ఇంకా అంచనా వేయలేదు ఈ ప్రయోగం పూర్తయిన పిమ్మటనే ఒక్కొక్క జాబు అయ్యే ఖర్చు నిర్ణయించటం వీలవుతుంది.

## పంచాంగం
### ఆదివారం
### 19 మార్చి, 1961

శ్రీ ప్లవనామ సం॥ చైత్ర శుద్ధ తదియ సాయంత్రం 6 7 వరకు అశ్వని రాత్రి 9.36 వరకు వర్జ్యం సాయంత్రం 5.43 మొదలు 7.12 వరకు.

వ్యాపారస్తులకు:- మార్కెట్టుబంధు రైతులకు:- అన్నివిధములైన వ్యవసాయపు పనులకు శుభప్రదం నాట్లకు, ధాన్యాలుకొనుటకు, పశువులను కొనుటకు మంచిది

మంచి చెడలు:- ప్రయాణాలకు, వృత్తివ్యాపారాలకు, సిరాస్తి లావాదేవీలకు వ్రాత కోతలకు శుభకార్యాలకు, దేవతాకార్యాలకు, పెద్దలను కలుసుకొనుటకు మంచిది నూతన పరిచయాలకు, స్పెక్యులేషన్‌కు, డబ్బుఇచ్చిపుచ్చుకొనుటకు మంచిది కాదు.

అదృష్ట సంఖ్యలు:- 1.0.6


# ఆంధ్రభూమి

ఆదివారం 19 మార్చి 1961


## కామన్వెల్తునుంచి దక్షిణాఫ్రికా నిర్గమనం

దక్షిణ ఆఫ్రికా కామన్వెల్తు నుంచి వైతొలగడానికే నిశ్చయించుకున్నది. కామన్వెల్తు సభ్యత్వం కొరకు పెట్టుకున్న దరఖాస్తును ప్రధాన మంత్రి డాక్టర్ వెర్‌వోర్డ్ ఉపసంహరించుకున్నారు. రిపబ్లిక్‌గా దక్షిణ ఆఫ్రికాఆవతరించినతరాత కూడా ఆ దేశం కామన్వెల్తులో వుండడానికి అవకాశం కల్పించాలని బ్రిటిష్‌ప్రధాన మంత్రి ఎంత ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విచక్షణ విధానాలను నిరసిస్తూనే రిపబ్లిక్‌గా ఏర్పడిన తరువాత కూడా ఆ దేశానికి కామన్వెల్తు సభ్యత్వం లభించేటట్లు చేయాలని బ్రిటిష్ ప్రధాన [illegible] జాతి విచక్షణ విధానాలను తీవ్రంగా విమర్శించారు. దక్షిణ ఆఫ్రికా ప్రధాన మంత్రి కామన్వెల్తు సభ్యత్వాన్ని పొందినప్పటికీ. ఈవిమర్శ నుంచి విముక్తి వుండదని గ్రహించారు. ఇతరదేశాల సానుభూతి గాని, సద్భావంగా. వుండదని గ్రహించారు. వారికై వారు కామన్వెల్తు సభ్యత్వం అభ్యర్థనను ఉపసంహరించుకున్నారు. ఈ పరిణామం ఎవరికీ అంత తృప్తికరంగా వుండదు. లేదు కూడా. అయితే ఇతర ప్రధాన మంత్రులు దక్షిణ ఆఫ్రికాకు రిపబ్లిక్ ప్రతిపత్తిని పొందినా తరువాత కూడా, కామన్వెల్తులో సభ్యత్వాన్ని ఇచ్చే పక్షంలో ఐక్యరాజ్య సమితిలో ఈ జాతి విచక్షణ విధానం చర్చకు వచ్చినపుడు కఠినమైనచర్యలను తీసుకోవాలని సూచించే హక్కులను కోల్పోతవి.

బహుకాలం కామన్వెల్తులో వుండి, దక్షిణ ఆఫ్రికా ఆ సంస్థ నుంచి వైదొలగడం ఇతర దేశాలకు కొంత బాధాకరంగానే వుంటుంది. కామన్వెల్తు బలహీన పడక పోయినా, కామన్వెల్తులోని కొన్ని దేశాలకు ముఖ్యంగా బ్రిటన్ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లకు ఈ పరిణామం కొంత ఆందోళనకరంగా వుంటుంది. అయితే బర్మా [illegible] కాలం బ్రిటన్ అధికారంగా వుండి, శతాబ్దం [illegible] సామ్రాజ్యాంతర్భాగంగా వుంటూ, సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొందిన తరువాత కామన్వెల్తులో చేరలేదు. ఇప్పుడు దక్షిణ ఆఫ్రికా కామన్వెల్తు నుంచి వైదొలగ నందువల్ల ఆ సంస్థకు పెద్దనష్టం ఏమీ ఏర్పడదు. కాగా ఇక నుంచి కామన్వెల్తు దేశాల మధ్య సఖ్యత, సామరస్యం పెంపొంద గలదు. కామన్వెల్తులోని ఇతర శ్వేత దేశాలకూ ఆసియా, ఆఫ్రికా దేశాలకూ మధ్య సన్నిహిత సంబంధాలు వృద్ధి పొందుతవి.

కామన్వెల్తు ప్రతిష్ఠ పెరిగింది, జాతి విచక్షణ విధానాలకు కట్టుబడివున్న దక్షిణ ఆఫ్రికా వైదొలగడం వల్ల డా॥ వెర్‌వోర్డ్ నిర్ణయాన్ని దక్షిణ ఆఫ్రికాలోని ప్రభుత్వపక్షం సమర్థించినా దక్షిణ ఆఫ్రికాలోని శ్వేత జాతి పౌరులు ఎంతవరకు అంగీకరిస్తారోచెప్పడంకష్టం. కామన్వెల్తునుంచి వైదొలగడమనేది వీరికి చాలా ప్రధానమైన సమస్య. దక్షిణ ఆఫ్రికా నైతికంగా ఎంతో బలహీనపడింది. ప్రధాన మంత్రి డాక్టర్ వెర్‌వోర్డ్ నిర్ణయాన్ని దక్షిణ ఆఫ్రికా ప్రజలు హర్షించని పక్షంలో వారి ప్రభుత్వ రాజీనామా ఇచ్చి పార్లమెంటుకు ఎన్నికలను జరపవలసి వుంటుంది. డాక్టర్ వెర్‌వోర్డ్ నిర్ణయం కామన్వెల్తుకు కొంత ఆందోళనను కల్గించినా, దక్షిణ ఆఫ్రికాలో కలవరానికి కారణం కావచ్చును.

—:(o):—

## చైనా ప్రమాదం

వేసవి సమీపిస్తున్నకొద్దీ [illegible] బ్రిటిష్ ప్రధాన [illegible]

[illegible] ప్రదర్శిత మవుతూ

## సుప్రీం

[illegible] మూడుమాసాలుగా జరుగుతూవున్నట్లు క్రిందటివారం వెల్లడి అయింది. టిబెట్‌లోని బౌద్ధ ఆరామాలన్నీ సైనికస్థావరాలుగా మారిపోయినవి.

రంగూన్ చర్చలు విఫలమైన తర్వాత సిక్కిం, భూటాన్‌ప్రభుత్వాలు సంప్రతింపులకు సమ్మతించకపోవటంవల్ల పెకింగ్ ప్రభుత్వం భారతసరిహద్దుదేశాల పట్ల కొత్తవిధానాన్ని అనుసరించడం సహజం. రంగూన్ సంప్రదింపులలోనే చైనా అంతర్యం స్పష్టమైంది. సిక్కిం, భూటాన్‌లనే గాక భారతదేశంలోని మరికొంత భూభాగాన్నికూడా ఆక్రమించాలని చైనా భారత సరిహద్దులపై దురాక్రమణను ప్రారంభించింది. చైనా జనాభా పెరిగిపోతున్నప్పటికి; పెరిగిన జనాభాకు చైనా విస్తీర్ణం చాలక యీ దురాక్రమణను ప్రారంభించిందని భావించడానికి వీల్లేదు

చైనాలో క్రిందటి సంవత్సరం వ్యవసాయోత్పత్తులు తగ్గినవి. దేశంలో ఆహార పదార్థాల కొరత ఏర్పడింది. దేశంలో పరిస్థితులు క్రమంగా విషమిస్తున్నవి. దేశంలోని ఈ క్షామపరిస్థితుల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికీ పెకింగ్ ప్రభుత్వం యీ దురాక్రమణను ప్రారంభించి యుండవచ్చునని భావించడం కూడా సమంజసం కాదు. చైనా కమ్యూనిస్టు నాయకుడు మావ్‌సెటుంగ్‌కు స్టాలిన్ విధానాల్లోనూ, సిద్ధాంతాల్లోనూ అచంచలమైన విశ్వాసం వుంది. స్టాలిన్ జీవించి యుండగా రష్యా, కమ్యూనిస్టు చైనా సంబంధాలు ఇప్పటికంటే మెరుగ్గా వుండేవి. మావ్‌సెటుంగ్ స్టాలిన్ నాయకత్వాన్ని అంగీకరించక పోయినా స్టాలిన్‌తో సహకరించి సీవయ లక్ష్య సాధనకు రష్యాసహాయాన్ని పొందుతూ వచ్చారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో స్టాలిన్ బాల్టిక్ రాజ్యాలను ఆక్రమించినట్లే

చైనాఇప్పుడుచైనా-భారత సరిహద్దులనుఅనుకొనివున్న రాజ్యాలను క్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నది. సిక్కిం, భూటాన్, నేపాల్ దేశాల ఆక్రమణ సుకరం కాగలందులకు ముందు భారత భూభాగాన్ని ఆక్రమించింది. ఈ దురాక్రమణపై సంప్రతింపులు జరుపుతూ నే సిక్కిం, భూటాన్‌ల ఆక్రమణకు, మరి కొంత భారత భూభాగాన్ని ఆక్రమించడానికి సన్నాహాలు చేస్తూ వున్నది.

చైనా సిక్కిం భూటాన్‌లపై దురాక్రమణ జరుపుతూ వుండగా భారతదేశం ఉపేక్షించి వుండజాలదు. సిక్కిం, భూటాన్‌ల రక్షణ బాధ్యత భారతదేశానిదే. చైనా ఈ దేశాలపై జరిపే దురాక్రమణను భారతదేశం ప్రతిఘటించక తప్పదు. చైనా భారతదేశంతోయుద్ధ ప్రారంభించే పక్షంలో, భారతదేశం ప్రస్తుతం ఏ దేశాలతోను ప్రత్యేక రక్షణ ఒప్పందాలను కుదుర్చుకొని వుండకపోయినా, అ [illegible] యుద్ధం ప్రపంచ యుద్ధంగా పరిణమించక తప్పదు. భారతదేశం ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండాలి. సరిహద్దులో పరిస్థితులు అత్యంత ప్రమాదభరితంగా వుంటున్న సమయంలో భారతదేశం కాంగోకు ఒక సైనిక పటాలాన్ని పంపడం ఎంతవరకు వివేకవంతమో ప్రభుత్వం ఆలోచింపవలసి వున్నది.

# సంవత్సరాలు వెళ్ళిపోతున్నవి మనం ఎక్కడ వున్నాం?

శ్రీ ఆవుల సాంబశివరావు

కార్వారికూడా వెళ్ళిపోయినది. ఒక్క కార్వారినామ సంవత్సరమే కాదు ఆంధ్రప్రదేశం ఏర్పడి నాలుగేండ్లు గడచిపోయినది. ఆంధ్ర రాష్ట్రం వచ్చి మగింకొక మూడేండ్లయినది ఈ ఏడేండ్లకు తెలుగు వాళ్ళం ఏమి సాధించినట్లు?

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వుంటే తెలుగు దేశం బాగుపడటం లేదని భయపడ్డాం తెలుగు నదులకు ఆనకట్టలు పడవని బాధపడ్డాం తెలుగు నాడులో పరిశ్రమలు పెరగవని సంశయించాం తెలుగు గ్రామాలకు విద్యుచ్ఛక్తి ప్రసరించదని తలచాం తెలుగుదేశంలో సౌకర్యాలు విస్తరించవని తెలుగువారి విశిష్టత, నాగరికత వికసించదని భీతిగొన్నాం ఢిల్లీలోను, దేశంలోను తెలుగువారికి మర్యాద ఉండదని, గౌరవం రాదని ఆతురత పొందాం. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం తెచ్చుకుని ఏమి విజయం సంపాదించాం?

ప్రత్యేక రాష్ట్రం కావాలని నలభై ఏండ్లు, ఉద్యమం నడిపాం. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్యమానికి నాయకుల మయినాము. ఆందోళన చేశాం పొట్టి శ్రీరాములు అల్మోర్పణం చేశాడు దానిని పురస్కరించుకుని ఆంధ్రావని అంతా పెల్లుబికింది. ప్రత్యేక రాష్ట్రం కోరింది ప్రధాన మంత్రి కదిలాడు భారత ప్రభుత్వం దీవించింది. ఆంధ్ర రాష్ట్రం వచ్చింది ఆంధ్ర రాష్ట్ర గమనంతో, భారత చరిత్రలో నే నూతన అధ్యాయం ఏర్పడింది స్వదేశ సంస్థానాల రద్దుతో, నూతన రూపందాల్చిన భారతచిత్రం, భాషా ప్రయుక్త రాష్ట్రాలతో, మరొకసారి రూపంమారవలసివచ్చినది ఇంతగట్టి గాగచ్చపోదకదిల్చాం. రాష్ట్రంసాధించాం. ఇంతటి ఘనవిజయంసాధించి, మనం పొందిన మేలేమిటి?

మొదట ఏర్పడిన ఆంధ్రరాష్ట్రం తెలుగు గడ్డలో ఒకభాగమేమాత్రమే ఆ భాగంలో మనము తృప్తిపడలేదు విశాలాంధ్ర ఆశించాము. దానికొరకు ప్రయత్నించాము తిరిగి జయం పొందాము పూర్వపు హైదరాబాదును విభజించారు అందులోని తెలుగు భాగాన్ని, ఆంధ్రరాష్ట్రపు తెలుగు భాగాలన్ని కలిపారు ఆంధ్ర ప్రదేశం ఏర్పడింది. అయితే యీ విశాలాంధ్రాన్నిఏర్పరచుకుని,మనం [illegible]

[illegible] ప్రదేశంలోపంఆందోళనచేస్తూ,దానిని సంపాదించడానికి, కొన్ని ప్రదేశాలను పోగొట్టుకున్నాం. మద్రాసును వదులుకున్నాం. మద్రాసు రాష్ట్రానికి కామధేనువుగావున్న మద్రాసు నగరాన్ని దాని రాబడిని, దాని నిరసంపదలను, వాటిలో మనభాగాన్ని వదిలిపెట్టవలసి త్యాగంచేస్తేతప్ప మనకు ప్రత్యేకరాష్ట్రం రాలేదు ఆ త్యాగం చేశాము అలాగే బళ్ళారి వదులుకున్నాము బరంపురం వదులుకున్నాము. మెనూరులోని, తెలుగు ప్రాంతం కోలారుకు తిలోదకాలు యిచ్చాము. మధ్యప్రదేశంలోని [illegible] తెలుగు వారికూడా వెళ్ళిపోయినది. ఒక్క [illegible]

[illegible] చాందాం మొదలైన తెలుగు ప్రాంతాలకు హక్కు వదులుకున్నాం.

ఇన్నివదులుకుని,ఇంతత్యాగంచేసి ఆంధ్రప్రదేశంసంపాదించుకున్నాం అయితే మనకు వనగూరినా. మేలేమిటి? ఇంకచేసిన పిమ్మట మనకు ఒరిగినదేమిటి? మనము పొందినదేమిటి? అవును, కొంతమందికి మంత్రి ఉద్యోగాలు వచ్చినయి. కొద్దిమందికి జడ్జీల ఉద్యోగాలు వచ్చినాయి మరి కొద్ది మందికి మరికొన్ని పెద్ద ఉద్యోగాలు వచ్చినాయి ఆ మాట నిజమే ఉద్యోగాలు అవునరమే అయితే దానికి ఆశించేనా, యీ భగీరథ ప్రయత్నమంతా జరిగినది?

లాభ, నష్టాలు బేరీజులు వేస్తే, దురదృష్ట వశాత్తు, అంతకుమించి ఉపయోగాలు కనుపించడం లేదు.

ఢిల్లీలో, కేంద్ర ప్రభుత్వంలో, తెలుగువారి గౌరవం ఏమైనా పెరిగిందో? వారి మాటకు విలువ పెరిగిందో, వారి కోరికలకు మన్నన హెచ్చిందా! అవునని ఎవరనగలరు? 'అధమస్తకుని భార్య వాడకట్టుకంతటకు వదినే' అన్న సామెతగావుంది కేంద్రంలో తెలుగు పరిస్థితి మంత్రివర్గంలో తెలుగు మంత్రిలేడు ఒక స్టేటు మినిస్టరు, ఇద్దరు ముగ్గురు ఉపమంత్రులు మాత్రమున్నారు. కేంద్ర మంత్రాలయంలో తెలుగువారు ఎంతమంది? ముగితా భాషా ప్రాంతం వారితో పోల్చిచూస్తే తెలుగువారు ఎన్నో వంతు? ఉద్యోగాలసంగతి [illegible] ఆంధ్రప్రదేశానికి కూడా అంధ్రేతరులు రావలసిందే కదా!

ఉద్యోగాల మాట అటుంచి, నిర్మాణాత్మకమైన కృషిలో, కేంద్రం నుండి ఆంధ్రప్రదేశం తెచ్చుకున్న ఉపయోగాలు ఆలోచిద్దాం ఇది పరిశ్రమల యుగం కదా! పరిశ్రమల పెరుగుదల మీదనే కదా దేశ భవిష్యత్తు యావత్తు ఆధారపడివున్నదని విశ్వసిస్తున్నాము ఆ విశ్వాసంతోనే, దేశం నలుమూలలా పరిశ్రమలు నెలకొల్పుతున్నది భారత ప్రభుత్వం ఇన్నేళ్ళుగాగను, తెలుగు దేశానికి వచ్చిన పరిశ్రమలు ఏమిటి? కేంద్రం ఆంధ్ర ప్రాంతంలో నెలకొల్పిన పరిశ్రమ ఇంతవరకు ఒక్కటికూడా లేదు దీని ఫలితమేమిటి? శాశ్వతంగా, భారత భూమిలో వెనుకబడ్డ జాతులకు చెందిన వారుగా, తెలుగువారు నిలిచిపోవలసినదే కదా!

పోనీ వ్యవసాయ కేంద్రంలోనైనా ముందంజవేశామా అంటే అదీ లేదు నూరేళ్ళనాడు కాటన్ దొర కటిన కృష్ణా, గోదావరి నదుల ఆనకట్టలే యీనాటికీ తెలుగువారికి, వారి పాడి పంటలకు ఆధారాలు. మొదలుబెట్టిన ఒక్క ఆనకట్ట, నాగార్జునసాగరం కూడా తాపేలు నడకలతో పైకివస్తున్నది కావలసిన ధన సహాయం రావటంలేదు చాలిన ఆర్థిక స్థోమతు లేక, దాని పని కుంటువడుతున్నది

ఇది ఇలాఉండగా, మూలిగేనక్క మీద తాటికాయ పడ్డట్టుగా, పదే జలాల తగువు వచ్చిపడ్డది. 1951వ సంవత్సరంలో చేసుకున్న ఏర్పాటు అది. ఏర్పాటే కాదు. ఒడంబడిక అయితేనేమి? తెలుగువారి చాతగాని తనాన్ని చూచి, వారి అంతఃకలహాలు చూచి వారి మాటకు కేంద్రంలో మన్ననలేని రహస్యాన్ని గ్రహించి మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు తగవు లేవినవి. అంగీకారంతో చేసుకున్న 1951 ఒడంబడికను కాదన్నవి. నోరు గలవానిది రాజ్యం. బలవంతుడి తప్ప బలవరదని, మన కేంద్ర ప్రభుత్వం ఒడంబడికలను అవలంబిస్తాం, రాజీచేస్తానని చెబుతున్నది. ఢిల్లీలో వున్న కొంతమంది ఆంధ్ర నాయకులు—ఆంధ్రలోని అంతఃకలహాలను పురస్కరించుకొనో, మరేమి దుర్దృష్టమో కాని—వారు కూడా శల్యసారథ్యం చేశారు రాజీ సంప్రదింపులు అవసరమని సలహా జెప్పారు రాజీఅంటే ఏమిటి? ఉన్నది కొంత వదులుకోమనేకదా! 1951 లో జరిగిన ఒడంబడిక, 1961 లో మార్చడానికి వీ యితే 1971లో తిరిగిదానిని ఎందుకు మార్చకూడదు తెలుగువారు చేతకాని వారయితే ఆ దౌర్బాగ్యపు పని జరుగుతూనే వుంటుంది. తెలుగువారు ఎంత చేతగానివారు కాకపోతే, క్రొత్త ఒడంబడిక కుదిరేవరకు, నాగార్జునసాగరం నిర్మాణానికి ధనం ఇవ్వవద్దని, కేంద్రాన్ని మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు కోరుతవి?

కేంద్ర సహకారం సవతి తల్లి చూపుగా వున్నప్పటికి, పోనీ, మన రాష్ట్ర ప్రభుత్వమైనా పరిస్థితులు చక్కదిద్దుకుంటున్నదా? అదీ కనుపించటంలేదు క్రొత్త పరిశ్రమలు లేవు క్రొత్త సంస్థలు లేవు క్రొత్త వ్యవస్థలు లేవు కడుతున్న నాగార్జునసాగరం. పెండ్లి నడకలతోకదులుతూవుంటే, కట్టిన కడెం ఆనకట్ట బ్రద్దలై ఊరుకుంది నూతన విద్యుచ్ఛక్తి కేంద్రాలు లేవు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఆరంభించిన మచ్‌కుండు కేంద్రం నుండి వచ్చే విద్యుచ్ఛక్తినే ఇప్పుడు మెల, మెల్లగా గ్రామాలకు పంచిపెడుతున్నారు. రాష్ట్రం వచ్చినందుకు, పట్టుబట్టి, రాజధానీ నగరమగు కర్నూలులో కొన్నికోట్లు ఖర్చుపెట్టారు ఆఖర్చులో కర్నూలు నగరవాసులకైనా కొంతైనా ఉపయోగించినదా? సందేహాస్పదమే కావాలని కేసి కాలువమీద మితిమీరిన ధనాన్ని వ్యయంచేసింది రాష్ట్ర ప్రభుత్వం. దానిమీద కమిటి రిపోర్టు చదివితే కనుపిస్తుంది ఆ కాలువ చోద్యందానిమీదజరిగినదుర్వ్యయం.

రాష్ట్రం సంపాదించి, సాంస్కృతికంగా తెలుగువారు ముందుకు పోయినది ఏమీలేదు ఇంకా సుగమ సంగీతం మీదనే, ఏకాంకనాటికా ప్రదర్శనం మీదనే, చిన్నకథా రచన మీదనే వుంది తెలుగు వారి మోజు. శాస్త్రీయ, సాంకేతిక విషయాలలో చిట్టచివర, ఎక్కడనో వెనుకనే వున్నాము

ఇక రాచకీయాలలో అధోగతిని అగాధాన్ని అందుకున్నాం మరీ ఏడాదినుండీ ఆంధ్రలో జరిగిన అల్లకలోలం తెలుగువారంతా సిగ్గుపడవలసిన విషయం పెండ్లి యింటి వద్ద. గ్రామ సింహాలు పోట్లాడేటట్లు జరిగినది ఆ తగవు బయట తెలుగు దేశపు సమస్యలు అధ్వాన్నమవుతూవుంటే, పరిశ్రమలన్నీ యితర రాష్ట్రాలకు తరలి పోతూవుంటే, నదీ జలాలకు రులకు ఇతరులు హక్కులు సంపాదించుకుంటూవుంటే రాష్ట్రం పురోగమించవలసిన సమయం శరవేగంతో దూసుకుపోతూవుంటే, తెలుగు నాయకులు అధికారం కొరకై అంతఃకలహాలలోపడి, మునిగిపోయారు వారి అధికారం తప్ప ఆంధ్ర దేశపుగతి వారికి పట్టలేదు రోము దహనమవుతూవుంటే, ఫిడేలువాయించుకున్ననీరోనకవర్తిని మరిపించారు మన నాయకులు.

ఇంత తాపీగా పోరాడుకున్న నాయకులు కార్వారి సంవత్సరంకూడా గతించిపోవటం చూచారు. నూతన సంవత్సరంలోనే తిరిగి ఎన్నికలని గమనించారు. ఎన్నికల ద్వారానేకదా తిరిగి పెత్తనంలోకి వచ్చేది. ఎన్నికల కొరకని ఒకఒడంబడికచేసుకున్నారు.

ఆ ఒడంబడిక ఎటువంటిది వారిలోవారి తగవులుతీర్చుకోడానికి ప్రజాధనం వినియోగించి, మరి నలుగురు మంత్రులను నియమిస్తారట క్రొత్తగా నలుగురు మంత్రులను నియామకం చేస్తే, లోగడ చేసిన దుండగాలన్నీ మరచిపోతారట. ఇది మనము గమనించాలి. గర్హించాలి. దినికి తోడు మంత్రిమండలిని, నియమించేహక్కు ముఖ్యమంత్రిదై వుండగా, యీఒడంబడిక ప్రకారం కొంతమంది మంత్రులను నియమించే హక్కు ముఖ్యమంత్రి కాని వారి కివ్వబడినదని వార్తా పత్రికల బోగట్టా ఇదే వాస్తవమైతే, ఇది శాస్త్రవిరుద్ధం చట్టవిరుద్ధం. పార్టీ స్వలాభాల కొరకై వ్యక్తి లాభాలకొరకై రాజ్యాంగసిద్ధాంతాన్ని వమ్ముచేయటం సహించకూడనివని.

ఈ ఏడాదిలోజరిగే ఎన్నికలకొరకే యీ ఒడంబడిక కుదిరినదని నున్నట్టమే. లేకపోతే యీ అంతర్యుద్ధం కురు క్షేత్రంగా పరిణమించేది. ఎన్నికల కొరకై జరిగిన ఒడంబడిక, ఎన్నికలు కాగానే అంతరించదని విశ్వాసమేమిటి?

అలా జరగకుండా చేయవలసిన బాధ్యత తెలుగు ప్రజాబిప్రాయం మీద వున్నది. తరుగులేని మెజారిటిని ఏ పక్షంవారికి యిచ్చినప్పటికీ యీ విషాద గాథ పునారావృతమవుతుంది అధికారంలో వున్నవారిని అదుపాజ్ఞలలో పెట్టుకునేశక్తి తెలుగువారికి లేకపోవటంచేతనే నేటి దుస్థితి ఏర్పడ్డది. అంతఃకలహాలు పెరిగినవి తెలుగు తేజస్సు సన్నగిల్లినది.

కార్వారిలో జరిగిన విషాదచరిత్రను బట్టయినా, ఆంధ్రప్రజలు అప్రమత్తులై వుండాలి. తీవ్రమైన ప్రజాబిప్రాయాన్ని పెంపొందించాలి. రాబోయే ఎన్నికలలో, పదవులకై తగవులాడే రాజకీయ వర్గాలకు గుణపాఠం నేర్పాలి.

# ఆదాయాన్ని మించిన పన్నులు

ఆర్జితాదాయం దానితోపాటుపన్ను చెల్లించే శక్తి పెరిగినప్పుడుఇటువంటి ఆదాయాలపై ఇచ్చే పన్నుల సౌకర్యాలను క్రమంగా తగ్గించడం సబబే కాగలదన్న సూత్రాన్ని ఆర్థికమంత్రి కొత్త బడ్జెట్‌లో అవలంబించారు. లక్షకు పైబడిన ఆర్జితా దాయాలపై సర్ ఛార్జిని గ శాతం నుంచి 10 శాతం వరకు పెంచినప్పుడు ఆర్థిక మంత్రి ఇదే సూత్రాన్ని పాటించారు. స్వార్జితంకాని ఆదాయాలపై సర్ ఛార్జి [illegible] 15 శాతం ఉన్నది

ఆర్జితాదాయాలపైసర్ ఛార్జి విధించడంలో సౌకర్యాలు కల్గించాలన్న వాదం, అటువంటి ఆదాయాలుచాలా ఎక్కువ మొత్తాలుగా ఉన్నప్పుడు బలహీన పడుతుందని అంగీకరించక తప్పదు ఆర్జితాదాయం వ్యక్తికష్టించి చేసిన కృషి ఫలితంగా రావడం, ఆ వ్యక్తి అర్జనశక్తి పైఅవినాభావంగా ఆధారపడి ఉండడం వంటి కారణాల వల్ల చాలా సున్నితంగా ఉండి, స్థిరమైనది కానందువల్లనే అటువంటి ఆదాయంపై పన్నులవిధింపులో సౌకర్యాలు అవసరం కాగలవు ఆదాయాలలోఅసిరత్వం అన్నది ఎక్కువగా ఉండదు యజమాని ఆరోగ్యం, వయస్సు మొదలైన వాటితో సంబంధం లేకుండా ఈ ఆదాయం వస్తూనే ఉంటుంది. అంతేకాక యజమాని మరణించినా ఈ ఆదాయానికి భంగం ఉండదు వృద్ధాప్యం, అనారోగ్యం, ప్రమాదం, నిరుద్యోగం వంటి ఆకస్మిక ప్రమాదాలను తట్టుకొనడానికి ఆర్జితాదాయం గల వ్యక్తి తగు, ఏర్పాటను చేసుకొనవసికి ఉంటుంది. అయితే వ్యక్తి ఆలర్జి పరిస్థితికి తగిన బాధ్యత ఏర్పడినప్పుడు ఈ అత్యవసర పరిస్థితులపై ఏర్పాట్లు చేసుకొనవలసిన అవసరం తగ్గుతుంది.

ఆర్జితాదాయాలపై పన్ను సౌకర్యాలను సమర్థించడానికి మరోవాదం కూడా ఉంది. యంత్రాలుకాని, మరే చైనా ఆసికి కాని తరుగుదల నిధి ఎటువంటిదో ఇదికూడా అటువంటిదే నన్నది ఈ వాదం ఉదహరణగా ఏక యంత్రాన్ని తీసుకుంటే అది పనిచేసే కాలంకూడా నిర్దిష్టంగా పరిమితంగా ఉంటుంది. ఈ యంత్రం బాగా అరిగిపోయినప్పుడు కొత్త యంత్రాన్ని కొనడానికిగాను ఈ యంత్రం సాలీనా సంపాదించే ఆదాయంలో కొంత భాగాన్ని తరుగుదల నిధిక్రింద కేటాయించవలసి ఉంటుంది. మొత్తం ఆదాయంనుంచి ఈ తరుగుదల నిధిని మినహాయించి పన్నులు విధించవలసిన మొత్తాన్ని లెక్కకడతారు ఈ తరుగుదల నిధి ఆదాయంకాదు దీనిపై ఆదాయం విధించే అవకాశంలేదు,

యంత్రాల విషయంలో అనుసరిస్తున్న ఈ విధానాన్ని వ్యక్తుల విషయం వచ్చినప్పుడుకూడా అవలంబించాలి.

అయితే ఆర్జించే వ్యక్తికి బదులుగా మరొకవ్యక్తిని సమకూర్చుకొనడంఅన్న ప్రశ్న యంత్రాలవిషయంలో వలె వ్యక్తుల విషయంలో ఉత్పన్నం కాదు యంత్రాల విషయంలో నిర్జీవ వస్తువులు అన్నది ఆ యంత్రం ఉత్పత్తిని మానివెయ్యగానే తప్పిపోతుంది. కాని వ్యక్తుల విషయం అలా ఉండదు. వ్యక్తి అర్జనాశక్తి పడిపోయాక కూడా కొంతకాలంపాటు అతనికి అవసరాలు ఉంటాయి వ్యక్తి అర్జనకు సంబంధించిన వివిధ సమస్యలను పరిశీలించిన మీదట ఆర్జితాదాయాలపై పన్నును తక్కువగా విధించాలన్న నిర్ణయమే వస్తుంది. వ్యక్తి అర్జనశక్తి తగ్గిపోయాక కూడా ఆరిక భద్రతతో జీవించగల పరిస్థితిని సృష్టించుకొనడానికి తగు ఏర్పాటు చేసుకొనడం మామూలు ఆదాయాలవారికి ముఖ్యమైనా, అదే [illegible] ఆదాయాల వారికి అంత ప్రధాన సమస్యకాదు.

## సంపద పన్ను

మన దేశం పన్నుల వ్యవస్థలో మిగిలిన దేశాలలో వలె కాక ఒక విశిష్టత ఉన్నది. ఆదాయపు పన్నే కాక సంపద పన్నుకూడా అమలులో ఉంది ఆదాయం వచ్చే అస్థికలిగిన వ్యక్తిఆదాయపుపన్నునుమాత్రమేకాక ఆ ఆదాయానికి మూలమైన ఆస్తిపై కూడా పన్నుచెల్లించవలసిఉంటుంది ఆరితంకాని ఆదాయాలపై ఎక్కువ పన్నులు, వాటికితోడు సంపద పన్నును విధించడంవల్ల ఆస్తుల నుంచి ఆదాయంపొందే వారిపట్ల అధికవిచక్షణ చూపడంజరుగుతున్న లక్షరూపాయలకు మించని ఆదాయం ఉన్నప్పుడు ఆదాయంపన్ను, సూపర్ టాక్సు కలిసి ఆదాయం అర్జితమైనప్పుడు 77 శాతానికి ఆదాయం ఆసులవల్ల వచ్చినప్పుడు 84 శాతానికి తేలుతున్నాయి.

ఆదాయం పన్ను, సూపర్ టాక్సు సంపదపన్ను కలసి కొన్ని అధికాదాయస్థాయిలలో మొత్తం ఆదాయాన్ని మించిపోయి దోగీచుకునే ధోరణిలో ఉన్నాయి. తక్కువ ఆదాయవర్గాల విషయంలో కూడా మరో ఇబ్బంది ద్యోతకమౌతున్నది. ఈ వర్గాలలో ఆదాయం పెరిగినకొద్దీ వినియోగానికి మిగతామొత్తం క్రమంగా తగ్గడం సంభవిస్తున్నది. ఎక్కువ మొత్తంలో నిలువచేసుకొనడం జరిగినప్పుడు ఆదాయం, సంపదలపై పన్నుల ఫలితంగా ఈ పొదుపు మొత్తంపై వచ్చే ఆదాయంకంటి ఎక్కువ భాగాన్ని ప్రభుత్వం గుంజుకొనడం జరుగుతున్నది. అంటే కొంచెం పెద్ద మొత్తం నిల్వ చేయడానికి పూనుకొనే వ్యక్తులకు దాని ఫలితంగా ఈనిల్వ చెయ్యడానికి ముందు వినియోగానికి అందుబాటులో ఉన్న ద్రవ్యంకూడామిగలకుండా పోతుంది. ఈ పరిస్థితి పెట్టుబడులవృద్ధి, ఆర్థికాభివృద్ధులకు ఆటంకంగా ఉంది.

అందువల్ల అర్జితంకానిఆదాయాలు కల వారిపై పన్నులభారం విపరీతంగా ఉన్నదని చెప్పకతప్పదు. అర్జితాదాయాలు ఎక్కువమొత్తాలలో ఉన్నప్పుడు వాటిపై పన్నుకూడా కొన్ని స్థాయిలలో 77 శాతం వరకు చేరినా, వారిపై సంపదపన్నులేనందువల్ల వారు కొంతవరకు సౌకర్యస్థితిలో ఉన్నారని చెప్పవచ్చును.

పై పరిశీలనదృష్ట్యా చూస్తే అర్జిత, ఇతర ఆదాయాలపై విధించేపన్నుల రేట్లలో తేడాను వీలైనంతవరకు తగ్గించాలనీ, దానికిగాను అర్జితంకాని ఆదాయాలపై ప్రస్తుతం విధించబడుతున్న అధికపన్నులభారాన్ని తగ్గించడానికి పూనుకొనడం అవసరమనీ, తేలుతున్నది. కాని ఆర్థికమంత్రి బడ్జెట్‌లో ఈ విధానాన్ని అవలంబించకుండా అర్జితాదాయాలపై పన్నుల రేట్లపై ఎక్కువ సర్ఛార్జి విధింపుకు పూనుకున్నారు

దీని ఫలితంగా అదాయాన్నిమించే పన్నులు, సంపద పెరుగుతున్నకొద్దీ వినియోగానికి అందుబాటులో ఉండే ద్రవ్యం తగ్గడం సంభవించే విచిత్ర పరిస్థితి [illegible] దుతున్నది. [illegible] పన్నుల [illegible] మరింత తీవ్రతరమైనది. ఈ సర్ఛార్జీలవల్ల సంస్థల నిర్వహణ, నిర్మాణం మొదలైనబాధ్యతలు నిర్వర్తిస్తూ ఉన్నతపదవులలో ఉన్నవారిపై ఈ పన్నుల ప్రభావం అధికంగా పడుతున్నది. వీరు కీలక పదవులలోఉన్న నిపుణులు కావడం వల్ల చాలా తక్కువమందికూడా ఉన్నారు ఈ నిపుణులు తగినంత మంది లేకపోవడంవల్ల వ్యక్తిగతంగానూ సాధారణంగానూ ఆర్థికాభివృద్ధికి ఆటంకంఏర్పడుతుంది వరోక పన్నులను పెంచడంద్వారా వీరిపట్ల ప్రత్యేక విచక్షణను చూపినట్లయినది. (నాఫెన్)

## రాజధానిలో రోడ్డు ప్రమాదాల తగ్గుదల

హైదరాబాదు, మార్చి 18

రాజధ

# ఈవారం గ్రహఫలం

**19-3-1961 నుంచి 25.3.1961 వరకు**

### గ్రహస్థితి

మేషంలో పక్షిబుక్కుడు, మిథునంలో కుజుడు, సింహంలో రాహువు మకరంలో గురు, శనులు, కుంభంలో బుధ కేతువులు, మీనంలో రవిమేష వృషభ మిథునాలల్లో సంచరిస్తుంది.

### మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1)

మీరు శ్రమలేకుండా పనులు నడుస్తూ ఉంటాయి. కొన్ని సందర్భాలలో అనవసరపు ఆలోచనలు చేసి మనసుపాడు చేసుకుంటారు. ఆకస్మిక రాలు పెంచుకుని డబ్బు ఖర్చు చేస్తారు అవులు సహాయముంటుంది. కొందరు మిమ్మల్ని ఆకాశం మీదకు ఎత్తి ఉబ్బించి వారి పనులు చక్కచేసుకుంటారు, శుభకార్య ఆలోచనలకు పెద్దల సలహా ఉపకరిస్తుంది డబ్బుకు లోటుండదు. పిల్లల సంగురించిన ఆందోళన పడతారు. విద్యాకృషి కొద్దికాలంలో ఫలిస్తుంది. ఉష్ణాధిక్యంవల్ల కంటికి అనారోగ్యం చేయవచ్చు సంఘ కార్యాలు ఉత్సాహంగా సాగుతాయి. ప్రయాణాలకు సమయం కాదు భాగస్తులతో సంప్రదింపులు జరుపుతారు. కాంట్రాక్టు పనులు ప్రోత్సాహంగా ఉండును భూములు కవుళ్ళకు ఇవ్వడం పుచ్చుకోవడం పనులు పూర్తి అవుతాయి. మీరు ఎదురు చూస్తున్న వార్తలు ఆలస్యంగా వచ్చును. వృత్తి వ్యాపారాలు గౌరవ ప్రదంగా సాగుతాయి ఉద్యోగంలో అభివృద్ధికి అవకాశాలున్నవి. మార్పు ప్రయత్నాలకు కొంత వేచి ఉండడం మంచిది. వారమధ్యన తొందర పాటువల్ల నిష్ఠురాలు రాగల అవకాశాలున్నవి.

### వృషభం

(కృత్తిక 2, 3, 4 రోహిణి మృగశిర 1, 2)

గ్రహబలం చాలావరకు అనుకూలంగా ఉంది. మీ బుద్ధి చాతుర్యాన్ని ఉపయోగించి కార్యసాధన చేయకల్గుతాయి. సంఘ రాజకీయాలలో మీ పట్టుదల రాణిస్తుంది. ప్రతికూలకు భీతావహం కల్గిస్తాయి. సభలలో పాల్గొంటారు స్థిరాస్తి క్రయవిక్రయాలు లాభించును. సత్సంగత్వం లభిస్తుంది. కొందరు వ్యక్తులు మీ సహాయం పొందుతూ మిమ్మల్ని ఇతరుల దగ్గర తేలికగా మాట్లాడుతారు. అగ్రిమెంట్లు పూర్తి అవుతాయి. కాంట్రాక్టు పనులయందు విశ్రాంతి లేకుండా శ్రమపడవలసి వుంటుంది. డబ్బుకు ఇబ్బందులుండవు. పెద్ద ఖర్చులకు అవుల సహకారం [illegible] తారు. విద్యార్థులు కృషి [illegible] ఎదురు చూస్తూ [illegible] పంటలు అభివృద్ధిలో ఉండును. పశువులు కొనే అవకాశాలున్నవి. రచయితలకు, కవులకు సదవకాశాలు కల్గును. కోర్టు వ్యవహారాలలో అనుకూల వార్తలు వింటారు. ఒక చిరకాలపు మిత్రుని అకస్మాత్తుగా కలుసుకుంటారు. వృత్తి వ్యాపారాలలో పెట్టుబడులు పెంచుతారు ఉద్యోగంలో అధికారుల మన్ననలు పొందుతారు.

### మిథునం

(మృగశిర 3, 4, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

పెద్దపనులు చేయాలనే ఆశతో ప్రారంభంలో పట్టుదలగా దిగుతారు. చివరికి ఎవరో ఒకరు అడ్డుతగలడంతో దానిని నిస్పృహతో విడిచిపెట్టడం జరుగుతుంది. పిల్లల అభివృద్ధి ఆనందంగా ఉండును. దైనందిక వ్యవహారాలలో బదకంవల్ల ఆశ్చర్యపడతారు. దూరబంధువుల నుంచి అనుకూలవార్తలు వచ్చును. వివాహాది శుభకార్య ప్రయత్నాలకు అవుల సహకారముంటుంది ఆదాయం పెరిగే అవకాశాలు లేవు ఖర్చులకు ఇబ్బందులుండవు. కోర్టు వివాదాలకు ప్రస్తుతంలో దిగడం మంచిది కాదు. అధికార దర్శనం జేస్తారు. పుణ్య దేవతాకార్యాలు నెరవేరును. సంఘ రాజకీయాలలో తటస్థ భావం వహించడంవల్ల మీ గౌరవం పెరుగుతుంది. కమిషన్‌వ్యాపారం మధ్యవర్తులవల్ల లాభించును. మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోవాలి కాంట్రాక్టు పనులకు అధికారుల సహాయముంటుంది. తొందరపాటు తగ్గించుకోవాలి. వృత్తివ్యాపారాల అభివృద్ధి ప్రయత్నాలు అనుకూలించును ఉద్యోగంలో హోదా పెరిగే అవకాశాలు కల్గును. మార్పులు. స్థానచలనం రావచ్చు.

### కర్కాటకం.

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొందరు మీపనులకు ఆటంకాలు కలుగచేసే ప్రయత్నాలు చేస్తారు. మిమ్మల్ని ముఖస్తుతి మాటలు చేస్తూ మీ వెనకాల తప్పులు పట్టడానికి చూస్తూంటారు. వాటివల్ల మీకు వచ్చేనష్టాలు లేకపోయినా వృథా ఆందోళన కల్గుతూ వుంటుంది. కుటుంబ వాతావరణలో ప్రశాంత తతక్కువ. మీరు దేనియందు జోక్యం కలుగ చేసుకోకుండా ఉన్నా ఏవో అపాంతరాలు వచ్చి పడతాయి. ప్రయాణాలు చేస్తారు. తీరిక ఉండదు ఆదాయం పెరిగే అవకాశాలుండవు కొన్ని సమయాలలో డబ్బు ఇబ్బందులు తీర్చుకోడానికి ఋణం చేస్తారు. ఒక హోదాలో ఉన్న అప్పుడు మీకు తోడు నీడగా ఉంటాడు. స్థిరాస్తి వ్యవహారాలు చికాకు కల్గించును కోర్టు కచ్చేరీ పనులకు కాలంబాగులేదు బంధువుల నుంచి అశాంతి కరమైన వార్తలు వింటారు. కాంట్రాక్టు పనులలో శ్రమ అధికం. ఫలితం తక్కువగా ఉంటుంది. మీకింద పనిచేసే వారితో నిష్ఠురాలు రాగల అవకాశాలున్నవి. పాడిపంటలు సమృద్ధిగా ఉండును వృత్తి వ్యాపారాలలో పెట్టుబడులు పెంచడం, మొదలైన పనులు వ్యస్తతం ప్రయత్నించడం మంచిది కాదు ఉద్యోగం గౌరవంగా గడిచిపోతుంది.

### సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1)

మీ ప్రయత్నాలకు ప్రారంభంలో కొన్ని అశుభ సూచనలు, ఆటంకాలు కన్పించినా చివరకు అనుకూలవాతావరణ కల్గుతుంది. మీకు సహాయం చేసే మనుష్యులుంటారు. శ్రమ అధికంవల్ల నరముల బలహీనత కలుగు అవకాశాలున్నవి. అప్పుడప్పుడు భీతి కలుగచేసే పీడకలలు వచ్చును. కుటుంబ విషయాలలో ఒకరిమాట ఒకరికి పొందక వాగ్వాదాలు కల్గును. ఆదాయంకంటే ఖర్చులు ఎక్కువ అగును విద్యార్థులకు ప్రోత్సాహంగా వుంటుంది యంత్రములు వాహనములవల్ల లాభించును. ముఖ్యమైన అగ్రిమెంట్లు పూర్తిచేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు పరిష్కారానికి వస్తాయి అధికార్లను కలుసుకుంటారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. శత్రుజయం కల్గుతుంది. పిల్లల వ్యవహారాలు అశాంతి కల్గించును. తిప్పటు ఎక్కువగా ఉంటుంది. లోజన వసతులు సమయానికి అమరవు. మాతృవర్గ బంధువులనుండి శుభవార్తలు వచ్చును. వృత్తివ్యాపారాలు యథాతథంగాసాగిపోతాయి. ఉద్యోగంలో సమయోచితంగా ప్రవర్తించడం మంచిది. 22 నుంచి అన్ని విధముల ప్రోత్సాహం ఉంటుంది.

### కన్య

(ఉత్తర 2, 3, 4. హస్త, చిత్త 1. 2)

మీ శక్తి సామర్థ్యాలతో పాటు పట్టుదలలుకూడా పెరుగుతాయి. ఎదుటి వారి ప్రయత్నాలు సాగనివ్వకుండా మీ పనులు మీరు సవరించుకుంటారు. సంఘ రాజకీయాలలో మీ విలువ పెరుగుతుంది. శుభ కార్యాలోచనలు నెరవేరుతాయి. కమిషన్ బేరాలు లాభించును. కాంట్రాక్టు పనులలో నౌకర్లను పెంచుతారు. రావలసిన బిల్లులు చేతికందుతాయి. సంతాన ఆరోగ్యం తృప్తిగా ఉండకపోవచ్చు. స్థిరాస్తికి సంబంధించిన లావాదేవీలు అనుకున్న ప్రకారం సాగక కొద్ది ఆలస్యమగును. పుణ్యకార్యాలు నెరవేరును. డబ్బు ఇబ్బందులుండవు. పెట్టుబడులు పెంచుతారు. సమావేశాలు, మీటింగులలో పాల్గొంటారు. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. ఇతరులకు సహాయం చేస్తారు. అధికారులవల్ల ఉపకారం పొందుతారు. పాడిపంటలు తృప్తిగా ఉండును. వృత్తి వ్యాపారాలు భాగస్తుల సహాయంతో అభివృద్ధి చేస్తారు. ఉద్యోగంలో మార్పులుండవు. ప్రయాణంచేయడం మంచిదికాదు. వారాంతమందు యత్న కార్యజయం, లాభం కల్గుతుంది.

### తుల

(చిత్త 3, 4, స్వాతి, విశాఖ,1, 2, 3)

మీస్థిరచిత్తత గౌరవాన్ని తెస్తుంది. శ్రమ పడకుండా మీ ఆలోచనలు కార్యరూపం దాల్చును. మీరు పురోభివృద్ధినిగురించి చేసే ప్రయత్నాలకు ఒక అపుడు సహాయపడతాడు. సంఘములో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. సభలలోపాల్గొంటారు. స్థిరాస్తి అభివృద్ధికి కాలం అనుకూలంగా ఉంటుంది అగ్రిమెంట్లు దస్తావేజులు పూర్తి చేస్తారు. చాలాకాలంగా కలసి మెలసి తిరిగేమిత్రుని కొన్ని అనుకోని సందర్భాలవల్ల వదలుకొవలసివస్తుంది సాహిత్య రంగంలో ముందంజ చేస్తారు భాతృవర్గ శుభకార్యాలోచనలు చేస్తారు. యజమానులు నౌకర్ల మధ్య కొన్ని భేదాభిప్రాయాలు వచ్చును విలాస, వినోదాలకు డబ్బుఖర్చు చేస్తారు విద్యార్థులు శుభవార్తలకోసం ఎదురు చూస్తూ ఉంటారు. అనుకోకుండా ప్రయాణాలు చేస్తారు. మీ సహచరులను విమర్శలు చేయడం వలన అభిప్రాయభేదాలు రాగల సూచనలున్నవి. ఉద్యోగ నిర్వహణ మామూలుగా ఉంటుంది. ట్రాన్సఫరు ప్రయత్నాలు అనుకూలించును. వారాంతమందు శుభవార్తలు వింటారు.

### వృశ్చికం

(విశాఖ 4, అనురాధ, జ్యేష్ఠ)

మీరుచేసే ఆలోచనలకు విధి విరామం ఉండదు. ఎవరో మీకు అపకారం చేస్తారనే భయం బాధిస్తున్నది. ఎవరు ఎంతధైర్యం కలుగచేసే ప్రయత్నాలు చేసినా మీకు ఉత్సాహం కలుగదు. దైవకృపవల్ల మీ పనులకు లోటురాదు. డబ్బు చేతిలో ఉండడు ఖర్చులకుఋణాలు చేస్తారు బంధుమిత్రుల అవసరాభిమానాలు భాగంతాయి. మీకిష్టనుభూతులు అవులతో చెప్పుకుంటే కొంత బాధ, అశాంతి తగ్గుతుంది. ఇతరులమాటలు నమ్మి అధికమైన భారాలు నెత్తిన పెటుకోవద్దు ఇతరులకు హామీలుండడం, సాక్షిసంతకాలు చేయడం మంచిదికాదు రాజకీయాలకు దూరంగా ఉండండి. కమీషన్ వ్యాపారంలో మారనుకున్న తృప్తి, ఉండదు. కాంట్రాక్టు పనులలో పత్తిడి ఎక్కువగా ఉంటుంది. నౌకర్ల వల్ల నష్టకష్టాలు కల్గును. నిష్ఠూర్యములు రాకుండా జాగ్రత్త పడండి. సంతాన ఆరోగ్యములు తృప్తిగా ఉండవు. పాడిపంటలు మామూలుగా ఉండును. ప్రయాణాలలో గాయాలు తగిలే అవకాశాలున్నవి. వ్యాపారంలో భాగస్తులతో వాగ్వాదాలు కలుగును. ఉద్యోగంలో శ్రమ బాధ్యతలు పెరుగుతాయి. వారాంతమందు అశాంతికరమైన వార్తలు వింటారు.

### ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ1)

వ్యవహారిక రంగంలో మాట నిదానం అవసరం. సాధ్యమైనంత వరకు పనుల భారాన్ని తగ్గించుకొని కాలం గడపడం మంచిది. రాజకీయాలకు దూరంగా ఉండండి కొందరు వారి పనులు సవరించుకునేందుకు మీ వలుకుబడిని వినియోగించడానికి ప్రయత్నిస్తారు డబ్బు ఇబ్బందులుండవు. దాంబికానికి డబ్బు ఖర్చు అవుతుంది. గృహములు భూములు అభివృద్ధికి కొంచెం ఆలస్యమౌతుంది. దూరప్రయాణాలు చేస్తారు. కోర్టు కచ్చేరీ పనులు నెరవేరుతాయి, మీ సొమ్ము తిన్న బంధువులే మిమ్మల్ని హేళనగా పరోక్షంలో మాటాడుతారు కాంట్రాక్టు పనులకు ఆటంకాలు వచ్చును. నౌకర్లవల్ల ఇబ్బంది కల్గును. కుటుంబంలో వారి ఆరోగ్యం తృప్తిగా ఉండదు. విద్యార్థులకు అతృప్తిగా ఉంటుంది. ఇతరులతో లావాదేవీలు మానుకోవడం మంచిది. కమిషన్ వ్యాపారం అనుకున్న ప్రకారం సాగదు. వృత్తి వ్యాపారాలు మామూలుగా సాగిపోతాయి. ఉద్యోగంలో అనుకోని మార్పులు రాగల అవకాశాలున్నవి. అధికార్లతో జాగ్రత్తగా మెలగండి 21 నుంచి కొంత అనుకూల వాతావరణం కల్గుతుంది.

### మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2)

మీరు మాట నిలబెట్టుకోడానికి శ్రమపడతారు. పనులయందు లోగడకంటె ఉత్సాహం ధైర్యం కల్గుతుంది. ఇతరులమీద ఆధారపడకుండా స్వశక్తితో పనులు నిర్వహిస్తారు. బంధుమిత్రుల రాకపోకలు సంతోషం కల్గిస్తుంది. ఆదాయం పెరిగే అవకాశాలు లేవు. ఖర్చులు పెరిగిపోతాయి. స్థిరాస్తికి సంబంధించిన పనులు అనుకూలిస్తాయి. యంత్రాలు వాహనాలవల్ల లాభించును. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు పూర్తిఅవుతాయి. నౌకర్లను పెంచుతారు. వ్యవహారాలు రాజీమార్గానికి వస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహంగా ఉంటుంది. శుభకార్య సందర్భాలలో సంప్రదింపులు జరుపుతారు. పాడిపంటలు తృప్తిగా ఉండును. పశువృద్ధి కల్గుతుంది కుటుంబ ఆరోగ్యాలు బాగుండవు. వారప్రారంభంలో ఉన్న అందోళన క్రమంగా తగ్గుతుంది. వృత్తి వ్యాపారాలు శ్రమకల్గించును. భాగస్తులతో అభిప్రాయభేదాలు రాగల సూచనలున్నవి. ఉద్యోగ నిర్వహణ మామూలుగా ఉంటుంది. ట్రాన్సఫరు ప్రయత్నాలు అనుకూలించును. వారాంతమందు శుభవార్తలు వింటారు.

### కుంభం

(ధనిష్ఠ, 3, 4, శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3)

కొన్ని సందర్భాలలో మీ మనసును కాలానికి తగినట్లు మార్చుకోవాలి. స్నేహితులతో వ్యవహరించే టప్పుడు సమయ సందర్భాలను గమనించకపోతే విరోధాలు రాగల అవకాశాలు కల్గును. మీకు చిక్కులు తెచ్చిపెట్టడానికి కొంతమంది ప్రయత్నాలు చేస్తారు. వాటినీ ముందుగానే పసిగట్టి జాగ్రత్త పడతారు. మీకు రావలసిన డబ్బు సకాలానికి అందక ఇబ్బంది కల్గును. ఉష్ణాధిక్యంవల్ల శిరోభారం, కంటికి అనారోగ్యం చేయవచ్చు. బంధువులనుంచి అనుకూల వార్తలు వచ్చును. పిల్లల విద్యాభివృద్ధులను గురించి శ్రద్ధ వహిస్తారు. కమిషన్ వ్యాపారం తృప్తిగాసాగును. కాంట్రాక్టుపనులలో ప్రారంభంలో ఉన్న చురుకుదనం చివరకుండదు అధికార్లవల్ల మాట వస్తుందనే అనుమానాలు పడతారు. ప్రయాణాలు చేస్తారు. అర్థిక లావాదేవీలకు కాలం బాగులేదు. పెట్టుబడులు పెంచడానికి సమయంకాదు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రాజకీయాలకు దూరంగా ఉండండి. వ్యవసాయపు పనులు సాగిస్తారు. లలిత కళలయందు అభిలాష పెరుగుతుంది నౌకర్లను మార్పులు చేస్తారు. వృత్తి వ్యాపారాలు మార్పులు లేకుండా సామాన్యంగా సాగిపోవును. ఉద్యోగంలో వినుగుదల చెందుతారు.

### మీనం

(పూర్వాభాద్ర4, ఉత్తరాభాద్ర, రేవతి)

మనసునిలకడ ఉండదు. మీరు చేసే పనులకు ఎదురుచూడని ఆటంకాలు వచ్చును. ఈ సమయంలో ఓర్పు నిదానం అవసరం. బంధుమిత్రుల కార్యకలాపాలలో ఇరుక్కొకుండా ముందు జాగ్రత్తతో తప్పించుకోడంవల్ల నిష్ఠూర్యాలు,సందేలుతప్పిపోతాయి. మాట పట్టింపులవల్ల వివాదాలు పెరుగుతాయి. కాని ఒక అప్పుడు మీకు సహాయపడి సర్దుబాటుచేస్తాడు. ఆదాయం పెరుగదు. ఖర్చులు ఎక్కువగా ఉండును స్త్రీలతో వాగ్వాదాలకు దిగవద్దు స్థిరాస్తి వ్యవహారాలకు కాలం బాగులేదు. కాంట్రాక్టు పనులు సక్రమంగా నిర్వహిస్తారు. నౌకర్లను పెంచుతారు. అధికారులను కలుసుకుంటారు. దూరబంధువులను కలుసుకుంటారు విద్యార్థులకు అనుమానాలు పెరుగును. ఇతరులకు హామీలుండడం, సాక్షి సంతకాలు చేయడం పనికిరాదు. పాడిపంటలు సామాన్యంగా ఉండును. పశువుల ఆరోగ్యం అంత బాగుండదు. ప్రయాణములు చవలున్నవి. వృత్తి వ్యాపారాలు క్రమాభివృద్ధిగా ముందుకు సాగును, ఉద్యోగంలో సదవకాశాలు లభించును. 21, 22 లలో శుభవార్తలు, అపూర్వ మిత్రదర్శనం. ధనప్రాప్తి కల్గును.

### మీ ప్రశ్నకు జవాబు

ప. న. రెడ్డి (తాడ్‌బండు) మీ 27 వ వయసులో ప్రమోషన్‌దొరుకును.

భ. శం. రావు (గోపామహల్) ఈ సంవత్సరం వివాహమగును.1962లో కుటుంబ చిక్కులు తొలగిపోవును.

వీ. శి. (తంగెళ్లమూడి) ఏప్రిలు 15 లోపల అనుకూలమగును.

మ దశరథరామ్(హైదరాబాదు)సంతానము దోషములున్నవి. శాంతి వల్ల సంతానప్రాప్తి కల్గును.

చ. రా. కృ (నాగినేనిపోళ్లు) పరీక్షలో జయముపొందుటకు ఆటంకములున్నవి.

చి. రాములు (శివాజినగర్) వ్యాపారస్థులలో కొంతకాలము ఉద్యోగము చేసినతరువాత స్వతంత్ర వ్యాపారము వచ్చును.

త. చి. వెం. రెడ్డి (పెనుగొండ)మీకు మంచిరోజులు ప్రారంభమైనవి. భూములతోపాటు ధనముకూడా సంపాదించుకుంటారు.

అ. వెం. రామయ్య (సామర్లకోట) మీకు విద్యయందు ఆశ ఉన్నా పరిస్థితులు ఆటంకపర్చును. జీవితము సుఖముగా గడుచును. ఈ సంవత్సరం వివాహముకు గురుబలము వచ్చినది.

పి. వెం. రావు (విజయవాడ) రిజిస్ట్రేషన్‌కు ఆటంకము కనపడుచున్నవి. ఏప్రిలు నెలలో పూర్తిఅగును.

గొ. సూ. ప్ర. రావు (వందలవరు) ట్రిభ్యునల్ వ్యవహారము చిక్కుగా యుండును. విల్లవాని రెండు మాసములలో నౌకరీదొరుకును.

అ. సూ. ప్రకాశ్ (నిజామాబాద్) ప్రంటింగుప్రెస్సు పెట్టవచ్చును. పత్రిక నడుపుటకు ఆటంకములు వచ్చును.

వీ. శి. మా (తంగెళ్ళమూడి) యీ సంవత్సరం వివాహమగును.

కా. వెం. ఉ. భా (పోచమ్మవాడ) ఇంకా అరు సంవత్సరములు విద్యజరుగును. మీ 29వయసులో ఉద్యోగములోఅధికారముకల్గును.

వ. రాములు (హైదరాబాద్) ఒక సంవత్సరములో వివాహము, ఉద్యోగము అగును.

### మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు .... .... .... .... ....
నివాసము .... .... .... .... ....
పుట్టిన తేది .... .... .... .... ....
సమయము .... .... .... .... ....
పుట్టినస్థలము పేరు.... .... .... .... ....
ప్రశ్న .... .... .... .... ....

# కవిసార్వభౌముని కవితాసేవ

[శివపేజీ తరువాయి]

అను శాసన పర్వంలోని వ్యాసమూలమైన :—

'యేన ప్రీణాతి పితరంతేన
ప్రీతః ప్రజాపతిః
ప్రీణాతి మాతరం యేన
పృథివీ తేన పూజితా'

యేన ప్రీణాత్యుపాధ్యాయం తేన
స్యాద్బ్రహ్మ పూజితమ్ అన్న శ్లోకాన్ని, శాస్త్రిగారు.

తల్లిం దండ్రిగురుండు వీరిముగు
దందాత్పర్యమేపార సం
ధిల్లంబీతి నమాదరంబునను
భక్తింజేసి భావించువాఁ
డెల్లప్రుంబ్బుధివింబ్రజాపతిని
నేకేశున్ సమర్పించువాఁ
డెల్లన్ ధర్మము లాచరించు నతఁ
డై ప్రేమించు నిందదొగిన్"

అంటూ అనువదించారు. మరొకచో, శాంతి పర్వంలో—

సంతి పుత్రా స్సుబహవో దరిద్రా
ణా మనిచ్ఛతామ్
వాస్తిపుత్రస్సమృద్ధానాం విచిత్రం
విధిచేష్టితమ్

అనుదానికి, శాస్త్రిగారిట్లాంధ్రీకరించిరి:—

బలవంతులు బలహీనులుఁ
గలవారును లేనివారు ఘన
వైద్యులురో
గులలంతులు ఘనులును విల
సిలఁగనుచుందురుము గాలచిత్ర
ముగాదే!

శ్రీపాదవారికి కవిత్వయమునందు అందును తిక్కన యెడ, మిగుల గౌరవము కలదని వారి పోకడలవల్ల అనుకరణల వల్ల, అక్షర సామ్యమువల్ల తెలియగలదు. ఉదాహరణకొలికిపోయిన మరొక గ్రంథమగును. కాని ఒకటి రెండు మాత్రముటంకింతును. ఆశ్రమవాస పర్వంలో శాస్త్రిగారు:

"కొండికవాఁడు నాకుఁగడుఁగూర్చెడువాఁడుమృదున్వభావుఁడు
గొండొక నేర్పఁ డొక్కొడుకుఁ
గుఱ్ఱఁడు నీకనురక్తుఁడెవ్వఁడే
నొండనఁబోఁడువాని పయినుగ్రత
నూపక కోపదృష్టిమై
నుండక ప్రేముడింగనుడు
నుండును నానుడికార మొప్పు
గన్"

అన్నారు. యిది తిక్కన రచనలకు ప్రతిబింబము. అటులనే వన్నయను, ఎఱ్ఱయ్యను విశేషముం బింబించిరి. శ్రీనాథుడు శాస్త్రిగారి అభిమానధనము. వీరభినవ శ్రీనాథులు శ్రీనాథుని శయ్యాపాటవాదులకైన కృషి శ్రీపాదవారిలో నెన్నిచోట్లనో కలదు, రామాయణమున, భారతమునకన్న హెచ్చుకలదు. పోతనానుకరణ భాగవతమున కలదు.

శాస్త్రిగారు శ్రీకృష్ణరామాయణమును 4000 పద్య గద్యాలను రెండున్నరమాసములలో వ్రాసిరి. కొన్ని మార్పులు చేసిరి. లోకము మంథరాకైకయులని పరమద్రోహులనుగాభావింపక,అయపప్రధ తొలగించి, వారిపట్ల దోష మినుమంతయులేదని నిరూపించిరి, అంతేకాదు, శంబూక వధను పరస్పర విద్వేషకరముగా నెంచి, వాల్మీకినేగాక వసిష్ఠాదులను శ్రీరామచంద్రునింగూడ దిట్టింపజేయునట్టిదని అయినను జగద్విశ్రుతంబగుటచే విడువన్, యీకథను శంబూకు డొనర్చు తపస్సు ఘోరమైనదనియు నది నెట్టివారును వచరింపరాదనియు నెంచి వానిచేయు తపస్సును వారించుటయే శిక్షించుటయని తపోవిఘ్నము మాత్రము చేసినట్లు వ్రాసిరి. యిది ఫలములేని భేదము. యీ కృతి కేవల అనువాదంకాదు. భాస్కరరామాయణపు రీతిగానున్న స్వేచ్ఛానువాదం, కాని, భాస్కర రామాయణస్థాయి లేనిది.

రామాయణంలో శ్రీపాద శ్రీనాథానుకరణం చేశారు. అయోధ్యాపుర వర్ణనలో :-

సరయూతుంగ తరంగిణీ తట ల
సత్పోధోపరిసాపితో
త్తరపద్రోణలఘుర్వణచ్ఛితమ హోదగ్ర
ప్రభాదిత్యమై
వరణాభావిశదీకృతక్షణదమై
భాసిల్లు సాకేతమన్
పుర మొక్కండల కోసల క్షితిగళ
న్పూర్ణత్సు రత్నంబునాన్

అన్నారు.

మరొకచోట, మునిపాలుండు దశరథు శబ్దవేదికలోగినఘట్టంలో, దశరథు విలాపాన్ని వర్ణిస్తూ.

వనముల కేలవచ్చితివనివచ్చితి
వెంటనపోక వేఁటన
ల్పను మన సేల పట్టితి బట్టితినంత
నపోక యేస్సులన్
గనుఁగొననేల కాచితిని, గాచితినేనిక
యంచు నమ్మహా
త్ముని మునినేల త్రుంచితిని
ద్రుంచితినికొటు లౌదు దైవమా॥

అని హృదయ విదారకంగా వివరించారు. ప్రత్యర్థి రావణుని సామర్థ్య పాండిత్యాల్ని వివరిస్తూ :-

"అచార్యునొద్ద విద్యాభ్యాస
మొనరింప
సమరుచు నాల్గు వేదములు
మఱియు
నాఱు శాస్త్రంబులు నఱువది
నాలుగు
కళలు ప్రకృతి శాస్త్రగతులు విలుస్తుట్లు
విద్య శాస్త్రాత్మముల్ వివిధ
పురాణముల్
ధర్మశాస్త్రంబులు తవిలి చదివి
సంగీత సాహిత్య చతురుఁడై
కవితలో
గ్రంథ రచనయందు గుండు
మిగిలి
రాజకీయ ప్రసంగవి రాజమాన
నయవిదుండయ విద్వజ్జన
ప్రశస్త
దండనీతికోవిదుఁడయ దశ
ముఖుండు
బుద్ధిమత్త్వవదుండయ్యె భూతల
మున

న్యామాన్ని పాలించి, రక్షస్సుల్ తైన రావణుని గుణగణాల్ని పొగడినాడు. ఒకచోకీర సముద్ర వర్ణనము చేయుచూ, కవిత్వ విజృంభణంచేసి, పురాణాల్లో అత్యాశ్చర్యకవితారీతుల్ని వెలువరించారు. చూడండి :

అల్లన సిరులల్లు తల్లి తల్లికెత్తి
ముదువల్ల వెదజల్లు పుట్టినిలు
ఎల్లలోకములేలు సల్లజేజే కెత్తి
కడు నుల్లపిల్లదు పడకయిలు
అల్లిబిల్లిగఁజిలువెల్ల లేల్పులకధి
పడలని బ్రదుకల్లు వంటయిలు
యిల్లటమ్మ వెళ్లు నల్లగట్టునకెత్తి
హల్లకల్లోల మౌ నాట యిల్లు
గర్భజామృతో జైత్రశ్రవః కల్ప
వల్లి
పిరులనీ నెడు దివ్యవీ చీమతలి
లీలసురలిల్ల మెచ్చి రప్పాలవెల్లి"

అనుకరణ ప్రత్యక్షంగా వున్న, రచన తీరు కలదు. ఈ విధంగా యెన్నో చూపవచ్చు; యితర కృతులిన్నో కలవు.

ఇన్ని గ్రంథములు, అందునూ యిన్ని బృహద్గ్రంథములు వ్రాసిన శ్రీపాద కవిసార్వభౌముని రచనల దృష్ట్యా వర్తమానాంధ్రమునవారి సేవ స్థానము యెట్టిదని పరిశీలింప, వివిధములు, విభిన్నములగు నిర్మములు కురావచ్చును.

హెచ్చు కావ్యనిర్మాతగా వారిది అగ్రస్థానము. మూడు తరములపాటు రచనా వ్యాసంగంలో నిమగ్నులై యుంట వారి పాహితీ తపస్సుకు నిదర్శనం వారిది గుణములేని రచన కాదు. అంతయూ గుణమున్న రచనమే కాదు; కాజాలదు. పురాణ రచనలో నున్న చిత్రమది. శాస్త్రిగారి అభిమతములు అంతగా బహుళములు కావు- మత దృష్టి, వైదిక తత్పరత, పౌరాణిక సంప్రదాయజ్ఞత ప్రధానములు. పండితులగుట, అందునూ భాషా పండితులగుట, చారిత్రక దృష్టి కవుల జీవిత విషయకంగా కాన బడును.

ఉన్న భారతమునే వ్రాసి, వున్న రామాయణమునే రచించి, వున్న భాగవతమునే చెప్పి, వున్న భగవద్గీతనే వువాచించుటలో విశిష్టత యేమిటి? సంస్కృతము రాని వారికి వీరి భారతము గురుతు మీరగాను పకరించును. అన్నికృతులలో, యేటజూచిన అట కవిత్వం లేదుగాని అందందు మంచి ఘట్టములు కలవు మొత్తము మీద కవిత్వం వలచని, పురాణా పాకములోనుండును. ప్రబంధములయందునూ, పురాణాలియె కన్నుడు.

శ్రీపాద వారికి వర్తమానాంధ్ర సాహిత్యంలో సుస్థిరస్థానంవుంది. భవిష్యత్తులో శ్రీకృష్ణ భారతంమీద ఆధారపడి వుంటుంది, వారికృతులు గాని, మనిషిగాని అంతగా ప్రచారంలోలేవు, పద్యంగా సాహిత్యాన్ని చదివేవారే తక్కువ, అందులో పెద్ద కృతులు చదువు వారు మరీ తక్కువ అసలు లేరేమో! అదిగాక, సాహిత్యాన్ని యింటికి తీసుకొనివస్తే స్త్రీలీలకు కన్యాయంగా చూస్తారేగాని మరింత కాదు పైగా, వాడవాడా ఆ కవి గ్రంథాన్ని చూపజాలిన వారిమీద వుంటుంది.

తెలుగు దేశంలో సాహిత్యాభిరుచి సరిగాలేదు కలిగే సూచనాలూ లేవు ఏదోఒక సాహిత్య వివాదు రావాలి, వస్తే ఆ అభిరుచి కలగవచ్చు.

రచయితలు, కొంత వుంతలలో యానంచేసి, నూతన భావుకతకు పుద్ధపకులు కాకపోతే సాహిత్యసంగం కుంటి గుర్రాల బండి మాదిరే అవుతుంది.

పాతవల్లింపు వదతి మారాలి అందువల్లగాని కొత్తశోభలురావు టి. యస్. యివియట్ అన్నట్టు, కొత్త మార్గాన్వేషణ లేంది భారంలో గాని, భాషారీతులలో గాని కొత్తలో కంసృష్టికాదు శ్రీపాదవారు పాత బాపుకులు పాత రచయితలు కాని, భాషా సామ్రాజ్యం వున్నవారు.

తెలుగునాట, యిట్టి వారి యితర పెద్ద రచయితల కవిత్వతత్త్వ విచారణాలుచేసి, తెలుగు డాక్టరు డిగ్రీలు వ్యాస రచనలు జరగాలి, తిరుపతి వేంకటేశ్వరులమీదనుఅంతేఅప్పుడు కూలంకషంగా విమర్శ చేయవచ్చు శ్రీపాదవారి సంస్కృత భాషా పాండిత్యాన్ని వారి అనువాదనలో పరిశీలించాలి వారి కావ్యత్వాన్ని తిక్కనతో, నన్నయ్యతో, ఎఱ్ఱనతో పోతన్నతో, భాస్కరునితో పోల్చి, సమకాలికుల్ని పరికించి నిర్ణయించుకోవాలి, అప్పుడు వారికి విలువ కట్టినట్లు.

నా యీచిన్న పరిశీలనలో కాదు సమీక్షలో అస్థాన కవిగా అంతరించిన ఒకానొక సాహితీ వ్రతుని గూర్చిన చిన్న అభిప్రాయ వేదికను నిర్మించటమే కర్తవ్యంగా యెంచుకొన్నాను, విలువలు కట్టుటకువిపుల పరిశీలనా కావలెను, దానికై ప్రకోపించుటే నా అభిమతము.

[ఈ వ్యాసం మొదటి భాగం 'ఆంధ్రభూమి ఉగాది అను బంధంలో ప్రకటితమైంది' -సం॥]

# చేనేత పరిశ్రమ

(శివ పేజీ తరువాయి)

ప్రగడ కోటయ్య

వరకు సాగుతుందో అర్థం కావటం లేదు.

"అభివృద్ధి" అనేది కొందరికి పరిమితం కారాదు. ఒకరిపై మరొకరు ఆధారపడక, అందరూ స్వతంత్రంగా అభివృద్ధి జెందటానికి అనువైన పరిస్థితులు కల్పించగలగడమే "అభివృద్ధి" అనిపించుకొంటుంది. అంతేకాని కొన్నిచోట్ల లక్షలు, కోట్లు చేరి, మరికొన్నిచోట్ల చ

# జబల్పూరు అల్లర్లలో నిరాశ్రయులైనవారు

## పునరావాసం కల్పించేందుకు సత్వరచర్యలు తీసుకోవాలని శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి

జబల్పూరు, మార్చి 16

జబల్పూరుసంఘటనలఫలితంగా నిరాశ్రయులైనవారికందరికిపునరావాసం కల్పించేందుకు సత్వరచర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలందరికి విజ్ఞప్తిచేశారు.

అల్లర్లుజరిగి ఒక నెలగడిచినా ఇంతవరకు ఒక్క గృహాన్నికూడా మరమ్మతు చేయనందుకు ,ఇండ్ల మంచి వెళ్ళిపోయినవారు తిరిగి తమ గృహాలకు రానందుకు ఆయన ఆశ్చర్యాన్ని వెల్లడించారు.

అల్పసంఖ్యాకులలో ఆత్మ విశ్వాసాన్ని కల్పించి, వారంతాతిరిగి తమ నివాసాలకు చేరేందుకు తోడ్పడవలసినదిగా జబల్పూరు ప్రజలకు, ముఖ్యంగా హిందువులకు, ఆయన విజ్ఞప్తి చేశారు

అల్లరు జరిగిన ప్రాంతాలలో పర్యటించేందుకు శ్రీ సంజీవరెడ్డి ఇక్కడికివచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు

ఈ అల్లర్లకుఅంతటికి ఒక అదృశ్య హస్తం ఏదో వెనకాల ఉన్నదనీ, కొన్నికులమతపక్షాలు, కొన్ని రాజకీయ మూరాలు, కాంగ్రెస్ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయనీ, వీరినుంచి రక్షించుకోవలసిన బాధ్యత కాంగ్రెస్ వాదులపై ఉన్నదనీ శ్రీ రెడ్డి అన్నారు.

ఇక్కడి నిరాశ్రయులకందరికి పునర్వాసం కల్పించేందుకు జబల్పూరులో ఒక సంఘాన్ని, సాగర్‌లో ఒక సంఘాన్ని నియమిస్తామని ఆయన ప్రకటించారు.

## ముగ్గురు కెన్యా మంత్రుల రాజీనామా

### కెన్యాటాను విడుదల చెయ్యనందుకు నిరసన

నైరోబీ, మార్చి 15

కెన్యా ప్రజానాయకుడు జోమో [illegible] ప్రభుత్వం [illegible] కృపాలిసింగ్ [illegible] మంత్రులు [illegible] రాజీనామా [illegible] పార్టీ [illegible] ఎన్నిక [illegible] తీర్మానాన్ని ఎంతో ప్రశాంతంగా వ్యవహరించి నుహృదయాన్ని వ్యక్తం చేసినప్పటికి కెన్యాటాను విడుదల చెయ్యాలన్న తమ కోర్కెను వరిగణించకపోవటం శోచనీయమని విమర్శించారు అఫ్రికన్ల సహకారాన్ని పొందాలని భావించేపక్షంలో బ్రిటన్ సైప్రస్ ప్రజానాయకుడు మకారియోస్‌ను విడుదల చేసినట్టే కెన్యాటాను విడుదల చెయ్యడం అవసరమనీ, కెన్యాటాపట్ల అఫ్రికన్ ప్రజల గౌరవ ప్రపత్తులు సాటిలేనివనీ ఆయన అన్నారు.

## అఫ్రికాలో తిష్ఠకు పోర్చుగల్ నిశ్చయం

### భద్రతా మండలిలో సాలాజార్ ప్రతినిధి బీరాలు

న్యూయార్కు, మార్చి 15

ఎంతటి కష్టనష్టాలనైనా భరించి అఫ్రికాలో తిష్ఠ వెయ్యడానికి తాము నిర్ణయించుకున్నట్టు పోర్చుగల్ ప్రతినిధి డాక్టర్ వాస్కోగ్రెయిస్ నేడు భద్రతామండలి సమావేశంలో ప్రకటించారు.

అంగోలా సమస్యపై మండలి చర్చలో పాల్గొంటూ ఆయనపై విధంగా అన్నారు డాక్టర్ గ్రెయిస్ ప్రసంగానికి లైబీరియా ప్రతినిధి పాడ్మోర్ జవాబు చెప్తూ అఫ్రికాలోని పోర్చుగీసు వలసలను రద్దు చెయ్యడానికి తాము కృతనిశ్చయులమై ఉన్నామని స్పష్టం చేశారు. జడ ప్రాయమైపోయిన వలస వ్యవస్థకు పోర్చుగల్ ప్రాతినిధ్యం వహిస్తున్నదని విమర్శించారు పోర్చుగల్ జాతీయతకు డాక్టర్ గ్రెయిస్ వక్రభాష్యం చెప్పి పోర్చుగల్ అధీన ప్రాంతాలలో ఉన్న వారంతా పోర్చుగల్ జాతివారేనని అనగా సభ్యులంతా వ్యంగ్యంగా నవ్వారు. అంగోలాలో ఈ మధ్య జరిగిన కల్లోలాలకు రష్యా ప్రోద్బలమే కారణమని పోర్చుగల్ ప్రతినిధి చెప్పగా రష్యా ప్రతినిధి చిరునవ్వు నవ్వారు అంగోలా పరిపూర్ణ ప్రశాంతత నెలకొన్నదనీ ఇప్పుడు బ్రిజ్జీలీ (మాజీ ఫ్రెంచి కాంగో) లు మాత్రం పోర్చుగల్‌ను రచ్చకీడ్చడానికి పూనుకున్నాయని ఆయన విమర్శించారు.

## పన్ను చెల్లించే వారి సంఘం

బాపట్ల, మార్చి 16

బాపట్లలో ఇండ్ల పన్నులు మొదలైన వాటిని అధికం చేయటం వలన, పౌరులు అనేక బాధలకులోను కావలసి వస్తున్నది ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు పన్నులు చెల్లించే వారంతా ఏకమై ఒక సంఘాన్ని నెలకొల్పుకో వలసిన అవసరం ఏర్పడింది. ఈ ఉద్దేశంలో ఈనెల 13 న బార్ అసోసియేషన్ సభ్యులు, తదితర పౌరులు సమావేశమై పన్నులు చెల్లించే వారి సంఘాన్నొక దానిని నెలకొల్పారు.

ఈ సంఘానికి తాత్కాలికంగా శ్రీ బి నారాయణ రావును అధ్యక్షుడుగాను, ఎ. రామకోటేశ్వరరావు పి కృష్ణమూర్తి సహాయ కార్యదర్శులుగను. శ్రీ డి కృష్ణయ్య పంతులు, శ్రీ కె. నాగేశ్వరరావు సభ్యులు గను ఎన్నుకొన్నారు

ఇతర సభ్యులను చేర్చుకొనేందుకు వారికి అధికార మిచ్చారు.

## పశుగణాంక వివరాలు సేకరణకార్యక్రమం

మహబూబాబాదు, మార్చి 15

పశుగణాన వివరాలు సేకరించే ఎన్యూమరటర్ల సూపర్‌వైజర్ల సమావేశం మొన్న స్థానిక సినిమాహాలులో జరిగింది జిల్లా గణంకాధికారి శ్రీ అస్థాన గణాంక వివరాలు ప్రాముఖ్యతను వివరించారు మహబూబాబాదు తహసీల్దారుకూడా ప్రసంగించారు. సమావేశానికి 150 మంది ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు హాజరయినారు.

మహబూబాబాదు, డోర్నకల్లు పట్టణాలను పటణ ప్రాంతాలుగాను తదితర గ్రామాలను గ్రామీణప్రాంతాలుగాను విభజించారు. గ్రామీణ ప్రాంతాల గణాంక [illegible] మంది ఎన్యూమరేటర్లు 28 మంది సూపర్‌వైజరు పట్టణ ప్రాంతాలకు 9 మంది ఎన్యూమరేటర్లు ఇద్దరు సూపర్‌వైజర్లు నియమితులయినారు గ్రామీణప్రాంతాలలో గణాంక సేకరణ కార్యక్రమాలకు తహసీలారు, పట్టణప్రాంతంలో పురపాలకసంఘం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు అధ్వర్యం వహిస్తారు. అలాగే అడవిప్రాంతంలో లెక్కల సేకరణకు రేంజి ఆఫీసరు అధ్వర్యం వహిస్తారు.

## గుడ్లపొడి ఫ్యాక్టరీ స్థాపనకు సంకల్పం

న్యూఢిల్లీ, మార్చి 15

ప్రయోగాత్మకంగా ఒక గుడ్లపొడి ఫ్యాక్టరీని స్థాపించాలన్న ప్రతిపాదనను తృతీయ ప్రణాళిక పథకాలలో చేర్చాలని నిర్ణయం గైకొనబడినదని లోక్‌సభలో వ్యవసాయ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప చెప్పారు. అయితే ఆ ఫ్యాక్టరీ ఎక్కడ స్థాపించాలనే విషయం ఇతర వివరాలు సమయానుకూలంగా నిర్ణయించబడతాయని అన్నారు.

## సింహళ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

కొలంబో, మార్చి 15

అవినీతి నేరం రుజువైన పార్లమెంటు సభ్యుల పౌరస్వత్వమును రద్దుచేయనందుకు ప్రభుత్వాన్ని అభిశంసించే ప్రతిపక్షాల విశ్వాస రాహిత్య తీర్మానాన్ని సింహళ పార్లమెంటు ఎగువ సభ నేడు 7 ఓట్ల తేడాతో ఓడించింది. తీర్మానానికిఅనుకూలంగా 9 మంది, ప్రతికూలంగా 16 గురు ఓటు చేశారు. ఇలాంటి అవిశ్వాస ప్రతిపాదననే యింతకు ముందు దిగువ సభ కూడ తిరస్కరించింది.

==*==

## ఉత్తరప్రదేశ్ శాసనసభకు కమ్యూనిస్టు అభ్యర్థులు

లక్నో, మార్చి 19

ఉత్తరప్రదేశ్‌నుంచి శాసనసభకు, పార్లమెంటుకు 200మందికమ్యూనిస్టు అభ్యర్థులు పోటీచేస్తారని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రూర్‌ఖండ్ రాయ్ అన్నారు.

పార్టి బలంగా ఉన్నచోట్ల వారు పోటీచేస్తారు.

## రవీంద్రకవీంద్రుని శతజయంత్యుత్సవాలు

రాజమండ్రి, మార్చి 16

మొన్న ఆదివారం గౌతమీగ్రంథాలయావరణలో పురపాలకాధ్యక్షులు శ్రీ నిడమర్తి వెంకట నరసింహం అధ్యక్షతను జరిగిన పురజన సమావేశంలో రానున్న మే 8 వ తేదీని రవీంద్ర కవీంద్రుని శతజయంత్యుత్సవం వైభవంగా జరపటానికి నిశ్చయించి అందుకుగాను పలువురు పురప్రముఖులతో ఒక కార్య నిర్వాహక సంఘాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ నిడమర్తి వెంకట నరసింహం అధ్యక్షులుగను కల్నల్ డి యస్ రాజు, డాక్టర్ కె ఎల్, నరసింహారావు డా॥ ఎ బి నాగేశ్వరరావు అనసరాల రామారావు దేవత రామమోహనరావు శ్రీ జి యస్ బాలజీదాస్ శ్రీమతి ఉదేపల్లి వివేకానంద దేవి, శ్రీమతి నోరి చంద్రమతీదేవి ప్రభృతులు ఉపాధ్యక్షులుగను, శ్రీ రామవ కళాసమితి కార్యదర్శి శ్రీ యాసంరెడ్డి వెంకటరావు ప్రధాన శ్రీ యాసంరెడ్డి వెంకటరావు ప్రధాన కార్యదర్శిగను శ్రీ పడాల రామారావు శ్రీ హెచ్. ఆర్. హితార్థి (సహాయకార్యదర్శులు) గాను మరి 100 మందికి పైగా పురప్రముఖులు సభ్యులుగా నిర్వహణ సంఘ ఏర్పరిచారు

## కోటాటకు దిగిన సింహళ పార్లమెంట్ సభ్యులు

కొలంబో, మార్చి 15

తమిళ ప్రజల భాషా హక్కులపై ఫెడరల్ పార్టి నాగిస్తున్న ఆందోళనను చర్చించేందుకు ప్రభుత్వ పార్లమెంటరీ పక్షం ప్రత్యేక సమావేశం ఒకటి నిన్న జరిగింది

శ్రీ యస్ డి బండార్ నాయకే అనే సభ్యుడు ఇటీవలే ఫెడరల్ పార్టి ఆందోళనను పరిశీలించేందుకు ఉత్తర రాష్ట్రాలలో పర్యటించి వచ్చాడు ఈ సభ్యుడు శ్రీ యం. పి. డి జూసా అనే మరో సభ్యుడు యీ ఆందోళన విషయమై వాదోప వాదాలకు దిగారు. మాట మాట పెరిగి ఒక సభ్యుడు రెండవ సభ్యుడు ముఖంమీద గుద్దాడు.

జూసా మీద చెయ్యి చేసుకొనాడిక బండార్ నాయకే తరువాత విల్పేరులతో మాట్లాడుతూ ఇదంతా ఒక తమాషా క్రింద కట్టేసి, తామిద్దరు స్నేహితులే నన్నారు.

ప్రభుత్వ పక్షం రెండు గంటలు సమావేశం జరిపి, ప్రధాని శ్రీమతి సిరిమావో బండార్ నాయకే కామన్వెల్తు ప్రధానుల సమావేశం నుంచి స్వదేశంతవరకు యీ భాషాసమస్యను ఖదిలీ పెయాలనీ; పార్టీ సభ్యులెవరు ఆ ప్రాంతాలలో పర్యటించకూడదని నిశ్చయించారు.

## మధ్యప్రదేశ్ శాసన సభనుంచి జన సంఘ సభ్యుల నిష్క్రమణ

భోపాల్, మార్చి 16

వి. కె సబ్లదా అనే సభ్యునికి ఒక వాయిదా తీర్మానం, మరొక హక్కుల తీర్మానం ప్రతి వాదించటానికి స్పీకర్ అనుమతినిరాకరించినందుకు మధ్యప్రదేశ్ శాసనసభలో జనసంఘ సభ్యులు నేడు సభనుంచి నిష్క్రమించారు తీర్మానపాఠాన్ని సభలో చదివించాలన్న సభ్యుని కోరికను కూడా స్పీకర్ త్రోసిపేశారు.

నిన్న సాయంకాలం భోపాల్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి అన్న కొన్ని మాటలను గురించి తన వాయిదా తీర్మానం. హక్కుల తీర్మానం తీసుకొనిరాబడినట్లు తెలుస్తున్నది.

## పార్లమెంటరీబృందం పరిశీలన

జబల్పూరు, మార్చి 14

గతమాసంలో జరిగిన కొట్లాట వల్ల నష్టపడ్డప్రాంతాలలో పార్లమెంటరీ బృందం తన ప్యటనను ముగించింది. ఈ బృందంలో 4గురు సభ్యులున్నారు. శ్రీ గ్యానిగురుముఖ్ సింగ్ ముసాఫిర్, డాక్టర్ సుశీల నాయర్, శ్రీ సురేంద్రమోహన్‌ఘోష్ శ్రీ అస్సార్‌కర్వాని యీ బృంద సభ్యులు.

వీరు ఇక్కడి వివిధ రాజకీయ పక్షాల నాయకులనుకూడా కలుసుకొన్నారు. పురప్రముఖులను, అధికారులనుకూడా కలుసుకొని చర్చించారు. ఇక్కడినుంచి వారు సాగర్ వెళ్ళుతున్నారు.

# సహకార బ్యాంకులద్వారా రైతులకు పరపతిసౌకర్యం

—:(o):—

## తూర్పుగోదావరిజిలా పర్యటనసందర్భంలో రిజర్వు బ్యాంకు ఉపగవర్నరు శ్రీ వెంకటప్పయ్య వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సామర్లకోట, మార్చి 16

సహకార బ్యాంకులద్వారా, రైతులకు పరపతిసౌకర్యం కల్పించేందుకు, రిజర్వుబ్యాంకు వ్యవసాయ పరపతిశాఖ నూరు కోట్లు వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నదని రిజర్వుబ్యాంకు ఉపగవర్నరు శ్రీ బుర్రా వెంకటప్పయ్య అన్నారు.

రిజర్వుబ్యాంకు ఉపగవర్నరు శ్రీ బుర్రా వెంకటప్పయ్య, సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ జి. చంద్రశేఖరం, భూమితనఖా బ్యాంకుల కార్యదర్శి శ్రీ దత్తాత్రేయులు, డివ్యాటిరిజిస్ట్రారు శ్రీ వి కోనయ్య కలిసి తుని పిఠాపురం, కొత్తపల్లి మొదలైన గ్రామాలలోని సహకార సంఘాలను యీ నెల 12 న సందర్శించారు

పాయకరావుపేట సహకార వ్యవసాయ, పారిశ్రామిక సంఘ డైరక్టర్ అధ్యక్షుడు శ్రీ పి యల్ యస్ రాజు వారిని తునిలో కలుసుకొని స్వాగతమిచ్చారు

నూతనంగా నెలకొల్పుతున్న చక్కెర ఫ్యాక్టరీని డివ్యాటిగవర్నరు సందర్శించారు. ఈ ప్రాంతాలలో కరువుపరిస్థితులు ఉండటంవల్ల యీ ఫ్యాక్టరీ నిర్వహణకు కావలసినవాటాధనాన్ని సేకరించలేకపోయామని. అందువల్ల రిజర్వుబ్యాంకువారు సహాయం చేయాలని ఫ్యాక్టరీనిర్వాహకులు ఒకనివేదికను సమర్పించారు

పారిశ్రామిక ఆర్థికసంస్థతో సంప్రదించవలసినదిగా శ్రీ వెంకటప్పయ్య సలహాఇచ్చారు.

ఇక్కడినుంచి వారు అన్నవరం దేవస్థానానికి వెళ్ళి, అక్కడ దేవస్థాన నూతన కాంటిన్ భవనానికి శ్రీ వెంకటప్పయ్య ప్రారంభోత్సవంచేశారు. దేవస్థానం మేనేజరు శ్రీ ఆర్. సి వెంకటరావు రిజర్వుబ్యాంకు ఉపగవర్నరుకు స్వాగతమిచ్చారు.

అక్కడినుంచి పిఠాపురం వెళ్ళి భూమితనఖాబ్యాంకును కలసి సహకార చెరుకు ఉత్పత్తిదారుల సంఘ కార్యాలయాన్ని సందర్శించారు. భూమితనఖాబ్యాంకు అధ్యక్షులు శ్రీ సాగిరాజు సత్యనారాయణరాజు వారికి స్వాగతవక్తం సమర్పించారు. ఇక్కడినుంచి వీరు కొత్తపల్లి వెళ్ళి స్థానిక చేనేతవారి సభలో ప్రసంగించారు. శ్రీ వెంకటప్పయ్య యీ ప్రాంతంవారి కావటంవల్ల వారికి ఇక్కడ అఖండ స్వాగతం లభించింది.

వ్యవసాయదారులకు సహకార బ్యాంకులద్వారా ఋణసౌకర్యం కల్పించేందుకు మూడేండ్లక్రితం చట్టాన్ని సవరించారనీ, రిజర్వుబ్యాంకుకు సహకార బ్యాంకులకు మధ్య విస్తృత సహకార సమన్వయాలు ఉండేందుకు ఒకసమావేశపథకాన్ని అమలుచేశారనీ శ్రీ వెంకటప్పయ్య చెప్పారు ప్రజలలో పొదుపు అలవాటును ప్రోత్సహించే, డిబెంచర్లను ప్రవేశపెట్టడానికి వివిధ సహకారసంస్థలమధ్య సహకారం ఉండాలన్నారు.

సహకారబ్యాంకులద్వారా, రైతులకు పరపతిసౌకర్యం కల్పించేందుకు, రిజర్వుబ్యాంకు వ్యవసాయ పరపతిశాఖ నూరుకోట్లు ఖర్చుపెడుతుందని శ్రీ వెంకటప్పయ్య విలేకరులతో అన్నారు.

ఇక్కడినుంచి శ్రీ వెంకటప్పయ్య కాకినాడవెళ్ళారు.

## సమితి సమావేశంలో పాల్గొనేయోచన లేదు

### కెన్నెడీ ప్రకటన

వాషింగ్‌టన్, మార్చి 15

న్యూయార్కులో ప్రస్తుతం జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో స్వయంగా పాల్గొనే ఆలోచన ప్రస్తుతానికి లేదని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ నిన్న యిక్కడ విలేఖరులతో అన్నారు.

## బరువుఎత్తే పందెంలో ప్రపంచ ఖ్యాతి

మియామీబీచ్, మార్చి 14

బరువుఎత్తే పందెంలో ప్రోయిడ్ పాటర్సన్, ఇంగెమర్ జాన్సన్‌ను అవలీలగా "రౌండ్"లో ఓడించి, తన ప్రపంచకీర్తిని నిలుపుకున్నాడు.

# బెల్లం రవాణాకు వాగెన్ల కొరత

## అనకాపల్లిలో 250 వాగెన్ల సరుకు నిల్వ

విశాఖపట్నం, మార్చి 15

వాగెన్లు సప్లయి లేక అనకాపల్లిలో 250 వాగెన్ల బెల్లం బుట్టలు రవాణా గాకుండా నిల్వ ఉండిపోయినాయి

ఇదిగాక, రోజూ 50 వాగెన్ల బెల్లపు బుట్టలు అనకాపల్లికి వస్తున్నాయి

నిన్నటి దినం వ్యవసాయ శాఖ డైరెక్టరు యిక్కడకు వచ్చి, పరిస్థితిని స్వయంగా అవగతం చేసుకొనేందుకుగాను అనకాపల్లి వెళ్ళారు.

ఇక్కడనించి. యీ నెలఖరు వరకైన, కనీసం రోజుకు 40 వాగెన్లు సప్లయిగానిచో, బెల్లం మార్కెట్‌లో విపరీతమైన మాంద్యం ఏర్పడే ప్రమాదం వున్నది.

## నూజిలీడులో అగ్నిమాపక కేంద్రం

నూజిలీడు మార్చి 18

ప్రాంతీయి అగ్నిమాపకదళ అధికారి శ్రీ శర్మ యిక్కడ తాత్కాలిక అగ్నిమాపక కేంద్రానికి నిన్నటిదినం ప్రారంభోత్సవం జరిపారు ఈ వసంగిరలనే, యిటి ఆంధ్రలో మరో మూడుచోట్ల తాత్కాలిక అగ్నిమాపక కేంద్రాలు నెలకొల్పుతారు.

బొంబాయి, మార్చి 16

విశ్వకవి దుగూర్‌కు స్మారకచిహ్నంగా రాష్ట్రంలో ఒక లలిత కళల అకాడెమీ స్థాపించాలని మహారాష్ట్రప్రభుత్వం సంకల్పించినది

## గుంటూరుజిల్లా కేంద్ర సహకార మార్కెటింగు సొసైటిపై విచారణ

### పూర్తి నివేదికను సభకు సమర్పించాలని సభాపతి రూలింగు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15

గుంటూరు జిల్లా కేంద్ర సహకార మార్కెటింగు సొసైటిపై జరిగిన విచారణ నివేదికను సహకారమంత్రి శ్రీ చంద్రమౌళి శాసనసభకు సమర్పించాలని ఇవాళ ఉదయం శాసన సభలో సభాపతి శ్రీ కాళేశ్వరరావు రూలింగు ఇచ్చారు.

సభా వ్యవహార సంబంధనలలోని 244 వ సంబంధనప్రకారం ఒక మంత్రి గాని, లేక ఒక సభ్యుడుగాని ఒక పత్రంనుంచీ ఏదైనా అంశాన్ని ఉదహరిస్తే, ఆ పత్రాన్ని సభకు సమర్పించాలని సభాపతి ఒక సాధారణ రూలింగు ఇచ్చారు.

## గ్రీన్‌లాండ్ అణుసౌకర్యం

అమెరికా సైనిక ఇంజనీర్లు ఇటీవలే ఒక కొత్తరకపు పరిశోధనా కేంద్రాన్ని నిర్మించారు అమెరికా డెన్మార్కు ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం ఫలితంగా దీనిని ఉత్తరధ్రువానికి 800 మైళ్ళ దూరంలో గ్రీన్‌లాండ్‌లో నిర్మించారు. సుమారు వందమంది అమెరికా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు ఇక్కడి వాతావరణాన్ని పరిశీలిస్తున్నారు. ఇక్కడ వివరితమైన చలి ఉంటుంది స్వేచ్ఛా ప్రపంచంలో చాలాదూరంలో ఏర్పాటైన మొదటి అణుశక్తి కేంద్రం ఇదే

1 ఇవరిని మనీభవింపచేసే యంత్రం: అణ్వస్త్రవిద్యుత్ యంత్రంలో ఇదొక భాగం. దీనిని గ్రీన్‌లాండులోని కాంప్ సెంచరీలో నెలకొల్పారు.



3 రియాక్టరు:-



2. కొనుగన్న విద్యుత్పాదక కేంద్రం: (1) ఉష్ణమాపక యంత్రం (2) అవిరి మనీభవింపచేసే యంత్రం (3) టర్బయిన్ జనరేటర్ (4) ఫీడ్‌వాటలు (5) రిక్టరు (6) కంట్రోలు కేంద్రం.

# ఒక పరిశ్రమకు ఒకే కార్మిక సంఘం

## రాజకీయపక్షాలు సహకరించాలని శాసన సభలో మంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 18

ఒక పరిశ్రమలో ఒకేకార్మిక సంఘం' ఏర్పడేందుకు అనుగుణ్యంగా వివిధరాజకీయ పక్షాలు ప్రభుత్వంతో సహకరించాలని కార్మికశాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, కార్మికశాఖ బడ్జెటు పద్దుపై జరిగిన చర్చకు జవాబుయిస్తూ విజ్ఞప్తి చేశారు.

రాజకీయ విభేదాలను, ముఠా రాజకీయాలను కార్మికరంగంలోకి ప్రవేశపెట్టనికూడా వారు కోరారు

మంత్రి సమాధానం చెప్పటానికి ముందు, చర్చను ముగింపుచేస్తూ ప్రతిపక్షనాయకుడు శ్రీ పి. సుందరయ్య మాటాడారు. కార్మిక సంఘానికి పరిగణనయిచ్చేముందు ఆయా పరిశ్రమలలో పనిచేసే కార్మికుల అభిప్రాయాన్ని రహస్యఓటింగ్ పద్ధతిని తీసుకోవాలని సూచించారు

ప్రభుత్వ పరిశ్రమలలో బయలుదేరే కార్మిక వివాదాలు పరిష్కారానికి రెండుదశల పరిశీలనాసంఘాల ఏర్పాటు సూచనను, కార్మికులకు జాతీయ సెలవుదినములకు సంబంధించిన ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్లు మంత్రిగారు తెల్పారు.

ప్రభుత్వ ముదరాలయాన్ని అడిగ్ మెట్టులో నిర్మింపనున్న నూతన భవనాలలోకి మార్చడానికి నిర్ణయమైందనీ, ఆ పరిసరాలలోనే పెన్సు కార్మికులకుగూడ గృహవసతి కల్పించుటకు నిర్ణయమైందనీ మంత్రిగారు వెల్లడించారు

కార్మిక సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు కేటాయించిన మొత్తాలు చాలా స్వల్పంగా వున్నాయంటూ ఇదంతా కళ్ళనీళ్లు తుడవటంతో సమానమని శ్రీ సుందరయ్య విమర్శించారు.

వివిధ కార్మిక వేతనాల సంఘాల నివేదికలను పూర్తిగా ప్రచురించి, ఆ సంఘాల శిఫారసులు అమలు జరపాలనీ, వేతనాలకు సంబంధించిన వివరాలను కేంద్ర సంస్థలకు గూడ అనువర్తించేలాగున, శాసనం చేయదగుననీ శ్రీ సుందరయ్య సూచించారు. రాజీ సంప్రదింపుల విధానం [illegible] వివాదాలను కార్మిక ట్రిబ్యూనల్స్ న్యాయస్థానాలకు విచారణకు తప్పక పంపుతూండాలని వారు సూచించారు.

పాంపత్సరిక పరిపాలనా నివేదికలో తయారౌతున్న తీరును శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు విమర్శించారు.

వస్తువుల ధరలను ప్రభుత్వం తగ్గించనైనా తగ్గించాలి లేదా కార్మికుల కరువు భత్యాన్ని పెంచాలనీ కాంగ్రెసు సభ్యుడు శ్రీ బి సి జి యం నరసింగరావు కోరారు.

స్త్రీలకుప్రత్యేకంగా ఉద్యోగసాధన కేంద్రాలు ఏర్పడాలని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ సూచించారు.

కార్మిక శాసనాలన్నింటినీ క్రోడీకరించి, వివరాలను రాజీగా పరిష్కరించే విధానాన్ని పటిష్ఠం చెయ్యాలని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ రాజగోపాలనాయుడు సూచించారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాధికారులు రాజీ సమాలోచనల ద్వారా జరిగిన నిర్ణయాలను సరిగా అమలు జరపటంలేదని శ్రీ వెంకటస్వామి విమర్శించారు. ఒక్కొక్క పరిశ్రమలో ఒకే కార్మిక సంఘం ఉండాలనే సూచనను శ్రీ టి అంజయ్య బలపరచారు.

చర్చ అనంతరం కార్మికశాఖ పద్దును శాసనసభ మంజూరుచేసింది.

## కేంద్ర ప్రభుత్వోద్యోగులకు విద్యాభ్యాసానికి సెలవు

హైదరాబాదు, మార్చి 17

వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వోద్యోగులకు విద్యాభ్యాసం నిమిత్తం ఇచ్చే సెలవు సౌకర్యాన్ని విస్తృత పరిచింది. క్రమబద్ధమైన విద్యా తరగతులకు హాజరుకాక పోయినప్పటికి శిక్షణ పర్యటనకూ వెళ్లడానికి కూడా యిప్పుడు యీ సెలవు ఇస్తారు. అయితే ఆ శిక్షణ లేదా ఆ పర్యటన ప్రభుత్వానికి లాభదాయకం కాగలదని లేదా ప్రభుత్వోద్యోగి కార్యరంగానికి సంబంధించినదని సిఫార్సు చేయబడాలి పబ్లిక్ అడ్మినిస్ట్రేషనుకు సంబంధించిన జ్ఞాన సముపార్జనకు యీ సెలవు మంజూరు చేయవచ్చును.

విద్యాభ్యాసానికై సెలవు వుచ్చుకొన్న ప్రభుత్వోద్యోగులు తిరిగి వచ్చిన తరువాత, ఆ సెలవుకాలంలో తమకృషిని గురించి ఒక పూర్తినివేదికను సమర్పించాలి.

ప్రభుత్వోద్యోగి పనికి సన్నిహితంగా నూలేదా సూటిగాను సంబంధంలేక పోయినప్పటికి అటి విజ్ఞాన పర్యటన ఆ ఉద్యోగి మనోవికాసానికి పనిపాటల పెంపుదలకు దోహదంచేసే పక్షంలో కేంద్ర ఆరిక మంత్రిత్వ శాఖలో సంప్రదించి అట్టి సందర్భాలను పరిశీలిస్తారు.

## గోదుమ రవాణాపై నిషేధాల సమస్య

### కేంద్ర ఆహార మంత్రి పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18

వివిధ మండలాల మధ్య గోధుమ రవాణాపై ఉన్న నిబంధనలను రద్దు చెయ్యాలన్న ప్రతిపాదనపై ఒకరి దశ పరిశీలన జరుగుతున్నదని కేంద్ర మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ అన్నారు. బియ్యం రవాణాపై గల నిషేధాలను ఎత్తివేసే ప్రసక్తి ప్రస్తుతానికి లేదని కూడా ఆయన అన్నారు ఆహార విషయాలపై పార్లమెంట్ సంప్రదింపుల సంఘం సమావేశంలో సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చిన సందర్భంలో ఆయన పై విధంగా అన్నారు. బియ్యం సరఫరా పరిస్థితిలో ఎప్పుడూ విపరీతమైన మిగులన్నది మన దేశంలోనే కాక ఇతర దేశాలలోకూడా లేదన్నీ, మన దేశంలో పరిస్థితి కొంత సంతృప్తికరంగా ఉన్న రవాణాపై నిషేధాలను ఎత్తివెయ్యడం వాంఛనీయం కాదనీ ఆయన అన్నారు ఒరిస్సా వంటి కోస్తా రాష్ట్రాలనుంచి మిగులు బియ్యాన్ని కేరళ వంటి తడుగు రాష్ట్రాలకు సముద్రమార్గంద్వారా రవాణా చెయ్యడానికి తమ శాఖ పథకాలను తయారు చేసిందని కూడా ఆయన తెలియజేశారు. వ్యవసాయదారుల వల్లనో సంఘం అపసర ద్రవ్యవ్యవహారం తనకు కలిగిందని [illegible] చేశారు.

నల్లగొండ, మార్చి 18

చిన్నమొత్తాల పొదుపు ఉద్యమం క్రింద నల్లగొండ జిల్లాలో గత ఆవరి నెలాఖరుకు రు. 447 వేలు సమాలైంది.

# ధరలు

## హైదరాబాద్ ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]

(ఫోన్ : 4255)

100 కిలోగ్రాముల తూకంలో

శనివారం, 18-3-1961

| | | |
|---|---|---|
| నన్న బియ్యం | 65.00 | 75.00 |
| నన్నబియ్యం కొ॥ | 59-00 | 65.00 |
| ముతక బి॥ | 53-00 | 54-00 |
| అక్కుళ్ళు(కొ॥) | 55.00 | 60.00 |
| అక్కుళ్ళు (పా॥) | 57.00 | 60.00 |
| 19 నెంబరు బి॥ | 56.00 | 57.50 |
| 24 నెం. బి॥ | 66 00 | 67.00 |
| యస్.కె.కె. బి॥ | 62 00 | 65.00 |
| కుసుమ బి॥ | 57.00 | 60.00 |
| డి బి. | 60.00 | 61.00 |
| కె. 12 బి॥ | 60.00 | 61.00 |
| తెల్ల జొన్నలు | 40.00 | 42.50 |
| చక్కీ జొన్నలు | 29.50 | 34.00 |
| పచ్చ జొ॥ | 34.00 | 35.00 |
| పసుపు | 85.00 | 89.00 |
| కందులు | 41.50 | 42.00 |
| ఎర్ర కందులు | 87.00 | 88.00 |
| పెసలు | 54 00 | 58.00 |
| మినుములు | 58 00 | 54 50 |
| సెనగలు | 47.50 | 49.00 |
| ఉలవలు | 31 00 | 32.00 |
| బెల్లం | 30 00 | 40.00 |
| మిర్చి | 100.00 | 150.00 |
| చింతపండు | 58.00 | 72.00 |
| ఉలిగడ్డ | 11.00 | 16 00 |
| గోధుమ | 59.00 | 62.00 |
| ఎర్ర గోధుమ | 50.00 | 54.00 |
| మక్క గోధుమ | 59 00 | 62.00 |
| కుసుమలు | 55 00 | 58.50 |
| నువ్వులు | 185.00 | 156.00 |
| ఇలాచివలుకు | 80 00 | 90.00 |
| ,, పెద్దది | 118.00 | 121.00 |
| ఆముదాలు | 65.00 | 68.50 |
| పత్తిగింజలు | 84 50 | 86.50 |
| నూనె 10 కి.గ్రా | 22.69 | — |
| పెద కందిపప్పు | 56.00 | 57.00 |
| చిన్నకందిపప్పు | 51.00 | 52.00 |
| మినప పప్పు |

జాతీయ హాకీ ఛాంపియన్ షిప్పు పైనల్సులో గెలుపొందిన రైల్వేజట్టు, పైనల్సులో పరాజితులైన పంజాబ్ జట్టు క్రీడాకారులతో కలసి రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి తీసుకున్న చిత్రం

## ఉన్ని స్మారక ఫుట్ బాల్ టోర్నమెంట్సు

### ఫైనల్సుకు మద్రాసు హైదరాబాద్ జట్లు చేరిక

క్విలన్, మార్చి 18

ఉన్ని స్మారక ఫుట్‌బాల్ టూర్నమెంట్సులో మైసూరు జట్టును ఓడించి హైదరాబాదు సెంట్రల్ పోలీసు జట్టు ఫైనల్సుకు చేరుకుంది. ఆదివారం యీ హైదరాబాద్ జట్టు మద్రాసు జట్టుతో ఫైనల్సు ఆడవలసి ఉంటుంది.

## ఈతలో శిక్షణకు ప్రత్యేక శిబిరం

హైదరాబాద్ మార్చి 18

ఆంధ్రప్రదేశ్‌లోని ఈతగాళ్ళకు శిక్షణ నిచ్చేందుకు, ఒక శిబిరం. ఏప్రిల్ నెల ఆఖరు వారంలో ఇక్కడ నిర్వహించబడుతుంది.

ఉద్యోగులకు పోటీలలో పాల్గొనే వారికికూడా ప్రత్యేక శిక్షణ నిస్తారు.

విద్యార్థులు, పోలీసులు కూడా ఈ శిక్షణను పొందవచ్చు. పోటీలద్వారా ఎన్నిక చేసిన 70 మందికి మాత్రమే ఈ శిబిరంలో శిక్షణ ఇవ్వబడుతుంది

ఈ శిబిరం 25 రోజుల పాటు జరుగుతుంది.

## అమెరికన్ చింపాంజీ

ఇటీవల అమెరికా అంతరిక్ష వాహనంలో వ్యోమయానం చేయించి తిరిగి భూమికి సురక్షితంగా రప్పించిన చింపాంజీ కోతి తొలి వ్యోమయాత్రికులలో ఒకరైన ఈ చింపాంజీ యాత్ర అనంతరం కులాసాగా పేటికలోనుంచి దిగి వస్తున్నది.

## తూర్పు నదీ జలాల పంపిణీపై అధికారుల పరిశీలన

### ప్రధాని నెహ్రూతో చర్చలలో అంగీకారం

### అయూబ్‌ఖాన్ ప్రకటన

లండన్, మార్చి 18

తూర్పు పాకిస్తాన్‌లోకి ప్రవహించే భారతనదుల నీరును వినియోగించుకునే సమస్యపై ఉభయ విదేశాల అధికారులు పరిశీలన జరపాలని ప్రధాని నెహ్రూతో తాము జరిపిన చర్చలలో అంగీకరించటం జరిగినదని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న యిక్కడ వెల్లడించారు.

పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతున్న అయూబ్ ఈ జలాల పంపిణీ ఏ నూత్నాలపై జరగలనే, విషయమై ఉభయదేశాల అధికారుల మధ్య స్థూలంగా అంగీకారం కుదరగలదని ఆశాభావాన్ని ప్రకటించారు. వివరాలు తరువాత రూపొందించుకోవచ్చునన్నారు. ఈ ప్రాంతంలో ఉభయ దేశాలు ప్రాజెక్టులు తలపెట్టాయని కూడా ఆయన అన్నారు.

### నిరాయుధీకరణ చర్చలలో చైనాకు ప్రాతినిధ్యం

ప్రాక్పశ్చిమ నిరాయుధీకరణ చర్చలలో చైనాకు ప్రాతినిధ్యం ఇవ్వాలని, ఐక్యరాజ్య సమితిలో చైనా సభ్యత్వ సమస్యనుకూడ పరిశీలించాలని అయూబ్‌ఖాన్ అన్నారు. చైనాలేనిదే నిరాయుధీకరణ చర్చలు మొదలగునవన్నీ వ్యర్థమనిఅన్నారు.

దక్షిణాఫ్రికా తనజాతి విచక్షణ విధానానికి స్వస్తి చెప్పినట్లయితే కామన్వెల్త్‌లో పునః ప్రవేశించటానికి అభ్యంతరం ఏమీ ఉండదని అయన అన్నారు.

## ఇండోనేషియాకు చిక్కు పరిస్థితి

### సంభవమని మలయా ప్రధాని అభిప్రాయం

లండన్, మార్చి 18

పశ్చిమ న్యూగినీ విషయంలో వచ్చిన అభిప్రాయ భేదాల దృష్ట్యా ఇండోనేషియా నెదర్లాండ్సుతో తన సంబంధాలను తెంచి వేసుకున్నందున ఆ దేశం కొన్ని చిక్కులను ఎదుర్కొనక తప్పదని మలయా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్ నేడిక్కడ అన్నారు.

పశ్చిమ న్యూగినీని ధర్మ కర్తృత్వం క్రింద ఉంచాలన్న తన ప్రతిపాదనను ఉభయ దేశాలు తిరస్కరించిన దృష్ట్యా తాను చెయ్యగలిగినది ఏదీ లేదని అయన వివరించారు ఇండోనేషియాలో ఎటువంటి చిక్కులైనా ఉత్పన్నమైతే ఇతర దేశాలు కలుగజేసుకునే అవకాశం ఉన్నదనీ దీనివల్ల ఎవరికి ప్రయోజనం కలుగదనీ అయన అన్నారు.

## దక్షిణాఫ్రికా బ్రిటన్ సంబంధాలు

### డాక్టర్ వెర్వర్డ్ ఆశాభావం

లండన్, మార్చి 18

కామన్వెల్తు, నుంచి తాము ఉపసంహరించుకున్న ఫలితంగా బ్రిటన్‌లో తమ సంబంధాలు అభివృద్ధి కాగలవని దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ వెర్వర్డ్ నేడిక్కడ అన్నారు. తమ ఉపసంహరణ ఫలితంగా జాతి విచక్షణ విషయంలో ఉభయ వర్గాలను సంతృప్తి పరచడానికి ప్రయత్నించవలసిన బెడద బ్రిటన్‌కు తీరిపోగలదని అయన వివరించారు.

ప్రధానుల సమావేశం సందర్భంలో కొందరు సభ్యులు తమపట్ల శతృత్వంవహించి నిందించడం జరిగిందని అయన అన్నారు. ఈ సమావేశంలో ఎవరు ఏమన్నది వివరించడం మర్యాదకాదని అయన వివరించారు

### మలయా ప్రధాని సంతృప్తి

కామన్‌వెల్తు నుంచి ఉపసంహరించుకోనాలని దక్షిణాఫ్రికా చేసిన నిర్ణయంపట మలయా ప్రధాని తుంకూ అబ్దుల్‌రహమాన్ నేడు సంతృప్తిని ప్రకటించారు. ఈ పరిణామం ఫలితంగా కామన్వెల్తు చాలా బలపడిందని అయన వివరించారు.

## విదేశీ విలేకరులపై రష్యాలో నిర్బంధాల సడలింపు

బాన్, మార్చి 18

రష్యాలో ఉండే విదేశాల ప్రతికా విలేకరులు తమ పత్రికలకు పంపే వార్తల వ్రాతులను ముందుగా ప్రభుత్వానికి సమర్పించవలసిన అవసరం ఇక ఉండదని ఇచ్చటి సోవియట్ దౌత్య ప్రతినిధులు నేడిక్కడ వెల్లడించారు. తమ వార్తలను పంపుకొనడానికి టెలిఫోన్లను వినియోగించుకొనవచ్చని గూడా వీరు వివరించారు. అయితే ఏవిలేకరైనా తమ దేశాన్ని దూషించే పక్షంలో అవ్యక్తిని పంపివేయడం జరుగుతుందని మాత్రం అయనఅన్నారు.

## ఖాదీ, గ్రామోద్యోగ పరిశ్రమలు

### ప్రజాదరణకై కమిషన్ అధ్యక్షుని విజ్ఞప్తి

నాగపూరి, మార్చి 18

ఖాదీ, గ్రామోద్యోగ కమిషన్ అధ్యర్యంలోని పరిశ్రమలలో తయారైన సరకులను ప్రజలు ఇతోధికంగా ప్రోత్సహించాలని ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ అధ్యక్షుడు శ్రీ వైకుంఠభాయ్ మెహతా నేడిక్కడ విజ్ఞప్తి చేశారు. ఈ కమిషన్ విక్రయశాలలో అమ్మకాలు పెరుగుతున్నందుకు అయన తన సంతృప్తిని ప్రకటించారు ఖాదీని, అటువంటి ఇతర వస్తువులను ప్రోత్సహించడంద్వారానే దేశంలో ఉన్న అసంఖ్యాకులైన పాక్షిక నిరుద్యోగుల సమస్య సుకొంతవరకు పరిష్కరించడం సాధ్యంకాగలదనిఅయనవివరించారు స్థానిక, ఖాదీ గ్రామోద్యోగ విక్రయశాలకు వార్షికోత్సవాలకు అధ్యక్షత వహించిన సందర్భంలో ప్రసంగిస్తూ అయనపై విధంగా అన్నారు.

## గుర్గాగ్రామంలో సాయుధ దోపిడీ

### ఒకనిహత్య 8 మందికి గాయాలు

కాన్పూరు, మార్చి 18

సాయుధ దోపిడిగాండ్రు కొందరు ఈనెల 15 వ తేదీ రాత్రి ఇక్కడికి సమీపంలోఉన్న గుర్గా గ్రామంలోని ఒక రైతు ఇంటిపై దాడిచేసి ఒకనిని చంపేశారు.

ఈ దోపిడిగాండ్రు ఆ రైతు యింటిపై దాడిచేసినప్పుడు గృహయిజమాని కనపడకపోగా అతని తమ్ముని బంధించి ఇంటిలోఉన్న విలువైన వస్తువులను, తాళం చెవులను ఇవ్వవలసిందిగా కోరారు. త్వరలో అతనిపై కిరసనాయిలుపోసి నిప్పంటించారు. వీరిని ఎదిరించటానికి వచ్చిన మరోఎనిమిదిమందిపై కూడా వీరు కాల్పులుజరిపి, గాయపరచారు.

## పంత్ ద్వాదశ క్రియలు

న్యూఢిల్లి, మార్చి 18

కీర్తిశేషుడు గోవింద వల్లభ్‌పంత్ ద్వాదశ క్రియ నేడిక్కడ జరిగినది. ఉదయం కర్మ కాండ పూర్తియిన అనంతరం మధ్యాహ్నం గీతా పఠనం జరిగినది రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ శ్రీ మొరార్జీదేశాయి లాల్‌బహదూర్ శాస్త్రి ప్రభృతులు హాజరైనారు.

## జనుము మిల్లుల విషయమై వదంతులు

### సంఘం కార్యదర్శి ఖండన

కలకత్తా, మార్చి 18

జనము కొరత కారణంగా దేశంలోని జనపనార మిల్లులలో అధిక భాగం మిల్లులను మూసివెయ్యవలసి వస్తుందని ప్రచార మౌతున్నవదంతులను జనపనార మిల్లుల యజమానులసంఘం కార్యదర్శి నేడు ఖండించారు. ముడిజనుము కొరత దృష్ట్యా ఉత్పత్తి కార్యక్రమం కొన్ని మార్పులు అవసరమై మూసివేత ప్రసక్తి రాదని అయన వివరించారు.

## కేరళలో బ్యాంకుల విలీనం సమస్య

### కేంద్రంతో చర్చలకై ఉప ముఖ్యమంత్రి శ్రీ శంకర్ ఢిల్లీ ప్రయాణం

ట్రివేంద్రం, మార్చి 18

కేరళలో మీరాటోరియం ప్రకటించబడ్డ బ్యాంకుల విలీనం త్వరితగతిలో జరిపించడానికి తగు చర్యలు తీసుకొనాలనీ, పాలై బ్యాంకును రద్దు చెయ్యడానికి జరుగుతున్న చర్యలు తప్పించాలనీ కేంద్రాన్ని కోరడానికి గాను కేరళ ఉప ముఖ్యమంత్రి శ్రీ శంకర్ నేడిక్కడనుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు. మారిటోరియం గడువు నేటితో ముగియనున్నదనీ, ఈ పాటికి ఈ బ్యాంకుల విలీనం పూర్తియి వీటి స్థానం కొత్త బ్యాంకు నేడు అవతరించవలసి ఉన్నదనీ అయన అన్నారు. అసలు ఈ వ్యవహారం అంతా 15 రోజుల క్రితమే ముగుస్తుందని భావించినా ఇంతవరకు ఏమీతేల లేదనీ అయన అన్నారు. ఈ విషయంపట్ల ప్రజలు ఎక్కువ ఆతృతను చూపుతున్నందువల్ల తక్షణ చర్యలు అవసరమని కేంద్రానికి నచ్చ చెప్పడానికే తాను ఢిల్లీ వెడుతున్నానని అయన అన్నారు: పాలై బ్యాంకు విషయంలో కూడా మారటోరియం ప్రకటించి దానిని పునరుద్ధరించే అవకాశాలను పరిశీలించమని కూడా తాను కేంద్రాన్ని కోరగలనని అయన వివరించారు. పాలై బ్యాంకును తిరిగి తెరిచే పరిస్థితిలో ప్రభుత్వంకూడా పెట్టుబడిని సమకూర్చడంలో తగు పాత్ర వహించగలదని అయన వివరించారు. ఈ నెల 21 వ తేదిని ప్రధానినెహ్రూ తిరిగి రానున్నందున అయనతోకూడా తాను చర్చలు జరపగలనని శ్రీ శంకర్ అన్నారు.

హైదరాబాదు, మార్చి 18

శాసనసభ పరిసరాలలో సభలు ఉరేగింపులు ఏవీ కూడ 20 తేదీ నుంచి 25 తేదీ వరకు జరుగటానికి వీలులేకుండా పోలీసు కమిషనర్ ఉత్తర్వు చేశారు.

## గోవాలో పోర్చుగీసు పాలన

(1వ పేజీ తరువాయి)

సాగిస్తున్నదని అన్నారు.

అమెరికా చేస్తున్న సహాయం అయా దేశాల ప్రజలకంది, వారి రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిస్థితి బాగుపడాలని అమెరికా వాంఛిస్తున్నదన్నారు.

### భారత - చైనా వివాదం

భారత - చైనా వివాదాన్ని ప్రస్తావించి, చైనా దురాక్రమణ చేసిందని, యీ దురాక్రమణను తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు శ్రీ హారిమన్. "భారత అధికార బృందం తమ నివేదికను సమర్పించారు. దీనిని మేము పరిశీలిస్తాము. దీనిని పరిశీలించిన తరువాత మాకింకా స్పష్టమైన అభిప్రాయాలుంటాయి టిబెట్‌లో చైనా చేసిన దురాక్రమణ అమెరికా ప్రజలకు విభ్రాంతి కలిగించింది. భారతదేశంపై చైనా చేసిన దురాక్రమపట్ల మేము ఆందోళన చెందుతున్నారు." అన్నారు. హారిమన్.

### కాంగో

కాంగో సమస్యకు ప్రస్తావించినాటో ఒడంబడికకు కాంగోతో సంబంధం లేదని యూరపియన్ దేశాలమీద దురాక్రమణలు జరిగితే దానిని ఎదుర్కొనేందుకు నాటో ఒడంబడిక చేసుకొన్నారని అన్నారు.

కాంగో సమస్య సమితిలో ఉన్నదనీ, భద్రతా సంఘం హామర్షల్డు కాంగోలో అనుసరిస్తున్న విధానాన్ని పూర్తిగా సమర్థిస్తున్నదనీ అంటూ, భారతదేశం కాంగోకు సైన్యాలను పంపినందుకు తన హర్షాన్ని వెలిబుచ్చారు.

### దక్షిణాఫ్రికా

కామన్వెల్తు సభ్యత్వం కోసం దక్షిణాఫ్రికా పెట్టుకొన్న దరఖాస్తు ఉపసంహరణను గురించి ప్రస్తావించగా, ఇదంతా కామన్వెల్తు దేశాలకు సంబంధించిన వ్యవహార మన్నారు.

సమితి ధర్మకర్తృత్వ సంఘంలో అమెరికా ప్రతినిధి జాతి విచక్షణ విధానాన్ని ఖండిస్తూ చేసిన ప్రసంగాన్ని ప్రస్తావించి, అమెరికా జాతి విచక్షణకు వ్యతిరేకి అన్నారు.

కృష్చేవ్-నిక్సన్ సమావేశాన్ని గురించి ప్రశ్నించగా తనకేమీ తెలియ దన్నారు.

నెహ్రూఅమెరికాసందర్శిస్తారాఅని అడుగగా ఆ విషయంపై ప్రసక్తి ఏమీ ఇంతవరకూ లేదనీ, కానీ కెన్నెడి నెహ్రూను కలుసుకోవాలనే భావిస్తున్నారని తాను అభిప్రాయపడుతున్నానని అన్నారు. మొత్తం మీద ఇది జరుగుతుంది కాని, ఆ విషయమై ఇప్పుడు మాత్రం ప్రసక్తి ఏమీలేదనీ అన్నారు శ్రీ హారిమన్

## బహుమతిపత్రాల సప్తాహం

### 22 వ తేది ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, మార్చి 18

బహుమతి పత్రాల యోజనాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఒక సప్తాహ కార్యక్రమం జంటనగరాలలో ఏర్పాటైంది. ఈ సప్తాహ కార్యక్రమాన్ని 22 వ తేదీ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి శ్రీ నంజిలయ్య ప్రారంభిస్తారు. సికింద్రాబాదులో ఆ మర్నాడు మేయర్ శ్రీ దుసాజ్ ప్రారంభిస్తారు. బహుమతిపత్రాల వారంలో హైదరాబాద్‌లో రు 10 లక్షలు, సికింద్రాబాదులో 5 లక్షలు విలువగల బహుమతి పత్రాలు విక్రయించటం లక్ష్యంగా పెట్టుకొని ప్రచారంకార్యక్రమం ఉధృతంగా కొనసాగుతుంది.

బహుమతిపత్రాలవిక్రయాన్ని వుధృతంగసాగిచేందుకు ఇద్దరుకార్పొరేషన్ సభ్యులు, ఇదరు అధికారులు, ఇద్దరు స్థానికప్రజానాయకులు, ఒక మహిళా కార్యకర్తతోకూడిన 58 ప్రచార బృందాలు ఆయా వార్డులలో ఈ వారంరోజులు పర్యటిస్తారు.

## మురికి వాడలలో మేయర్ కార్యాలయం

హైదరాబాదు, మార్చి 16

నగరపాలక సంమాధ్యక్షుడు శ్రీ వేద ప్రకాశ్ దుసాజ్ జనసామాన్యంతో సన్నిహితంగా వుండేందుకు ఒక నూతన కార్యవిధానాన్ని అనుసరించుటకు నిశ్చయించుకున్నారు.

దీని ప్రకారం, ప్రతి నెలా, ఒక్కొక్క మురికివాడలో రోజల్లా మకాంవేసి, అక్కడ తను కార్యాలయ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ప్రజలను యీ మకాం కార్యాలయంలోనే దర్శనం యిచ్చి, వారి కష్టసుఖాలను విచారిస్తారు.

ఈ విధంగా ఏర్పడే తొలి 'మేయర్ మకాం కార్యాలయానికి' రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం జేస్తారు. మేయర్ మకాం కార్యాలయం పరిసరాలంతా పరిశుభ్రంగా వుంచుటకు కార్పొరేషన్ ఆరోగ్యశాఖ వారు ప్రత్యేకంగా శ్రద్ధ వహించి కృషిచేస్తారు.

నేపవల్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలలో గెలుపొందిన సర్వీసెస్ జట్టుకుచెందిన జస్వంతసింగ్‌కు గవర్నర్ శ్రీ నవాబ్ ఉబరాయ్ కప్పును బహూకరిస్తున్న దృశ్యం.

## ప్రాచ్య దేశాలకు ప్లాస్టిక్ వస్తు ఎగుమతుల ప్రోత్సాహం

### భారత వాణిజ్య ప్రతినిధుల పర్యటన

బొంబాయి, మార్చి 18

భారత దేశంలో తయారౌతున్న ప్లాస్టిక్కు, లినోలియం సామాగ్రిని ప్రాచ్య దేశాలకు విస్తారంగా ఎగుమతి చేయడానికి గల మార్కెట్ అవకాశాలను పరిశీలించేందుకు ఎగుమతి ప్రోత్సాహక మండలి ప్రతినిధులు నలుగురు వచ్చే శుక్రవారం తూర్పు దేశాల పర్యటనకై బయలుదేరి వెళ్ళనున్నారు.

ఈ ప్రతినిధి వర్గం వారు బర్మా, తాయిలాండు, ఫిలిప్పయిన్సు, వియత్నాం, జపాన్, హాంకాంగ్, సింగపూర్‌లలో పర్యటించెదరు.

యీ ఎగుమతి ప్రోత్సాహక మండలి, లోగడనే నానాదేశాలకు నాలుగు ప్రతినిధి వర్గాలను పంపింది. జపాన్, హాంకాంగ్‌లలోని పారిశ్రామిక వేత్తలను, కలుసుకొని అక్కడి పరిశ్రమాగారాలను పరిశీలించి, భారతీయ ప్లాస్టిక్ వస్తువుల నాణ్యతను, ప్రామాణ్యాన్ని పెంచడానికి గల మార్గోపాయాలను గూడా యీ ప్రతినిధి వర్గం అన్వేషింప గలదు. భారత దేశంలో యీ పరిశ్రమల అభివృద్ధికి జాపానీ యంత్రాలు, సాంకేతికజ్ఞులు ఎంతవరకు ఉపయోగపడతారు అనే విషయమున్నూ, వారికి ఇండియాలోగల ఉద్యోగావకాశాల విషయం గూడా యీ ప్రతినిధులు సమాలోచించనున్నారు.

తీపడియాలో ఏటారు 16 కోట్లు విలువగల ప్లాస్టిక్ సామాగ్రి ఉత్పత్తి అవుతుందనీ, ఐతే అందులో రు 75 లక్షలు విలువగల సరుకు మాత్రమే ఎగుమతి అవుతున్నది. 1965-66 కు ఈ వస్తువుల ఎగుమతిని రు 2 కోట్లకు పెంచటం లక్ష్యంగా పెట్టుకున్నారు.

ప్లాస్టిక్, లినోలియం ఎగుమతుల ప్రోత్సాహక మండలి అధ్యక్షుడు శ్రీ ఆర్. యస్. దేశాయి నేడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, ప్లాస్టిక్ పరిశ్రమకు సంబంధించిన యంత్రాలు దిగుమతికి అనుమతించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించినట్లు వెల్లడించారు. ఎంత విలువగల యంత్ర సామాగ్రిని దిగుమతి చేసుకుంటారో, అంత విలువగల సామాగ్రిని అయా పరిశ్రమల వారు నిర్ణీత కాలంలో ఎగుమతి చేయవలసివుంటుందనే షరతుకు లోబడి యీ యంత్రాల దిగుమతికి అనుమతించ వలసిందిగా సూచించినట్లు వారు వివరించారు.

దక్షిణ అమెరికా దేశాలకు గూడ ఫారత ప్లాస్టిక్, లినోలియం సరుకుల ఎగుమతులను గల అవకాశాలను యీ మండలి పరిశీలించగలదని శ్రీ దేశాయ్ తెల్పారు.

## కాంగ్రెస్ సంస్థలో యువకులకు స్థానం

### ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త విజ్ఞప్తి

అలహాబాద్, మార్చి 18

కాంగ్రెస్ సంస్థలో పనిచేసే అవకాశాన్ని యువతరానికి ఇతోధికంగా కల్పించడం ద్వారా సంస్థను బలపరచమని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు ముఖ్యమంత్రి అయిన శ్రీ సి. బి గుప్త నేడిక్కడ విజ్ఞప్తి చేశారు. వృద్ధులైనవారు పదవులకు అంటిపెట్టుకొని ఉంటున్నారన్న విమర్శ కొంతవరకు వాస్తవమేననీ, బాధ్యతల స్వీకరణకు తగిన వారమని నిరూపించుకొనడంద్వారా ఈ పదవులను కైవసం చేసుకునే బాధ్యత యువకులదేననీ అయన అన్నారు. ప్రభుత్వం లంచగొండితనాన్ని నిరోధించలేకపోయినదన్న విమర్శను అయన ప్రస్తావించి, ఈ విషయంలో ప్రభుత్వం అనేక చర్యలను తీసుకున్నా లంచగొండితనం పూర్తిగా నిర్మూలం కాలేదనీ, ప్రజలుకూడా తమ విధిని గుర్తించి ప్రభుత్వంతో సహకరించినప్పుడే అది సాధ్యంకాగలదనీ అయన అన్నారు.

## సౌవన్న ఫౌమా ఢిల్లీకి రాక

న్యూఢిల్లి, మార్చి 18

లావోస్ మాజీ ప్రధాని సౌవన్న ఫౌమా ఈ త్రి ఢిల్లీ చేరుకున్నారు.

ప్రధాని నెహ్రూకు, భారత ప్రభుత్వానికి, లావోస్‌లోని నిజ పరిస్థితిని తెలియ జెప్పేందుకే తాను ఇండియాకు వచ్చినట్లు పాలం విమానాశ్రయంవద్ద పత్రికా విలేకరులతో అన్నారు. కాంబోడియా అధిపతి సూచించిన చతురశ్ర రాజ్యసమావేశ ప్రతిపాదనకు భారత్ అంగీకరాన్ని సాధించుటకు తాను వచ్చినట్లుగూడా వివరించారు.

జెనీవా సమావేశం రాజ్యాలను గురించి ప్రశ్నించగా, 'అదంతా గత చరిత్ర' అన్నారు.

ఇపుడు వెంటనే లావోస్ సమస్యపై అంతర్జాతీయ విమానేశం (14 రాజ్యాలది) కొత్తగా జరగాలనీ, ఆ సమావేశంలో అంతర్జాతీయ పరిశీలక సంఘాన్ని నియమించాలనీ, ఆ సంఘం చతుర్దశ రాజ్య సమావేశం ఆదేశాలననుసరించి పనిచేయాలనీ సౌవన్నఫౌమా సూచించారు. ఈ [illegible] అంతర్జాతీయ పరిశీలక సంఘంద్వారా లావోస్‌లో యుద్ధ విరమణను సాధించుటకు ప్రయత్నిస్తున్నట్లు [illegible] నాలుగు రోజులుండి, మంగళవారం కెయిరోమీదుగా మాస్కోకు బయలు దేరి వెళ్తారు. ఆయనతోపాటుగా మాజీ రాజ్య వ్యవహార మంత్రి మంత్రి గూడా ఉన్నారు. పాలం విమానాశ్రయం వద్ద విదేశాంగ శాఖ అధికారులు, రష్యా, చైనా, పోలండ్, చెకోస్లోవేకియా, వియత్నాం దౌత్య ప్రతినిధులు స్వాగతం చెప్పారు.

## లావోస్‌పై నోంపెన్ చర్చల వైఫల్యం

### ప్రభుత్వ ప్రతినిధివర్గం వియెంటియేన్ తిరిగిరాక

వియంటియేన్, మార్చి 18

నోంపెన్‌లో లావోస్ ప్రభుత్వ ప్రతినిధి వర్గానికి ప్రిన్స్ సౌవన్నఫౌమాకు మధ్య ఇటీవల జరిగినచర్చలు పూర్తిగా విఫలమైనా యని ఇక్కడ ప్రకటించబడినది.

ముగ్గురు మంత్రులతో కూడుకున్న లావోస్ ప్రతినిధివర్గంగురువారం రాత్రి వట్టిచేతులతో ఇక్కడికి తిరిగి వచ్చినది.

యీ విషయంపై నిన్న మంత్రివర్గం నాలుగుగంటలసేపు చర్చలు జరిపి చిరకాలంగా అపరిష్కృతంగా ఉండిపోయిన లావోస్ ప్రతిష్టంభనకు ఇక అంతర్జాతీయ పరిష్కారం ఒక్కటే మార్గమన్న అభిప్రాయానికి వచ్చినది.

మార్చి 10 వ తేదిన నోంపెన్‌లో తనను కలుసుకొన్న ప్రతినిధివర్గానికి ఇచ్చిన హామీకి విరుద్ధంగా ప్రిన్స్ సౌవన్న ఫౌమా ప్రపంచపర్యటనపై వెళ్ళిపోవటాన్ని మంత్రివర్గం తీవ్రంగా ఖండించినది.

## నిర్పూర్ కార్మికుని కొట్టిన నేరం

### ఐదుగురికి శిక్ష

నిర్పూరు, మార్చి 18

తమతోటి కార్మికుడు రామారావును 1959లో అక్టోబర్ 14 తేదిన కొట్టారనే నేరం పై ఐదుగురు ఐ. ఎన్. టి. యు సి. కార్మికులకు స్థానిక మున్సిఫ్ మేజస్ట్రేటు తలా మూడు నెలలు శిక్ష విధించారు.

## పంపాతీరంలో శబరి జల విద్యుత్కేంద్రం

### నిర్మాణానికి శ్రీ గిరి ప్రారంభోత్సవం

పంపాతీరం, కేరళ మార్చి 18

కేరళ పారిశ్రామికాభివృద్ధికి నిర్ణయమైన వివిధ పథకాల నిర్వహణకు విదేశాలవారు శాయశక్తుల తోడ్పడాలని గవర్నర్ శ్రీ వి వి గిరి నేడు విజ్ఞప్తిచేశారు.

పంపానదిపై శబరీ జల విద్యుత్కేంద్రం నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కేరళ పారిశ్రామికాభివృద్ధికి భారతప్రభుత్వం తన శక్తికొలది తోడ్పడగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రు. 25 కోట్లుగా అంచనా వేయబడింది. జల విద్యుత్ శక్తి, దక్షిణాదిరాష్ట్రాలలో కేరళకే అత్యధికంగా ఉన్నదనీ, అన్ని జల, విద్యుత్పథకాలను సక్రమంగా పూర్తిచేసి, నిర్వహిస్తే, కేరళకే గాక, మైసూరు, మద్రాసు రాష్ట్రాలకుగూడా విద్యుచ్ఛక్తిని కేరళ సప్లయిచేయగలదని శ్రీ గిరి అన్నారు. ఈ శబరీ ప్రాజెక్టువల్ల 226లక్షల కిలోవాట్లుల విద్యుచ్ఛక్తి ఉత్పన్నమౌతుంది. ఈ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుమీద కిశాతం గిట్టుబాటవుతుందని, కేరళ పరిశ్రమలకు చాలామట్టుకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయగలదని అంచనా.

## హైదరాబాద్ జిల్లా పంచాయతీ సదస్సు

### 21, 22 తేదులలో ఏర్పాటు

హైదరాబాదు, మార్చి 18

హైదరాబాదు, జిలా పంచాయతీ రాజ్య ప్రథమ సదస్సు, జిల్లా పరిషత్తు కార్యాలయంలో మార్చి 21, 22 తేదులలో జరుగుతుంది.

రాష్ట్ర ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి యీ సదస్సును ప్రారంభిస్తారు. రెండవ రోజు జరిగే మహాసభకు శ్రీ పి. నరసింహం అధ్యక్షత వహిస్తారు.

## నల్లగొండజిల్లాలో హరిజనాభ్యుదయం

### తృతీయ ప్రణాళికలో రు. 452 వేలు కేటాయింపు

[illegible] మార్చి 18

[illegible] సంరక్షించబడి [illegible] పత్తికానికి భారత [illegible] సంఘం [illegible] పెట్టమని [illegible] ఆధారంగా అభివృద్ధిజరిగి [illegible] వృద్ధికి కేటాయించారు. [illegible] విద్యార్థికి పాలినా రు. [illegible] చొప్పున 600 మంది హరిజన విద్యార్థులకు ఉపకారవేతనం యిచ్చేందుకు యీ లక్షరూపాయల నిధిలో నుంచి వెచ్చిస్తారు. ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు, మంచినీటి బావుల త్రవ్వకం, గృహనిర్మాణం లాంటి యితర పథకాలక్రింద మిగతా రు. 852వేలు ఖర్చవుతుంది.

చిన్నతరహా నీటివనరులు, సాగునీటి చెరువులు మరమ్మత్తులకు మరో రు. 5లక్షలు కేటాయించారు.

## మత మంటే...?

హైదరాబాదు, మార్చి 18

సోమవారం సాయిత్రం 6గంటలకు వై. ఎం. సి. ఏ హాలులో శ్రీ డి. హేన్ గారు మత మంటే....? అ విషయమై ప్రసంగిస్తారు. డాక్టర్ శ్రీ దేవి అధ్యక్షత వహిస్తారు.

## ఒరిస్సా ఎన్నికలు

(1వ పేజీ తరువాయి)

పరిపాలనా నిర్వహణలో వారి సహకారాన్ని అభ్యర్థించారు. ఒరిస్సాలో అసాధారణ ఎన్నికలు జరిపే విషయం కూడా అయన ఈ సమావేశంలో ప్రస్తావించారు.

నేడు గవర్నర్ నుక్కాంకర్ విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి పరిపాలన అమలుచేసిన కొద్ది రోజులకే కేంద్ర ఎన్నికల కమిషనర్ ఇక్కడకు వచ్చి రాజకీయ పక్షాల నాయకులతో చర్చలు జరిపారనీ, ఏప్రిల్ నెలాఖరుకు ద్విసభ్య నియోజకవర్గాల విభజన పూర్తికాగలదని వెల్లడించారనీ అన్నారు కేంద్రప్రభుత్వం నిర్ణయించిన పక్షంలో జూన్ నెల మధ్యలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చెయ్యడం సాధ్యం కాగలదని శ్రీ నుక్కాంకర్ అన్నారు. తాను రాజకీయ పక్షాల నాయకులతో చర్చలు జరిపినప్పుడు ఒకపక్షం ప్రతినిధులు తప్ప మిగిలిన పక్షాల ప్రతినిధులందరూ 1962 లోనే ఎన్నికలు జరపడం మంచిదన్న భావాన్ని వ్యక్తం చేశారని కూడా అయన వివరించారు. ఈ అసాధారణ ఎన్నికల కార్యక్రమం పూర్తిగా రాష్ట్రం పైనే పడగలదని కూడా అయన వివరించారు.

## రష్యా మాలీదేశాల సాంస్కృతిక ఒప్పందం

మాస్కో, మార్చి 18

రష్యా మాలీదేశాల మధ్య 1961 లో ఆరిక సాంస్కృతి సహకార ఒప్పందాలపై నేడు ఉభయదేశాల ప్రతినిధులు సంతకాలు చేసినట్టు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

## ప్రకటన

రేపు ఉదయం 10 గంటలకు రాజేంద్రనగర్ (హిమాయత్‌సాగర్) లోని ప్రభుత్వ డెయిరీ ఫారమ్‌లో మేలిజాతి ఆవులు, గేదెలు, వాటి పిల్లలు, దున్నపోతులు ఎ సేట్ ఆక్షనీర్స్ (సికింద్రాబాద్) వారిచే వేలం వేయబడును. (ఫోన్ నెం 34964)


## అమ్మకమునకు

నిజాంసాగర్ న్యూకాలనీ బోధన్ (నిజామాబాద్ జిలా) మెయిన్‌రోడ్డు మీద సుమారు 1800 చ॥ గజాల వైశాల్యంగల బిల్డింగ్‌ప్లాటు అమ్మకానికి గలదు ఉప్లాట్లునెంబర్లు 48, 49

వివరాలకు:

శ్రీమతి డి. పి. దేవి,

ఇంటి నెం 6564,

మహబూబ్ కాలేజ్ లైన్: సికింద్రాబాద్


## రష్యా అమెరికాల మధ్య అధ్యాపకుల మార్పిడి

### ఒడంబడికపై సంతకాలు

మాస్కో, మార్చి 18

వచ్చే సెప్టెంబర్ నుంచి రష్యా, అమెరికా దేశాల మధ్య అధ్యాపకుల మార్పిడికి నేడొక ఒడంబడిక కుదిరింది సోవియట్ శాస్త్ర విజ్ఞాన మండలి అధ్యక్షుడు అలెగ్జాండర్ నెస్మెయనోవ్, అమెరికా వైజ్ఞానిక సంస్థల పక్షాన ప్రొఫెసర్ మాస్టీ ఫ్రెడరిల్ గారలు ఈ ఒడంబడికపై సంతకాలు చేశారు.

ఈ ఒడంబడిక ప్రకారం వచ్చే సెప్టెంబర్ నుంచి అమెరికా నుంచి రష్యాకు, ఇటు రష్యా నుంచి అమెరికాకు ఎనిమిది మంది అధ్యాపకుల మార్పిడి జరుగుతుంది.

ఈ ఒడంబడిక క్రింద రష్యావెళ్లే అమెరికా అధ్యాపకులు సోవియట్ విశ్వవిద్యాలయాలలో ఆర్థిక విషయాలలోను, సోవియట్ విజ్ఞానం, చరిత్ర, భూగోళశాస్త్రాలలో పరిశోధనలు జరుపుతారు ఇటు అమెరికాలో రష్యన్ అధ్యాపకులు అమెరికా చరిత్ర అమెరికా అంతర్యుద్ధం, ఇరవయ్యో శతాబ్దపు పూర్వార్థంలో రాజనీతి జ్ఞ చరిత్రను గురించి పరిశోధనలు జరుపుతారు. అమెరికన్ శాస్త్ర పరిశోధకులకు ఆయాశాస్త్ర విషయాలపై బోధిస్తారు గూడా.


శుక్రవారం, మార్చి 24వ తేదీన బ్రహ్మాండమైన విడుదల!

ఉత్తమ చిత్రాలను ప్రేక్షకులకు ఎలప్పుడూ అందించే హోమీ వాడియానుంచి మరొక అత్యుత్తమ కానుక.....

బసంత్-వాడియా బ్రదర్స్‌వారి

# జబక్

(పూర్తి గేవాకలర్ చిత్రం)

నిర్మాత. దర్శకుడు: హోమీ వాడియా

శ్యామా, మహీపాల్, మజహార్‌దేశాయ్, అచలా, సాహిరీ

ఎల్లప్పుడూ నిరుత్సాహం ... ప్రజలలో శ్రీ రంగా ప్రసంగిస్తూ వచ్చే ... ప్రజలందరిని కృతజ్ఞతాపూర్వక ... ఎన్నికలలో స్వతంత్రపార్టీ అభ్యర్థులకు విజయం చేకూర్చాలని ఉద్బోధ ... శర్మ వందన సమర్పణ

... 30, 3-15, 6 30, 9 30 ... టలు 8 ఆటలు: 3-15, 6-30, 9-30

—చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్—



BESIDES MEDICINE !

**FRUITS CAN CURE DISEASES**

Do you know that fruits are far more potent than medicines to cure diseases? To know the details of their use in different diseases go in for a copy of "MIRACLES OF FRUITS" at once. 30 eminent specialists in fruit treatment have contributed their articles explaining treatment of all common diseases, viz. cough, cold, insomnia, weak digestion, liver trouble, asthma, rheumatism, obesity, diseases of heart and nervous system, diabetes, loss of vitality and ailments peculiar to children & women. To get rid of all bodily troubles and regain vigour and vitality, the book is a dependable guide for laymen and physicians alike. 5th Edition. Pp. 350. Price Rs. 5/, postage 1-12

RASAYAN KARYALAYA DARYAGANJ, ANSARI ROAD DELHI.

డయర్ మకిన్ డ్రేవెరీస్ లిమిటెడ్

స్థాపన 1855

షాఖలు సోలాస్ డ్రేవెరీ + లక్నో డిసిలరీ + కసౌలీ డిస్టిలరీ

మోహన్ నగర్ డ్రేవెరీ + ఎల్లయిడ్ ఇండస్ట్రీస్ (యు.పి)


Printed by K. R. Pattabhiram B.A. at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad published by K. R. Nandagopal, L.M.E.E for the Proprietors "Andhra Bhoomi" Editor: P. Nageshwara Rao.

# చిత్రభూమి

## అఖిల భారత థియేటరు యజమానుల మహాసభ

అఖిలభారత థియేటరు యజమానుల, ప్రదర్శకుల మహాసభను బొంబాయిలో ఏర్పాటు చేయటానికి నిశ్చయించారు. అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఇటలీ, జపాను మలయా, శ్రీలంక, బర్మా, పాకిస్తాన్ మొదలైన దేశాలనుంచి సౌహార్ద ప్రతినిధులు హాజరవుతారు

ఈ క్రింది అంశాలను యీ సభలో చర్చిస్తారు:

1. థియేటరు యజమానుల, ప్రదర్శకుల సమస్యలను, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్ల సమస్యలను పరిశీలిస్తారు.

2 ప్రస్తుత సినిమాల అధునికీకరణ

3 కొత్త సినిమాల నిర్మాణ అవశ్యకత.

4 ఇతర దేశాల థియేటరు యజమానుల ప్రదర్శకుల అనుభవాలను పరిశీలించుట

ఈ మహాసభ కాలంలో సినిమా రంగానికి సంబంధించిన కొత్త సాధ్య సంపత్తుల ప్రదర్శనను ఏర్పాటు చేస్తారు

### ఫిలిం సమాచారం

మన దేశంలోని ఫిలిం పరిశ్రమ, అభివృద్ధికి సంబంధించిన నిజమైన సమాచారాన్ని సేకరించటానికి భారత ప్రభుత్వ సమాచార మంత్రిత్వశాఖ నిర్ణయించినట్లు తెలుస్తున్నది ఇందుకోసం ఒక వ్యవస్థ ఏర్పాటు తయారుచేశారు దక్షిణ భారత చలనచిత్ర మండలి వారు తమ సభ్యులందరికీ యీ సమాచారాన్ని తెలియచేసి ప్రభుత్వ వ్యవస్థకు చేరగానే వివరాలను పంపవలసినదిగా కోరారు.

### ఎలిజబెత్ టైలర్

ప్రపంచ విఖ్యాతిచెందిన ఫిలిం తార ఎలిజబెత్ టైలర్‌కు బాగా జబ్బుగా ఉన్నది

### ఫిలింనటి సంధ్య

తెలుగు, తమిళ చిత్రాలలో ప్రసిద్ధిగాంచిన సంధ్య మాతృభాష కన్నడం ఈమెను చిత్ర రంగంలో ప్రవేశపెట్టింది వారి కుటుంబ స్నేహితుడు 'పట్టు' సంధ్యకు అంబుజ అని ... ఎస్.వి. ... రంగంలో చేర్చాడు ... మొదటిసారిగా యీమె ... కు రిహార్సల్‌కు వెళ్ళినప్పుడు ... సిగ్గుపడిపోయింది. తనకిచ్చిన సంభాషణలను ఉచ్చరించడానికే సిగ్గు పడింది. కాని ఈమె విద్యావంతురాలు కావడంవల్ల అ కంపెనీ వారు అటే పట్టించుకోలేదు. ఈమె సోదరి అంబుజం మాత్రం చక్కగా తన పాత్రను నిర్వహించ కలిగింది సంధ్య ఇంటికళ్ళి తను పొందిన అవజయానికి వలవల ఏడ్చింది కుటుంబ స్నేహితుడు 'పట్టు' మాత్రం ఆమెకు ఉత్సాహాన్ని కల్పించి, త్వరలోనే యీమె ఒక ప్రసిద్ధ తారగా వెలుగొందగలదని ఉత్సాహ పరిచాడు.

ఈమెకు ధైర్యం కలిగి మళ్ళీ అ నాటక కంపెనీలో చేరింది త్వరలోనే రంగ స్థలం మీద రాణించ కలిగింది.

ఈమెను సినిమాలలోకి చేర్చింది దర్శకుడు నటుడు అయిన కింపరాజ్. కాని ఈమె తలిదండ్రులకు యీ సంగతి తెలిసి. సంధ్యను సినిమాలలోకి చేర్చించటానికి నిరాకరించారు, అందువల్ల తను తీసుకొన్న డబ్బు అడ్వాన్సును తిరిగి ఇచ్చేసేయాలనుకొన్నది. లాయరు ద్వారా కంట్రాక్టు రద్దు చేయాలని నోటీసు పంపించింది కాని తరువాత మనసు మార్చుకొని మళ్ళీ ఒప్పుకొన్నది మొదట్లో ఈమెను కింపరాజ్ నాయకి పాత్రకు నియమించుకొన్నాడు కాని ఈలోపుగా చిక్కులు రావడంవల్ల అపాత్రను కృష్ణకుమారికిచ్చాడు, ఇందువల్ల ఈమె ఒక చిన్న పాత్ర ధరించవలసి వచ్చింది.

ఈమె తెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీషు భాషలలో మాటాడ గలదు

అనితాబిశ్వాస్ నిర్మిస్తున్న హిందీ చిత్రంలో నటించడానికి యీమె త్వరలోనే బొంబాయి వెళుతున్నది

### ఫిలిం పరిశ్రమలో సంకటన పరిస్థితి

మద్రాసులోని అనేక స్టూడియోలు చాలా సంకటన పరిస్థితుల్లో ఉన్నాయి దీనా భావం కారణంగా అనేక సూడియోలు మూత పడ్డాయి తమళంలో నిర్మిస్తున్న అనేక చిత్రాలు సగంలోనే ఆగిపోయాయి పెట్టుబడి పెట్టి వాటిని పూర్తిచేయటానికి ఎవరూ ముందుకు రావడంలేదు డిస్ట్రిబ్యూటర్లు కూడా ఎవరూ ముందుకు రావడంలేదు సమస్యలయిన నటీనటులు లేక కూడా అనేక చిత్రాలు అసంపూర్తిగా నిలిచిపోయినవి.

ప్రసిద్ధ నటీనటులే కాకుండా రెండవ తరగతి నటీనటులుకూడా రేట్లు పెంచారు. దీంతో నిర్మాతలు ఆందోళన జెందుతున్నారు. డిస్ట్రిబ్యూటరు, పెట్టుబడి దారులు ధైర్యం చేసి ముందుకు రాలేకపోతున్నారు ఫిలిం నిర్మాణ ఖర్చు అధికం కావడం. తలివితక్కువ కథలను ఎన్నుకోవటంకూడా దానికి కొంత కారణమైంది. అయితే నటీనటుల సమస్య నుంచి బయిట పడాలంటే, నాటక రంగంలో ఉన్నవారిని కొత్తగా చిత్రాలలోకి చేర్చాలి. కాని దానికి వ్యవధి పడుతుంది.

దాదాపు 60 తమిళ చిత్రాలు అసంపూర్తిగా మధ్యలోనే నిలచిపోయినవి. డబ్బులేక, నటీనటులు దొరకక ఈ దుస్థితి ఏర్పడింది. ఒక కాళ నటీనటులు దొరికినా, కథలు చాలా పేలవంగా ఉంటంవల్ల తమ పేరు ప్రతిష్ఠలు దెబ్బతిని పోతాయేమోననే భయంతో, వీరు ఈ చిత్రాలలో నటించడానికి వెనకాడుతున్నారు.

మొత్తంమీద వ్యాపారంలో ఏర్పడిన మాంద్యం, ధరలు పెరగటం, పన్నులు, తెలివి తక్కువగా సినిమా రంగంలోకి దిగటం, నటీనటుల రేట్లు పెరగటం-ఇవన్నీ ఫిలిం పరిశ్రమలో ఏర్పడిన విషమ పరిస్థితికి కారణాలు.

## 'చివరకు మిగిలేది' దర్శకుడు జి. రామినీడుకు సన్మానం

కాకినాడ, మార్చి 18

కాకినాడ లలితకళా పరిషత్తు ఆధ్వర్యాన, యీ నెల 12వ తేదీన, సూర్యకళామందిరంలో, "చివరకు మిగిలేది" చిత్రదర్శకులు శ్రీ జి రామినీడుకు, సన్మానం జరిపారు ఈ సన్మానసభకు లెఫ్టినెంట్ కల్నల్ డాక్టరు పి. యస్. రావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ జి. వి. యస్. రాజు, స్వాగతవచనం సమర్పించి, శ్రీ రామినీడును, దుశ్శాలువలతో సన్మానించారు. చౌదరి సినీ కార్పొరేషను, వివిధ నాటక సమాజములు, శ్రీ రామినీడును, పూలమాలలంకృతులను చేశారు. సూతనముగ తారావధమందుకున్న శ్రీ హరనాథరాజునుకూడా సన్మానించారు. ... సందర్భంగా శ్రీ నిమిషకవి వెంకటేశ్వరరావు, ... రావు, శ్రీ హరనాథరాజు, జి. వి. యస్. ఆర్. ... రశర్మ గార్లు ప్రసంగిస్తూ శ్రీ రామినీడు, శిల్పకళా నైపుణ్యాన్ని ప్రపంచించారు. శ్రీ రామినీడు తమకు జరిపిన సన్మానికి కృతజ్ఞత తెలిపారు.

శ్రీ రామినీడు, హరనాథరాజుగార్ల గౌరవార్థం శ్రీ వడ్డాది సుబ్బారావు విందుచేశారు.

(స్వ. వి.)

## జాతీయ పొదుపు ఉద్యమ ఉత్సవాలు

కాకినాడ, మార్చి 18

జాతీయ పొదుపు ఉద్యమ పక్ష ఉత్సవాలు 15 తేదీనుండి ప్రారంభించబడినవి-యీ ఉత్సవసందర్భంగా బాలబాలికల ఊరేగింపు జరిగింది యీ ఊరేగింపులో, తపస్సీలుదారు శ్రీ జి, వెంకటేశ్వరరావు, కె. బి, సుబ్బారాయుడు, జిల్లా పొదుపు ఉద్యమపు ఆర్గనైజర్లు శ్రీ బి. కేశవరావుగారు ఊరేగింపులోపాల్గొన్నారు పట్టణ ముఖ్య వీధుల గుండా సాగింది.

శలకవరంబ్లాక్ వంటాయి తీ సమితి అధ్యక్షులు, శ్రీ పర్వతం వెంకట నరసింహారావు, సమితి అధ్యక్షులుగా తమకు వచ్చే గౌరవ భృతిని పొదుపు ఉద్యమానికి జమ కట్టి వాగ్దానం చేశారు.

## తమిళ భాషలో ప్రభుత్వ వ్యవహారాలు

### మద్రాసు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

మద్రాసు, మార్చి 18

ప్రభుత్వ వ్యవహారాలలో తమిళ భాషను ప్రవేశపెట్టే పథకం క్రింద ఇప్పటి వరకు 2473 కార్యాలయాలలో వ్యవహార భాషగా ప్రవేశ పెట్టడం జరిగిందని ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాష్ట్ర శాసన సభలో వెల్లడించారు. '1961 తరువాత ఈ పథకం అమలు కావలసిన కార్యాలయాలు మరో 45 మాత్రం ఉంటాయనీ కోరులకు ఈ పథకం అమలు చేసే విషయం తరువాత పరిశీలింపబడుతుందనీ అయన వివరించారు. తమిళంలో పారిభాషిక పదకోశాన్ని రచించి, అశోశం ప్రచురం ప్రస్తుతం ఉన్న చటాలను తమిళంలోకి తమమా చెయ్యడం పూర్తయ్యే వరకు కోరులకు ఈ పథకాన్ని వర్తింపజేసే ప్రసక్తివున రాదని అయన అన్నారు.

## అదనపు ఆదాయాలపై సమగ్ర పరిశోధన

### ప్రణాళికామంత్రి శ్రీ పి. రంగారెడ్డి సూచన

హైద్రాబాద్, మార్చి 18

అదనంగా లభిస్తున్న జాతీయాదాయం ఏరంగాలకు చేరుతున్నది, ఏ మార్గాలను అనుసరిస్తున్నది, అన్న విషయంపై పరిశోధనలు అవ్యవస్థకు జరగాలనీ, ఆర్థిక గణాంక పరిశోధనా సంస్థవంటి సంస్థలు ఈ పనికి పూనుకోవాలనీ ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నిన్న ఆర్థిక, గణాంక పరిశోధనాసంస్థ భవనం నూతన విభాగానికి ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో సూచించారు

ఈ నూతన విభాగం నిర్మాణానికి 2 లక్షలు ఖర్చయినది.

ప్రణాళికా పథకాల అమలులో జరుగుతున్న అభివృద్ధిని సక్రమంగా మదింపు చెయ్యడానికి సువిస్తృతమైన ఏర్పాట్లుగల కొద్ది రాష్ట్రాలలో మన రాష్ట్రం ఒకటనీ అంకెల సేకరణ కొంతవరకు వాస్తవ పరిస్థితి తెలియజెప్పినా నిజ పరిస్థితిని వెల్లడించలేవనీ అయన వివరించారు. సమాజాభివృద్ధి పథకాల ప్రభావం గ్రామీణ ప్రజలపై ఎంతవరకు ఉంటున్నదన్న విషయంపై పరిశోధనలు అవసరమనీ అయన అన్నారు.

ఈ సంస్థ చాలా అభివృద్ధి చెందిందనే చెప్పవచ్చునని, బ్లాకు, తాలూకా, జిల్లాల స్థాయిలో ఈ సంస్థకు అంకెలను సేకరించే వ్యవస్థలు ఉన్నందువల్ల గణాంక వివరాలు అవిచ్ఛిన్నంగా లభిస్తూ ఉండగలవని అయన అన్నారు.

ప్రాథమికమైన భోగట్టా, గణాంక వివరాలులేనిదే ఏదేశమూ సక్రమమైన ప్లానింగ్ విషయమై ఆలోచించడం కూడా కష్టమనీ, సక్రమమైన ప్రణాళికా నిర్మాణానికి గాని, విధాన నిర్ణయానికి గాని ఈ భోగట్టా అత్యవసరమని అయన అన్నారు. ఉత్పత్తి వాణిజ్యం, ధరలు, ప్రభుత్వ ఆర్థిక స్థితి ఆదాయం, అదాయం వంపిణీ, జాతీయాదాయం, పెట్టుబడులు ఏర్పడడం మొదలైన విషయాలపై కూడా పరిశోధనలు అవసరమని అయన అన్నారు.

... సంస్థ కృషిని అయన వివరించారు. ప్రస్తుతం ఈ సంస్థ అధ్వర్యంలో పనిచేసే జిల్లా అధికారులు ఉన్నారనీ, తాలూకా స్థాయిలో కూడా ఉద్యోగులను నియమించడం వచ్చే 5 సంవత్సరాలలో జరుగగలదనీ శ్రీ రామానుజం వివరించారు. ఈ ఏర్పాటుకూడా పూర్తయినప్పుడు గణాంక వివరాల సేకరణకై సమగ్రమైన ఏర్పాటు పూర్తి కాగలవని అయన అన్నారు.

## డాక్టర్ పాయ్‌రాక

కాకినాడ, మార్చి 15

కెనరా యిండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సెంటికిటు అధ్యక్షులు, డాక్టరు టి. యం. ఎ. పాయ్, కాకినాడ విచ్చేసిన సందర్భంలో యీ సంస్థ స్థానిక సిబ్బంది వారి గౌరవార్థం, సూర్యకళా మందిరంలో తేనీటి విందు జరిగింది. యస్. ఆర్. యం. మెడికల్ కాలేజీ డైరెక్టరు డాక్టరు యం. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు.

వసంత మహల్‌లో, రావు యం యల్. హెూమ్ యజమాని శ్రీ జి రామచంద్రరావు డాక్టరు పాయ్ గౌరవార్థం విందు చేసారు యీ విందులకు, ప్రముఖ వాణిజ్యవేత్తలూ విద్యావేత్తలూ, డాక్టర్లు హాజరైనారు.

(స్వ॥ వి॥)

## విశ్రాంతికై ఉను చైనా ప్రయాణం

రంగూన్, మార్చి 18

వచ్చేనెల 18 వ తేది బర్మా ప్రధాని ఉను చైనా వెళ్ళి అక్కడ 10 రోజులపాటు విశ్రాంతి తీసుకొనగలరని ఇప్పటి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు. రాజకీయ పరిపాలనా బాధ్యతుల దృష్ట్యా విపరీతంగా అలసిపోయినట్టు ఉను భావిస్తున్నారని కూడా వీరు వివరించారు. ఈ సంవత్సరారంభంలో చైనా ప్రధాని చౌఎన్‌లై రంగూన్ వచ్చినప్పుడు తమ దేశం రావలసినదిగా ఉనును ఆహ్వానించారు మొదట ఉను పెకింగ్ వెళి చౌఎన్‌లైను కలుసుకొని అక్కడనుంచి విశ్రాంతికై యునాన్ రాష్ట్ర రాజధాని కున్మింగ్ వెళ్ళగలరని తెలుస్తున్నది

లండన్, మార్చి 17

నిన్న ఉపఎన్నికలు జరిగిన స్థానాలు ... కన్సర్వేటివ్ పార్టీ నిలుపుకున్నట్లు నేడు ప్రకటించబడ్డ ఎన్నికఫలితాలవల్ల వెల్లడైనది,

## అంధ్రప్రదేశ్ యువజన సదస్సు

### ఇందిరాగాంధీ ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 18

ఈ నెల 25, 26 తేదీలలో విజయవాడలో జరుగనున్న 1 ప్రథమ ఆంధ్రప్రదేశ్ యువజన సదస్సుకు శ్రీమతి ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సదస్సుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 2 వేల మంది ప్రతినిధులు హాజరౌతారు. ఈ సదస్సులో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి కూడా ప్రసంగిస్తారు.

## సవ్యాంధ్ర కళాకేంద్రం ప్రథమ వార్షికోత్సవం

సికిందరాబాద్, మార్చి 18

సీతాఫలమండి సవ్యాంధ్ర కళాకేంద్రం ప్రథమ వార్షికోత్సవం ఉగాదిరోజున జరిగింది అల్లూరి సత్యనారాయణరాజు సభకు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ యం. వి. యస్. చలపతిరావు వార్షిక నివేదిక చదివారు.

శ్రీ దివాకర్ల వెంకటావధాని, శ్రీ ఉప్పల సత్యనారాయణాచార్య, శ్రీ కె. యస్ నారాయణగారలుకూడ ఉపన్యశించారు.

శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ, శ్రీ బి. గోపాలరెడ్డి, శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్, శ్రీ వి. వి. గిరి, శ్రీ బి రామకృష్ణారావు, శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజు ప్రభృతులు సందేశాలు పంపారు.

సాంస్కృతిక ప్రదర్శనల అనంతరము నాటి కార్యక్రమం ముగిసినది.


★ ఛాంపియన్ ★

పెన్నులకు

ఉచిత బహుమతి స్కీము

20-3-1961 వరకు పొడిగించ బడినది

మొదటి బహుమతి: మోటార్ సైకిల్ (రాయల్ ఎన్‌ఫీల్డ్)

అవకాశాన్ని జారవిడువకండి

26-3-61 తేదీన లేడీహైదరీ క్లబ్‌లో (బషీర్‌బాగ్) "డ్రా" జరుగుతుంది.

కన్సెషన్ రేట్లు: పెన్నుకు రు. 1-50, 1-75, 2-00, 2-50, 3-00

పెన్ను పెన్సిల్ సెటుకు రు. 4-50

ప్రతి ఒక్క పెన్నుతో: ఒక క్యాలెండరు ఉచితం

ఒక పాంటెన్ పెన్ను పాలీ ఉచితం

ఒక బహుమతి కూపను ఉచితం

★ ప్రతిచోట అమ్మబడును ★

కుటుంబమిషను, సైకిలు మొదలైన 251 బహుమతులు

ఈ బహుమతి స్కీము ద్వారా ఇవ్వబడును

తయారు చేయువారు:

గుజరాత్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్,

బొంబాయి

ఏజంట్లు: జె. పి. గుప్తా అండ్ కో, హైదరాబాద్ 1



నేడే చూడండి! నేడే చూడండి!!

ఉదయ స్టూడియోస్ వారి

* శ్రీత *

(లవ - కుశ)

సంగీతం: రంగారావు

సాగర్ హైదరాబాదు. అలంకార్ సికింద్రాబాదు రామా వరంగల్

ఆటల సమయాలు: 3-00, 6-15, 9-30

—విజయ రిలీజ్—



సుమారు 25,000 మంది ప్రేక్షకులు హాజరు కాగలరని భావిస్తున్నాము

ఫ్రీస్టైయిల్ రెజ్లింగ్ పోటీలో మీరెన్నడూ కనీ, వినీ ఎరుగని దృశ్యాలు

పాకిస్తాన్‌కు ఖ్యాతిదెచ్చిన

గామా

అఖండ అఖరి తమ్ముడు

ఎదిరిసవాలు

లార్డ్ ఎడ్వర్డు

బ్రిటన్ ప్రముఖ వస్తాదు

—: ఇంకా :—

కింగ్‌కాంగ్ ప్రపంచ ఖ్యాతిగాంచిన మల్లు

ఆచా పహెల్వాన్ గామా పార్టీ - పాకిస్తాన్

అజిత్‌సింగ్ భారతదేశపు యువక మల్లు

పి. కుమార్ అనేక గెలుపులు సాధించిన కేరళ అట పోటీ దార్లు

19 వ తేది మార్చి ఆదివారం సా॥ 6 గం॥కు

పోలీస్ స్టేడియం, గోషామహల్

రేట్లు: రూ 1.00, 2.50, 5.00, 10.00.



నేడే చూడండి! నేడే చూడండి!!

తండ్రి మరణానికి కారణమైన పరోపకారంపై కక్ష తీర్చుకోమని తన తల్లిఆజ్ఞ తాను మనసారా ప్రేమిస్తున్న "ప్రేమ" తండ్రిగారే అ పరోపకారం ఏమిటి చెయ్యటం? మీరు సలహా యివ్వగలరా?

ప్యారగాన్ పిక్చర్స్‌వారి

# తల్లి ఇచ్చిన ఆజ్ఞ

(తెలుగు)

సావిత్రి, రంగారావు, శివాజీగణేశన్, ఎమ్. ఎన్. రాజం, నంబియార్.

ఆటల సమయాలు: 2.30, 6.00, 9 30

—నవయుగ రిలీజ్—

కమల్ హైదరాబాద్. ప్యారడైజ్ సికిందరాబాద్.



నేడే చూడండి! నేడే చూడండి!!

షాహ్ ఫిలిమ్స్‌వారి

# వీరాధి వీరుడు

నటీనటులు: శివాజీగణేశన్, సావిత్రి, పండరీబాయి, పద్మిని, ప్రియదర్శిని ఇత్యాదులు

ప్రభాత్-హైదరాబాద్ చిత్ర-సికిందరాబాద్

రోజు 3 ఆటలు: 3 30, 6.30, 9-30

ఇంకా: లక్ష్మీ-వరంగల్

— వాణి ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్లు —